# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

ఆదివారం 01, జూన్ 2025 | 16 పేజీలు



16వ పేజీలో...

## గిరిజన అభివృద్ధి సంక్షేమానికి పెద్దపీట

పాల్వంచలో తెలంగాణ ఆదివాసి కాంగ్రెస్ కార్యకర్తల సమ్మేళనం

పాల్గొన్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి

# ఎన్‌జిటి జరిమానాపై సర్కార్ అప్పీల్

- సీతమ్మసాగర్ అక్రమాలపై రూ.53కోట్ల పెనాలిటీ
- దీన్ని రద్దుచేయించేందుకు న్యాయపోరాటం
- స్వయంగా ప్రకటించిన ఇరిగేషన్ మంత్రి
- సుప్రీంకి చేరనున్న పంచాయతీ
- ఈవెసులుబాటు చట్టంలోనే ఉన్నది
- మరి పర్యావరణ విధ్వంసం మాటేమిటి
- దీన్నెవరు బాగు చేయాలి

ప్రభాతవార్త-అశ్వారావుపేట

సీతమ్మసాగర్ బహుళార్థక సాధక ఇరిగేషన్ ప్రాజెక్ట్ విషయంలో నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ విధించిన జరిమానా రద్దు కోరుతూ తెలంగాణా ప్రభుత్వం సుప్రీంకోర్టులో అప్పీల్ చేయనున్నది. ఈ విషయాన్ని స్వయంగా నీటిపారుదల మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డే ఈమధ్య అధికారికంగా వెల్లడించారు. పర్యావరణ అనుమతులేవీ లేకుండానే 30.06.2021- 23.03. 2023 తేదీల మధ్యన ఏకంగా 632 రోజులపాటు ఆనాటి ప్రభుత్వం అడ్డగోలుగా ఇక్కడ సివిల్ పనులు చేపట్టిందని ఎన్‌జిటి అభిశంశించింది. దరిమిలా మొత్తం ప్రాజెక్ట్





16 లో..




# కేశవరావు ( బసవరాజు) ఆశయాలను కొనసాగిస్తాం

**-జూన్ 10న భారత్ బంద్**

**-11 నుండి ఆగస్టు 3 అమరవీరుల స్మారక సభలు జరపండి**

**-మావోయిస్టు కేంద్ర అధికార ప్రతినిధి అభయ్ పిలుపు**



**చర్ల, ప్రభాతవార్త :**

భారత విప్లవోద్యమ నాయకుడు, భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) ప్రధాన కార్యదర్శి, పొలిట్ బ్యూరో సభ్యుడు కామ్రేడ్ బసవరాజ్ (నంబాల కేశవరావు) మృతి పార్టీకి తీరనిలోటని ఆయన ఆశయాల సాధనకు కృషిచేస్తామని మావోయిస్టు కేంద్ర కమిటి అధికార ప్రతినిధి అభయ్ అన్నారు. ఈ మేరకు శనివారం పత్రికలకు లేఖ విడుదల చేసారు.కేంద్ర, ఛత్తీస్ గఢ్ రాష్ట్ర ప్రభుత్వాలు కామ్రేడ్ బసవరాజ్ సహా 27 మంది పార్టీ, పీ.ఎల్.జీ.ఏ. కార్యకర్తలను హత్య చేయడాన్ని ఖండిస్తూ జూన్ 10న దేశవ్యాప్తంగా బంద్‌ను పాటించాలని పిలుపునిచ్చారు.

జూన్ 11 నుండి ఆగస్టు 3 వరకు దేశవ్యాప్తంగా కామ్రేడ్ బసవరాజ్ (బీఆర్) సహా 27 మంది అమరుల స్మారక సభలు నిర్వహించాలని అన్నారు. మే 21 భారత విప్లవోద్యమ చరిత్రలో చీకటిరోజు అని ఆ రోజున దేశ ప్రధాని నరేంద్రమోదీ హోంమంత్రి అమిత్ షాల ఆదేశాలను అనుసరించి భారత సైన్యం, పారామిలిటరీ, కమాండో బలగాలు, ఛత్తీస్ గఢ్ రాష్ట్ర పోలీసు బలగాలు నారాయణపూర్ జిల్లా, మాడ్ ప్రాంతంలో సంయుక్తంగా చేపట్టిన ఆపరేషన్ లో మా పార్టీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ బసవరాజ్ సహా పార్టీ, పీ.ఎల్.జీ.ఏ.కు చెందిన వివిధ స్థాయి నాయకత్వ కామ్రేడ్స్‌ను, సభ్యులను హత్యచేసాయి. ఈ హత్యకాండ సాగించిన భద్రతా బలగాల పట్ల తనకెంతో గర్వంగా ఉందని మోదీ, ఇది చారిత్రాత్మక విజయమని అమిత్ షాలు ప్రకటించారు. ఈ ప్రకటనల ద్వారా వారు తమ రక్తపిపాస నరహంతక స్వభావాన్ని మరోమారు ప్రకటించుకున్నారని విమర్శించారు.

మార్చి చివరి వారంలో జస్టిస్ చంద్రకుమార్ నాయకత్వంలో హైదరాబాద్ లో శాంతి చర్చల కమిటీ ఏర్పడి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలని ప్రకటన విడుదల చేసిందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శాంతి చర్చలకు సానుకూల పరిస్థితిని కల్పిస్తే మా పార్టీ అందుకు సిద్ధమేనని మార్చి 28న పత్రికా ప్రకటన ద్వారా మా వైఖరిని ప్రకటించామని, ఆ తర్వాత రెండు సార్లు మా కేంద్రకమిటీ మీడియా ప్రతినిధి కామ్రేడ్ అభయ్, దండకారణ్య స్పెషల్ జోన్ లోని ఉత్తర్ పశ్చిమ్ సబ్ జోన్ల మీడియా ప్రతినిధి కామ్రేడ్ రూపేష్ రెండు సార్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఖికగార్‌ఖ్ యుద్ధాన్ని ఆపివేసి శాంతి చర్చలకు సానుకూల పరిస్థితిని కల్పించాలని కోరారని పేర్కొన్నారు. ఈ ప్రకటనలను ఏ మాత్రం లెక్క చేయకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరమ ఫాసిస్టు పద్ధతుల్లో కగార్ యుద్ధాన్ని కొనసాగిస్తున్నాయి. ఏప్రిల్ 1 నుండి ఇప్పటివరకు దేశవ్యాప్తంగా దాదాపు 85 మంది కామ్రేడ్స్ ను హత్య చేసారని ఏప్రిల్ 21 నాడు ఝార్ఖండ్ రాష్ట్రంలోని బొకారో జిల్లాలో మా పార్టీ కేంద్రకమిటీ సభ్యుడు కామ్రేడ్ వివేక్ (ప్రయాగ్ మాంఝీ)ని హత్య చేసారని, 24 ఏప్రిల్ నుండి మే 8 మధ్య కుర్రెగుట్టల్లో 31 మందిని హత్యచేసారు. గత సంవత్సరం జనవరి నుండి ఇప్పటివరకు దాదాపు 540 మంది విప్లవకారులను, జల్, జంగల్, జమీన్ కోసం పోరాడుతున్న సాధారణ ప్రజలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హత్య చేసాయని, మావోయిస్టు రహిత భారత్ ఏర్పాటు కోసం మార్చి 31, 2026 వరకు ఈ హత్యకాండను కొనసాగిస్తామని దేశప్రధాని, హోంమంత్రులు పదే పదే ప్రకటిస్తున్నారని పేర్కొన్నారు. శాంతి చర్చలకు సిద్ధమేనని ప్రకటించినప్పటి నుండి దాదాపు గత 2 నెలలుగా మేము ప్రభుత్వ సాయుధ బలగాలపై దాడులు చేయకుండా సంయమనం పాటించామని, ఈ స్థితిలో శాంతి చర్చలకు సిద్ధంగా లేని బీజేపీ పాలిత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఫాసిస్టు వైఖరికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా బలమైన, విశాలమైన ప్రజా ఉద్యమాన్ని నిర్మించాల్సిందిగా యావత్తు దేశ ప్రజానీకానికి పిలుపునిస్తున్నట్లు పేర్కొన్నారు.

**-బసవరాజు ప్రస్థానం**

కామ్రేడ్ బసవరాజ్ శ్రీకాకుళం జిల్లా, కోటబొమ్మాళి మండలం, జియన్నపేట గ్రామంలో 1955లో జన్మించారు. ప్రాథమిక విద్య నుండి ఇంటర్మీడియట్ వరకు శ్రీకాకుళం జిల్లాలో విద్యాభ్యాసం చేసిన ఆయన 1974 నుండి 1979 వరకు వరంగల్ లోని రీజినల్ ఇంజనీరింగ్ కాలేజీలో కెమికల్ ఇంజనీరింగ్ విద్యనభ్యసించారు. 1974 చివర్లో విప్లవ విద్యార్థి సంఘ సభ్యుడిగా చేరారు. 1975 ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో రాడికల్ విద్యార్థి సంఘ ఏర్పాటులో కీలకపాత్ర పోషించారు. ఉత్తర తెలంగాణ గెరిల్లా జోన్ పర్ స్పెక్టివ్ దండకారణ్య ఉద్యమ పర్ స్పెక్టివ్ సర్క్యులర్ ప్రకారం ఆనాటి రాష్ట్రకమిటీ దండకారణ్య ప్రాంతానికి 7 దళాలను పంపింది. ఆ సమయంలో తూర్పుగోదావరి విశాఖపట్నం జిల్లాల్లోకి పంపబడిన దళానికి కామ్రేడ్ గంగన్న పేరుతో కమాండర్ గా ఉన్నారు. 1983లో రెండు దళాలకు నాయకత్వాన్ని బాధ్యతలు చేపట్టి జిల్లాకమిటీ సభ్యుడిగా ఎదిగారు. 1985లో డివిజనల్ (జిల్లా) కమిటీ కార్యదర్శి బాధ్యతలు చేపట్టారు. 1987లో దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడయ్యారు. 1991లో దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శిగా, కేంద్రకమిటీ సభ్యుడిగా బాధ్యతలు చేపట్టారు. 2001లో భారత కమ్యూనిస్టు పార్టీ (పీపుల్స్ వార్) కాంగ్రెస్ లో కేంద్రకమిటీ సభ్యుడిగా ఎన్నికయి, పొలిట్ బ్యూరో సభ్యుడిగా, సెంట్రల్ మిలిటరీ కమిషన్ ఇంచార్జ్ గా బాధ్యతలు చేపట్టారు. ఈశాన్య భారతంలో జాతుల విముక్తి కోసం సాయుధ పోరాటం చేస్తున్న కొన్ని సంస్థలతో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉమ్మడిగా పోరాడడానికి ఒప్పందాలు కుదుర్చుకోవడానికి కృషి చేసారు. 1998 లో పీపుల్స్ వార్, పార్టీ యూనిటీల ఐక్యతా కృషిలో పాల్గొన్నారు. 2004లో పీపుల్స్ వార్, ఎంసీసీఐ పార్టీలు కలిసి సీపీఐ (మావోయిస్టు)గా ఏర్పడడానికి కారణమైన ఐక్యతా కృషిలో ఆయన ముఖ్యమైన పాత్ర పోషించారు. 2013లో సీపీఐ (మావోయిస్టు), నక్సల్బరీ పార్టీల ఐక్యతా కృషిలో ముఖ్యమైన పాత్ర పోషించారు. 2007లో ఐక్యతా కాంగ్రెస్ 9వ కాంగ్రెస్ లో మరోమారు కేంద్రకమిటీ సభ్యుడిగా, పొలిట్ బ్యూరో సభ్యుడిగా ఎన్నికయ్యారు. మరోమారు సెంట్రల్ మిలిటరీ కమిషన్ ఇంచార్జ్ గా బాధ్యతలు చేపట్టారు. 2017 వరకు అదే బాధ్యతల్లో కొనసాగారు. 2017 నుండి ఇప్పటివరకు గత 8 సంవత్సరాలుగా సీపీఐ (మావోయిస్టు) ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతూ వచ్చారు. 51 సంవత్సరాల తన విప్లవ జీవితంలో కామ్రేడ్ బసవరాజ్ భారత విప్లవోద్యమానికి గొప్ప సేవలు (కంట్రిబూషన్) అందించారు. 1970వ దశకంలో వరంగల్‌హన్మకొండ కాజీపేట ప్రాంతంలో విప్లవ విద్యార్థి యువజన ఉద్యమాన్ని నిర్మించారు. 1980వ దశకంలో దండకారణ్య విప్లవోద్యమ నిర్మాతల్లో ఒకరిగా నిలిచారు. 1990వ దశకంలో ఉత్తర తెలంగాణ, దండకారణ్య ఉద్యమాలను గెరిల్లా జోన్ స్థాయి ఉద్యమాలుగా అభివృద్ధి చేయడంలో ప్రత్యక్ష నాయకత్వాన్ని అందించారు. 2000 నుండి 2017 వరకు దండకారణ్యం, బిహార్ ఝార్ఖండ్ గెరిల్లా జోన్లను విముక్తి ప్రాంతాలుగా అభివృద్ధి చేసే లక్ష్యంతో ప్రజావిముక్తి గెరిల్లా సైన్యాన్ని (పి.ఎల్.జీ.ఏ.ను) ఏర్పాటు చేయడంలో, గెరిల్లాయుద్ధాన్ని/ప్రజాయుద్ధాన్ని ఉన్నత స్థాయికి అభివృద్ధి చేయడంలో, ప్రజారాజ్యాధికార అంగాల (జనతన సర్కార్ల) ఏర్పాటులో కీలకమైన పాత్ర పోషించారు. ఈ మొత్తం కృషిలో సైద్ధాంతిక, రాజకీయ, మిలిటరీ, నిర్మాణ రంగాల్లో గొప్పగా కృషి చేసారు. 1985, 1991లో పార్టీలో తలెత్తిన అతివాద, మితవాద పంథాలను ఓడించడంలో, 2001, 2007 కాంగ్రెస్ ల్లో ముందుకు వచ్చిన అతివాద పంథాలను ఓడించడంలో ముందున్నారు. 2016లో ఖీఫైనా సోషల్ సామ్రాజ్యవాదం డాక్యుమెంట్‌ను రూపొందించడంలో, 2021లో భారతదేశంలో ఉత్పత్తి సంబంధాల్లో మార్పులు మన రాజకీయ కార్యక్రమంపై డాక్యుమెంట్ రూపకల్పనలో కీలకపాత్ర పోషించారు. 2001 నుండి 2025 వరకు కేంద్రకమిటీ రూపొందించిన అన్ని డాక్యుమెంట్లు, పాలసీ పేపర్లన్నింటిలో కీలకపాత్ర పోషించి భారత విప్లవోద్యమానికి సైద్ధాంతిక, రాజకీయ నాయకత్వాన్ని అందించారు. దారగడ్డ అంబుష్ నుండి మొదలుకొని ముకరం అంబుష్ (2010) వరకు అనేక సైనిక చర్యల పథక రచనలో (ప్లానింగ్), బలగాల మోటివేషన్ లో అగ్రగామి పాత్ర పోషించారు. కొన్ని చర్యల్లో ప్రత్యక్షంగా కమాండర్ గా వ్యవహరించారు. పీ.ఎల్.జీ.ఏ.ను సుశిక్షితమైన ప్రజా సైన్యంగా తీర్చిదిద్దడానికి అవామీ జంగ్ పత్రికకు ప్రధాన సంపాదకుడిగానే కాకుండా, అనేక మిలిటరీ శిక్షణ శిబిరాలను నడిపారు. ప్రధాన కార్యదర్శి బాధ్యతలు చేపట్టినప్పటి నుండి పార్టీ సిద్ధాంత పత్రిక పీపుల్స్ వార్‌కు ప్రధాన సంపాదకుడిగా ఉంటూ సమర్థవంతంగా నడిపారు. పార్టీ ప్రధాన కార్యదర్శిని కోల్పోవడం భారత విప్లవోద్యమానికి, పార్టీకి నిస్సందేహంగా భారీ నష్టమే.

అయితే ఈ నష్టం శాశ్వతం కాదని, 1972లో ఆనాటి ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ చారుమజుందార్ ను పొట్టన బెట్టుకున్న దోపిడీ పాలకవర్గాలు దేశంలో విప్లవోద్యమం సమసిపోయిందని సంతోషపడ్డాయని, అనతి కాలంలోనే 1978లో ఆంధ్రప్రదేశ్, బిహార్ రాష్ట్రాల్లో విప్లవోద్యమం పెల్లుబికిందని మావోయిస్టు కేంద్ర అధికార ప్రతినిధి అభయ్ పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాల్లో విప్లవ పార్టీ విస్తరించిందని, 1999 డిసెంబర్‌లో కామ్రేడ్స్ శ్యాం, మహేష్, మురళిలను హత్య చేసి విప్లవోద్యమ వెన్ను విరిచాం అని దోపిడీ ప్రభుత్వాలు సంబురపడ్డాయని,కానీ సంవత్సర కాలంలోనే 2000 సంవత్సరంలో ప్రజావిముక్తి గెరిల్లా సైన్యం ఏర్పడి పాలక వర్గాల గుండెల్లో సింహస్వప్నమైందని, ఆనాటి నుండి పార్టీ నాయకత్వంలో సామ్రాజ్యవాద, దళారీ నిరంకుశ పెట్టుబడిదారీ, భూస్వామ్య వ్యవస్థ నిర్మూలన కోసం పీ.ఎల్.జీ.పి. ప్రజాయుద్ధాన్ని సాగిస్తోందని పేర్కొన్నారు. కామ్రేడ్ చారుమజుందార్ అమరత్వం తర్వాత గడిచిన 53 ఏళ్లలో దేశవ్యాప్తంగా గణనీయమైన సంఖ్యలో కేంద్ర, రాష్ట్రకమిటీల సభ్యులు అమరులయ్యారని, వారి అమరత్వంతో భారత విప్లవోద్యమం నష్టపోయినప్పటికీ ఆ నష్టాల నుండి విప్లవోద్యమం కోలుకుంటూ వస్తోందని, భారతదేశంలో సామ్రాజ్యవాదుల, దళారీ నిరంకుశ పెట్టుబడిదార్ల, భూస్వాముల దోపిడి, పీడనలున్నంత వరకు పీడిత వర్గాలు, పీడిత సాంఘిక సముదాయాలు, పీడిత జాతులు వాటికి వ్యతిరేకంగా వర్గపోరాటాలు చేస్తాయన్నారు.ఈ పోరాటాల, ప్రజాయుద్ధ క్రమంలోనే సామాన్య ప్రజలనుండే అసామాన్య నాయకులు రూపొందుతారని, అందుకే ఒక వీరుడు మరణిస్తే వేలమంది పుడతారు అనేది వర్గపోరాట నియమంగా మారిందని పేర్కొన్నారు. జూన్ 11 నుండి ఆగస్టు 3 వరకు దేశవ్యాప్తంగా, కామ్రేడ్ బసవరాజ్ భారత విప్లవోద్యమానికి చేసిన సేవలను ఎత్తిపడుతూ, ఆయనతో అమరులైన కామ్రేడ్స్ అమరత్వాన్ని ఎత్తిపడుతూ, విప్లవ ప్రతిఘాతక కగార్ యుద్ధాన్ని ప్రతిఘటించేలా ప్రజలను సిద్ధం చేస్తూ అమరుల స్మారక సభలను జరపాల్సిందిగా యావత్తు దేశ ప్రజానీకానికి పిలుపునిస్తున్నామని పేర్కొన్నారు. అమరుల ఆశయాల సాధన కోసం విప్లవోద్యమంలో భాగస్వాములు కావాల్సిందిగా విద్యార్థి యువజనులకు, మేధావులకు, కార్మికులకు, కర్షకులకు, మధ్యతరగతికి, జాతీయ పెట్టుబడిదార్లకు, మహిళలకు, దళితులకు, ఆదివాసులకు పిలుపు నిచ్చారు.

## పొగాకు ఉత్పత్తుల వాడకం ఆరోగ్యానికి హానికరం

**-జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహ్మద్ అబ్దుల్ రఫి**

**మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:**

పొగాకు ఉత్పత్తుల వాడకం వలన ఆరోగ్యానికి హానికరం అని మహబూ బాబాద్ జిల్లా ప్రధా న్యాయ మూర్తి మహ్మద్ అబ్దుల్ రఫి అన్నారు. శనివారం ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని కోర్టు ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. మొదటగా న్యాయశాఖ ఉద్యోగులచే మేము పొగాకు ఉత్పత్తులను ఎట్టి పరిస్థితుల్లో ఉపయోగించబోమని వారిచేత ప్రతిజ్ఞ చేయించారు. పొగాకు వాడకం వలన ఊపిరితిత్తుల క్యాన్సర్, నోటి క్యాన్సర్, గుండెజబ్బులు, దీర్ఘకాలిక ఊపిరితిత్తుల వ్యాధి తదితర అనారోగ్యాలకు గురవుతారన్నారు. పొగాకులో ఉండే రసాయనాలు ఊపిరితిత్తులు, నోరు, గొంతు, అన్నవాహిక, మూత్రాశయం, ఇతర అవయవాల్లో క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందన్నారు. ధూమపానం సంతానోత్పత్తిని తగ్గిస్తుందని, గర్భిణీ స్త్రీలలో గర్భధారణలో సమస్యలు వస్తాయని, మధుమేహం వచ్చే ప్రమాదం ఉందన్నారు. ధూమపానానికి దూరంగా ఉండడం ద్వారా అనేక ప్రమాదాల నుండి రక్షించుకోవచ్చని ఆరోగ్యంగా జీవించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు జూనియర్ సివిల్ జడ్జి కృష్ణతేజ్, జిల్లా కోర్టు పరిపాలన అధికారి క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అమరజీవి కామ్రేడ్ బండారి చిరంజీవి గారి ఆశయ సాధనకై ఉద్యమించాలి

## ఎం సి పి ఐ(యు) జాతీయ ప్రధాన కార్యదర్శి మద్ది కాయల అశోక్ ఓంకార్

***మే 31, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :***

3152025 రోజున హనుమకొండ దామెర మండలం తక్కల్లపహాడ్ లో అమరజీవి కామ్రేడ్ బండారి చిరంజీవి స్థూప ఎంసీపిఐ(యు) పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మద్ది కాయల అశోక్ ఓంకార్ ఆవిష్కరణ చేయడం జరిగింది. అమరజీవి బండారి చిరంజీవి చిత్రపటాన్ని అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పల్లె మురళి ఆవిష్కరించారు అనంతరం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది.బండారు చిరంజీవి స్థూపం నుండి సభ వరకు ర్యాలీగా వెళ్లడం జరిగింది. ఈ రెండవ వర్ధంతి సందర్భంగా ఆవిష్కరణ సభ చిరంజీవి ఇంటి ఆవరణలో ఏ ఐ ఎఫ్ డి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున గారి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంసీపిఐ(యు) జాతీయ ప్రధాన కార్యదర్శి మద్దికాయల అశోక్ ఓంకార్ మాట్లాడుతూ....... బండారి చిరంజీవి మలిదశ తెలంగాణ ఉద్యమంలో వరంగల్ జిల్లా జేఏసీ ఏర్పాటులో కీలక పాత్ర పోషించి వరంగల్ జిల్లా కో కన్వీనర్ గా పనిచేశారు. ఆర్ట్స్ కళాశాల కేంద్రంగా చేసుకొని మలిదశ తెలంగాణ ఉద్యమాన్ని పతాక స్థాయికి తీసుకెళ్లడంలో అలుపెరగని పోరాటాలు నిర్వహించారు. విద్యార్థి ఉద్యమాలలో,తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలో అరెస్టులు లాంటిదెబ్బలు లెక్కచేయకుండా ఉద్యమంలో కీలకపాత్ర పోషించారు. 2019 సంవత్సరంలో మార్క్సిస్ట్ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (యునైటెడ్) (యు) పార్టీలో చేరి పార్టీ సభ్యత్వం పొంది పార్టీ అనుబంధ ప్రజా సంఘమైన అఖిల భారత ప్రజాతంత విద్యార్థి సమాఖ్య (ఏఐఎఫ్డీఎస్) లో చేరి రాష్ట్ర సహాయ కార్యదర్శి గా హనుమకొండ జిల్లా కార్యదర్శి బాధ్యతలు చేపట్టి జిల్లా కేంద్రంగా చేసుకొని విద్యార్థుల పక్షాన్ని నిలబడి అనేక పోరాటాలు చేసి ఫలితాలు విద్యార్థులకు అందించేలా కృషి చేశాడు. ఎంసిపిఐ(యు) పార్టీ హనుమకొండ జిల్లా కమిటీ సభ్యుడిగా మరియు దామెర మండల కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తూ పేద ప్రజలకు అండగా ఉంటూ కరోనా సైతం లెక్కచేయకుండా అభాగ్యులకు అండగా నిలిచాడు. గూడు లేని పేద ప్రజల కోసం భూ పోరాటాలు చేశాడు, తక్కెలపహడ్ గ్రామ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తూ గ్రామంలో ఉన్నటువంటి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ గా తన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తూ పాఠశాల అభివృద్ధి కోసం పాటుపడ్డాడు అమరజీవి కామ్రేడ్ బండారి చిరంజీవి. ఈ దేశంలో దోపిడీ లేని, అసమానతలు లేని సమ సమాజం రావాలని నవ సమాజం ఏర్పడాలని కార్మిక కర్షక కూలి రాజ్యం ఏర్పడాలని మనువాద అగ్రవర్ణ ఆధిప వ్యవస్థ లో ఎలాంటి కుల వ్యత్యాసాలు, వర్గ వ్యత్యాసాలు లేని వర్గ రహిత, కుల రహిత సమ సమాజ నిర్మాణం కావాలని అహర్నిశలు పరితపించి పోరాటాలు చేశాడు. నీతి నిజాయితీకి నిలువెత్తు రూపంలో నిలుస్తూ ఉద్యమంలో ముందు వరుసలో ఉండి పోరాడిన బండారు చిరంజీవి కి ఇవే మా ఘనమైన నివాళులు అని వారు అన్నారు. ఈ ఆవిష్కరణ సభలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి, పార్టీ పొలిటి బ్యూరో సభ్యులు వల్లెపు ఉపేందర్ రెడ్డి, పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు గోనె కుమారస్వామి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పెద్దరపు రమేష్, మంద రవి, హనుమకొండ జిల్లా కార్యదర్శి ఎన్ రెడ్డి హంస రెడ్డి, ములుగు జిల్లా కార్యదర్శి గుండె బోయిన చంద్రయ్య, అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పల్లె మురళి, రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మాస్ సావిత్రి, రాష్ట్ర కమిటీ సభ్యులు కర్ర రాజిరెడ్డి, కుసుంబా బాబూరావు, జిల్లా కమిటీ సభ్యులు ఒక్కల కిషన్, ప్రభాకర్ రావు, మొగిలి శ్రీనివాసరావు, రాజసాహెబ్, కొత్తకొండ రాజమోళి, ఐనత నగేష్, అప్పనపురీ నర్సయ్య, మాలి ప్రభాకర్, ఎండి ఇస్మాయిల్ గారు, లక్కిడి దేవేందర్ రెడ్డి, కొత్తపల్లి చిరంజీవి, ఉడుతల గణేష్ అన్నబోయిన ప్రేమలత, మట్టెడ మొగిలి, బిక్షపతి, సారా కిషన్, బంధుమిత్రులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొని చిరంజీవి గారి చిత్రపటానికి , పూలు వేసి నివాళులర్పించారు.




# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మెడలు వంచుదాం

## ఉద్యమాలతో కార్మికుల హక్కులు సాధించుకుందాం

## ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బి ఆర్ ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్

***మే 31, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :***

కార్మికుల సంక్షేమాన్ని కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తున్నాయని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు. బి ఆర్ ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ మండి పడ్డారు. దేశంలోనూ, రాష్ట్రంలోనూ కార్మికుల హక్కుల సాధన కోసం ప్రభుత్వాలకు వ్యతిరేకంగా బలమైన ఉద్యమాలు నిర్మించాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు.కార్మిక మాసోత్స వాల్లో భాగంగా బాలసముద్రంలోని ప్రొఫెసర్ జయశంకర్ సార్ స్మృతివనం ఏకశిలా పార్కు వద్ద వివిధ కార్మిక సంఘాలతో కలిసి దాస్యం వినయ్ భాస్కర్ నేతృత్వంలో ధర్నా కార్యక్రమాన్ని శనివారం రోజున నిర్వహించారు. ఈ సందర్భంగా వినయ్ భాస్కర్ మాట్లాడుతూ...బిజెపి, కాంగ్రెస్ ప్రభుత్వాలపై నిప్పులు చెరిగారు. కార్మికులు ఎదుర్కొంటోన్న వివిధ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు రావాలన్న ఉద్దేశంతోనే ధర్నా చేస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్ లను తక్షణమే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వేలాది మంది చిరు వ్యాపారుల కుటుంబాలను మున్సిపల్ అధికారులు, ట్రాఫిక్ పోలీసులు వేధించడాన్ని ఆపేయాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం చిరు వ్యాపారుల రక్షణ కోసం నాడు చట్టం తెచ్చేలా భారత రాష్ట్ర సమితి ఎంపీలు ఒత్తిడి తెచ్చారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రిగా కేసీఆర్ పాలనలో మున్సిపల్ శాఖ మంత్రిగా కేటీఆర్ పాలనలో వీధి వ్యాపారులకు అనేక రుణాలను, వెండింగ్ జోన్లను ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. నాడు తెచ్చిన 2014 చిరు వ్యాపారుల రక్షణ చట్టాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరక్ష ్యం చేస్తున్నాయని, వరంగల్ మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. తెలంగాణాలోని కాంగ్రెస్ ప్రభుత్వం కార్మిక మంత్రిని కూడా నియమించకుండా ఏడాదిన్నర పాలన సాగించేసిందంటేనే కార్మికులపై వారికున్న చిత్తశుద్ధి అర్థం అవుతోందన్నారు. కార్మికులకు ఏమీ చేయని కాంగ్రెస్... భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డు నిధులను మాత్రం మళ్లించేసి కార్మికులను ముంచిందని మండిపడ్డారు. అసంఘటిత, సంఘటిత రంగంలోని కార్మికులకు సామాజిక,ఆర్థిక భద్రతలు కల్పించడంతో పాటు వారికి ఇఎస్ఐ సదుపాయాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. గతంలో ముఖ్యమంత్రి కేసీయార్ కార్మిక భవన్ కోసం కేటాయించిన 2600గజాల స్థలంలో కార్మిక భవనం నిర్మాణానికి నిధులు కేటాయించి నిర్మాణ పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని సూచించారు. బీడీకార్మికుల పింఛను విధానంలో 2014 అనే కటాఫ్ ను ఎత్తివేయాలన్నారు. స్కీమ్ వర్కర్లకు ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు 26వేల రూపాయల పింఛను అందించాలన్నారు. జూన్ 9న దేశ వ్యాప్తంగా జరుగుతోన్న సార్వత్రిక సమ్మెలో ప్రతీ ఒక్క కార్మిక సంఘం..ప్రతీ కార్మికుడూ పాల్గొని దాన్ని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. పోరాటాలతోనే మన హక్కులు సాధించుకోగలం.. ఉద్యమాలతోనే నిరంకుశ ప్రభుత్వాల మెడలు వంచగలం అని వినయ్ భాస్కర్ ఉద్వేగ పూరితంగా పిలుపు నిచ్చారు. రానున్న రోజుల్లో కార్మికుల సమస్యలపై రక రకాల ఉద్యమాలతో దూసుకుపోదామని ఆయన అన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో కార్మికుల పొట్ట కొట్టిందని అన్నారు. ఆటో కార్మికులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు సంవత్సరానికి 12,000 రూపాయల నగదును భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆత్మహత్య చేసుకున్న ఆటో కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమం లో కార్పొరేటర్లు బొంగు అశోక్ యాదవ్, చెన్నం మధు, సంకు నర్సింగ్, సోదా కిరణ్, కార్యక్రమ కన్వీనర్ నాయిని రవి, ఎంజాల మల్లేశం, ఈసంపల్లి సంజీవ,రవీందర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి,జయరాం, తేలు సారంగపాణి,రఘుపతి రెడ్డి, శివకుమార్, కాటపురపు రాజు, రాజారపు రాజు, బిక్షపతి, రఘు, కృష్ణ, రాజు, ఎండి ఇస్మాయిల్, గుంజ స్వామి, కొండయ్య రవి, మా తెలంగాణ ఆటో యూనియన్ నాయకులు ప్రతాపరుద్ర ఆటో యూనియన్ నాయకులు భవన నిర్మాణ రంగ 14 రంగాల నాయకులు చిరు వ్యాపారులు, పెద్ద ఎత్తున కార్మిక నాయకులు కార్మికులు హాజరయ్యారు.



# నేరాలు-దారుణాలు

## ద్విచక్ర వాహనం, డీసిఎం వ్యాన్ ఢీ...

**వైరా,మే31,ప్రభాతవార్త:**



వైరా మండలం స్టేజిపినపాక పెట్రోల్ బంకు సమీపంలో ద్విచక్ర వాహనం, ఢీసిఎం వ్యాన్ ఢీకొన్న సంఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళజతే వైరా మండలం విప్పలమండక గ్రామానికి చెందిన అక్కిశెట్టి కృష్ణారావు(47) అనే వ్యక్తి వైరా నుండి ఇంటికి వెళ్లే సమయంలో స్టేజిపినపాక సమీపంలో పెట్రోల్ బంకులో నుంచి బయటికి వస్తున్న సమయంలో తల్లాడ వైపు నుంచి వైరా వస్తున్న డిసిఎం వ్యాన్ ఢీకొనడంతో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుడు విప్పలమడక గ్రామానికి చెందిన అక్కిశెట్టి కృష్ణారావుగా గుర్తించి స్తానికులు, పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులసంఘటనా స్థలానికి చేరుకొని ఆ వ్యక్తిని 108 ద్వారా ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## నకిలీ విత్తనాల ప్యాకెట్ లభ్యం

### - ఒకని పై కేసు నమోదు

**మధిర మే 31 ప్రభాతవార్త :**

రాష్ట్ర ప్రభుత్వం అనుమతి లేని బీటీ పత్తి విత్తనాలను కలిగి ఉన్నాడన్న సమాచారంతో టాస్క్ ఫోర్స్ అధికారులు తనిఖీలు నిర్వహించి విత్తనాల ప్యాకెట్ తో పాటు సదరు వ్యక్తిని శనివారం అదుపులోకి తీసుకున్నారు. మధిర పట్టణ సీఐ దోమల రమేష్ తెలిపిన వివరాల మేరకు, మధిర మున్సిపాలిటీ పరిధిలోని మడుపల్లి గ్రామానికి చెంది న పారా రామస్వామి అనే వ్యక్తి ఒక విత్తన కంపెనీ లో సేల్స్ రిప్రజెంటిటివ్ గా పనిచేస్తున్నాడు. ఇతని వద్ద నకిలీ బిటి విత్తనాలు ఉన్నాయని సమాచారం రావడంతో ఇతని వద్ద తనిఖీ చేయగా నిషేధిత బిటి విత్తనాలు కలిగిన ప్యాకెట్ ఉన్నట్లు గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు. కాగా సదరు విత్తనాలు మండలంలోని నిదానపురం గ్రామానికి చెందిన ఒక రైతు నుండి తన పొలంలో వాడేందుకు తీసుకొచ్చుకున్నానని రామస్వామి పోలీసులకు తెలిపినట్లు సమాచారం. నిషేధిత బిటి విత్తనాలు కలిగి ఉన్నందుకు రాను అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

## ఆరు లీటర్ల నాటుసారాయి స్వాధీనం

**పాల్వంచ క్రైం, మే 31 – ప్రభాతవార్త:**



పాల్వంచ దమ్మపేట సెంటర్లో వాహన తనిఖీల్లో భాగంగా ఎక్సైజ్ అధికారులు అనుమానస్పదంగా వస్తున్న ఆటోని తనిఖీ చేశారు. కుక్కునూరు మండలం వేలేరు గ్రామం నుండి నిషేధిత నాటు సారాయి 6 లీటర్లతో ఉండటంతో ఆటోను సారాయిను స్వాధీనం చేసుకొని ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకొని ప్రొఫెషన్ ఎక్సైజ్ అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునర్నారు.

## మీనాక్షి నటరాజన్‌ను కలిసిన చిన్ని

**కొత్తగూడెం, మే 31 – ప్రభాతవార్త:**



జిల్లా పర్యటనలో భాగంగా శనివారం పాల్వంచ విచ్చేసిన తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్‌తో పాటు పీసీసీ తెలంగాణా రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌లను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కోనేరు సత్యనారాయణ (చిన్ని) మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్చాలు అందజేశారు. కొత్తగూడెం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ పరిస్థితిని వివరించారు.

# ఈనెల 3వ తేదీ నుండి భూభారతి రెవెన్యూ గ్రామ సభలు

**బూర్గంపహాడ్, జూన్ 1, ప్రభాతవార్త:**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టం అమల్లో భాగంగా ఈనెల మూడవ తేదీ నుండి మండల వ్యాప్తంగా గ్రామ సభలు నిర్వహించనున్నట్లు తాసిల్దార్ శిరీష శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ గ్రామ సభలు ఆయా గ్రామ పంచాయతీ ఆవరణలో నిర్వహించినట్లు ఆమె పేర్కొన్నారు. గ్రామాల్లోని రైతులు ఏవైనా భూ సమస్యలు ఉన్నట్లయితే గ్రామ సభ దృష్టికి తీసుకురావాలని సూచించారు. నూతనంగా ఏర్పాటు చేసిన భూభారతి చట్టం ద్వారా భూ సమస్యలు పరిష్కరించేందుకు ఈ గ్రామ సభలు ఏర్పాటు చేశామని గ్రామాల్లోని రైతులందరూ ఈ గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈనెల 3వ తేదీ నుండి 13వ తేదీ వరకు గ్రామ సభలు నిర్వహించినట్లు ఆమె పేర్కొన్నారు. తాసిల్దార్ శిరీష డిప్యూటీ తాసిల్దార్ రామ్ నరేష్



అధ్యక్షతను గ్రామసభలు నిర్వహించినట్లు ఆమె పేర్కొన్నారు. గ్రామాల వారీగా ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఈ గ్రామ సభలు నిర్వహించనున్నారు. 3వతేదీన నాగినేని ప్రోలు రెడ్డిపాలెం పంచాయతీ కార్యాలయం ఆవరణలో, ఇర వెండి ఎంపీపీ ఎస్ పాఠశాల ఆవరణలో,4 తేదీన ముసలిమడుగు పంచాయతీ కార్యాలయం ఆవరణలో, మోతే పట్టి నగర్ ఎంపీపీ ఎస్ పాఠశాల ఆవరణలో, 5వ తేదీన కోయగూడెం రైతు వేదిక నందు , కృష్ణ సాగర్ ,6వ తేదీన తాళ్ల గోమ్మూరు ఐ టి సి ఫంక్షన్ హాల్లో, నకిర పేట పంచాయతీ కార్యాలయం ఆవరణలో, 9వ తేదీన సారపాక పంచాయతీ కార్యాలయం ఆవరణలో, ఉప్పు సాక, 10వ తేదీన టేకుల చెరువు ఎంపీపీ ఎస్ పాఠశాల ఆవరణలో, సోంపల్లి, 11వ తేదీన లక్ష్మీపురం పంచాయతీ కార్యాలయం ఆవరణలో, మొరంపల్లి బంజర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో,12వ తేదీన బూర్గంపహాడ్ జూనియర్ కాలేజీ గ్రౌండ్ ఆవరణలో, అంజనాపురం ఉదయం 10 నుండి మధ్యాహ్నం 1గంట వరకు పంచాయతీ కార్యాలయం ఆవరణలో, వేపల గడ్డ టి డబ్ల్యూ పిఎస్ ఆవరణ మధ్యాహ్నం 2 గంటల నుండి 4 గంటల వరకు, 13వ తేదీ పినపాక పట్టి నగర్ పంచాయతీ కార్యాలయం ఆవరణలో ఉదయం 10 నుండి సాయంత్రం 4గంటల వరకు గ్రామ సభలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

# టీచర్ల సర్దుబాటు ఉత్తర్వులను వెంటనే నిలుపుదల చేయాలి -టీపీటీఎఫ్

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :**

తెలంగాణ విద్యాశాఖ పాఠశాలల ప్రారంభానికి ముందే ఉపాధ్యాయులకు రాష్ట్రవ్యాప్తంగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తాం అనే నమ్మకం కలిగించడం ద్వారా బడిబాటలో విద్యార్థుల నమోదు పెంచాలని ఒకవైపు చెపుతూనే మరోకవైపు విద్యాశాఖ శుక్రవారం విడుదల చేసిన 1267/ఎస్ఈఆర్III -1/2024 ఉత్తర్వుల ప్రకారం పాఠశాలల పున ప్రారంభానికి ముందే ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియను పూర్తి చేయాలని ఆశాస్త్రీయంగా నిబంధనలు రూపొందించడాన్ని టిపిటిఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం తీవ్రంగా వ్యతిరేకిస్తుందని ,ఉత్తర్వులు పాఠశాలల మూసివేతకు దారితీస్తున్నాయని,వెంటనే ఉత్తర్వులను నిలుపుదల చేయాలని టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు జి.హరిలాల్ నాయక్, జిల్లారాష్ట్ర



ప్రధాన కార్యదర్శి బి. రాజు విద్యాశాఖను డిమాండ్ చేశారు. ఈ ఉత్తర్వుల ప్రకారం ప్రాథమిక పాఠశాలలో 10లోపు విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడు ,60 లోపు విద్యార్థులకు ఇద్దరు ఉపాధ్యాయులు ,90లోపు విద్యార్థులకు ముగ్గురు ఉపాధ్యాయులు ఉండాలని నిబంధన పెట్టారు . ఇట్లాంటి అసంబద్ధమైన నిబంధన వల్ల తల్లిదండ్రులు ఏ నమ్మకంతో తమ పిల్లలను ప్రాథమిక పాఠశాలలో నమోదు చేస్తారో ప్రభుత్వమే ఆలోచించాలన్నారు. ఇట్లాంటి నిబంధనల వల్ల ప్రాథమిక పాఠశాలలు మూసివేతకు లోనవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత సంవత్సరం నమోదైన విద్యార్థుల సంఖ్యతో పాఠశాలల ప్రారంభంలోపే సర్దుబాటు చేయడం వల్ల పాఠశాలలకు నష్టం జరుగుతుందన్నారు. బడిబాట అనంతరం జూన్ 30వ తేదీ నాటికి నమోదైన విద్యార్థుల సంఖ్య తో సర్దుబాటు చేసేలా ఉత్తర్వులు సరిచేయాలని, ప్రాథమిక పాఠశాలలో కనీసం 20 లోపు పిల్లలకు ఇద్దరు ఉపాధ్యాయులు, 40 లోపు పిల్లల వరకు ముగ్గురు ఉపాధ్యాయులు, 60 మంది పిల్లల వరకు నలుగురు ఉపాధ్యాయులు 60 మంది పైగా ఉన్న పాఠశాలలకు ఐదుగురు ఉపాధ్యాయులు ఉండేలా ఉత్తర్వులు సవరణ చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులు బాధ్యతగా బడిబాటను విజయవంతం చేసేలా టీపీటీఎఫ్ సహకరిస్తుందని, ప్రత్యేక్షంగా పాల్గొంటుందని తెలిపారు.

# జీవో ఎంఎస్ నెంబర్ 3కు బదులుగా కొత్త జీవోను తీసుకొచ్చి చట్టం చేయాలి

## -ఐటిడిఏ పీవోకు జీఎస్‌పీ వినతి

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :**

జీవో ఎంఎస్ నెంబర్ 3కు బదులుగా కొత్త జీవోను తీసుకొచ్చి చట్టం చేయాలని. అలాగే భద్రాచలంలో లా కళాశాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ శనివారం భద్రాచలం ఐటిడిఏ ముందు గోండ్వానా సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించి అనంతరం ఐటీడీఏ పీవో బి.రాహుల్ గారికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ దొర మాట్లాడుతూ .. ఫిఫ్త్ షెడ్యూల్ ఏరియాలలో ఉన్నటువంటి ఆదివాసి నిరుద్యోగులు గత పది సంవత్సరాలుగా నిరుద్యోగులుగా ఉంటున్నారని ప్రభుత్వాలు మారిన ఏజెన్సీ ఏరియా పరిస్థితి మాత్రం నిరుద్యోగులుగా కనబడుతున్నారని.



మరియు రాజ్యాంగం కల్పించిన చట్టాలను జీవోలను ఐటిడిఏ చైర్మన్, కలెక్టర్, ఐటీడీఏ పీవోలు పంచాయతీరాజ్ విస్తరణ/ పీసా/ చట్టం 1998 లోని విద్యా చట్టం 1982 ప్రకారం/ టీఏసీ/ట్రైబల్ అడ్వైజర్ కౌన్సిల్ మీటింగ్ ఏర్పాటు చేసుకొని జీవో నెంబర్ 3 కి బదులుగా మరొక కొత్త జీవో షెడ్యూల్ ప్రాంత పంచాయతీరాజ్/ పిసా/ చట్టం 1998 ప్రకారం గా రాష్ట్ర ప్రభుత్వం కొత్త జీవోను జారీ చేయవచ్చునని దీనికి ఆదివాసి ఎమ్మెల్యేలు అందరూ దృష్టి సారించి ఆదివాసి ఎమ్మెల్యేలు ప్రభుత్వంతో ఒత్తిడి చేసి ఎంత తొందరగా ప్రభుత్వంతో సమావేశం ఏర్పాటు చేసుకొని సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి ములుగు జిల్లా అధ్యక్షులు పూనెం ప్రతాప్, విద్యార్థి రాష్ట్ర నాయకులు ఇర్ప ప్రకాష్ దొర, గొంది లీలా ప్రసాద్, బిరబోయిన శేఖర్, బెండ బోయిన సంతోష్ కుమార్, పూనెం వరప్రసాద్, గొంది ముయ్యన్న, పాయం సన్యాసి, కనితి వెంకటకృష్ణ పాల్గొనగా ధర్నా కార్యక్రమానికి ఆదివాసి ఐకాస రాష్ట్ర నాయకులు వాసం రామకృష్ణ దొర, మాజీ సర్పంచ్ పడిగే ప్రశాంత్, మాజీ జెడ్పిటిసి గుండు శరత్, రాష్ట్ర కార్యదర్శి గుణ సాయి, పిడిఎస్ రాష్ట్ర నాయకులు శివప్రశాంత్, తదితర ఉద్యమ సంఘాల నాయకులు మద్దతు తెలియజేశారు.

# పొగాకు వల్ల కలిగే నష్టాలపై అవగాహన, ప్రతిజ్ఞ


**దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::**



దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం గ్రామంలో ఉపాధి హామీ కూలీలతో జాతీయ పొగాకు వ్యతిరేక దినోత్సవ సందర్భంగా శనివరాం పారా లీగల్ వాలంటీర్స్ ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ చేయించారు. అదేవిధంగా పొగాకు వలన కలిగే నష్టాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పెద్ద నల్లబల్లి పారా లీగల్ వాలంటీర్స్ పిలక వెంకట రమణారెడ్డి, గెరటాపు రమేష్ పాల్గొన్నారు.

# టీపీసీసీ ఇంచార్జ్‌ను కలిసిన గాదె మాధవరెడ్డి

**భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :**



ఏఐ సీసీ కార్యదర్శి , తెలంగాణప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్‌ను శనివారం పాల్వంచలో ఆ పార్టీ పినపాక నియోజకవర్గ సీనియర్ నాయకుడు గాదె కేశవరెడ్డి, ప్రముఖ సంఘ సేవకుడు గాదె మాధవరెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిసారు.




# విద్యుత్ సమస్యలపై ఆరా

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**



భద్రాచలం పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి, మిషన్ భగీరథ ఫిల్టర్ బెడ్ సప్లై విద్యుత్ సరఫరా పరిస్థితి గురించి శనివారం విద్యుత్ అధికార యంత్రాంగం ఆరా తీశారు. సరఫరాలో పలు సమస్యలను గుర్తించి పరిష్కార దిశగా కృషి చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా ఆ శాఖ డివిజనల్ ఇంజనీర్ జీవన్‌కుమార్ .. విద్యుత్ అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏడీఈ వేణు, ఏఈ రాజారావు, ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.ముదిగొండ రామకృష్ణ, మిషన్ భగీరథ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ పార్టీ సభ్యుని కుటుంబానికి రూ.2లక్షల ప్రమాద బీమా చెక్కు అందజేత

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



బీఆర్ఎస్ పార్టీ సభ్యులకు భరోసా కల్పించాలని అధినేత కేసీఆర్ కల్పించిన సభ్యత్వ భీమా ద్వారా ప్రమాదవశాత్తూ సభ్యుడు మరణిస్తే ఆర్థిక ప్రయోజనం చేకూరుతోందని బీఆర్ఎస్ పార్టీ సభ్యులందరూ తమ సభ్యత్వాన్ని సకాలంలో పునరుద్ధరణ చేసుకోవాలని మాజీ ఎంపీపీ రేసు లక్ష్మీ కోరారు. శనివారం లక్ష్మీనగరం లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో రోడ్డు ప్రమాదంలో మరణించిన లక్ష్మీనగరం గ్రామానికి చెందిన పిట్టా.వీర్రాజు అను ఆటో డ్రైవర్ రోడ్డు ప్రమాదంలో మరణించగా ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావుల కృషితో మంజూరైన రూ.2 లక్షల ఇన్సూరెన్స్ చెక్కును స్థానిక పార్టీ కార్యాలయంలో మృతుని కుటుంబానికి మాజీ ఎంపీపీ రేసు లక్ష్మీ చేతుల మీదుగా అందచేశారు. కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ కణితి రాముడు, కో.కన్వీనర్ ఎం.డీ.జానీపాషా, పార్టీ ఉపాధ్యక్షులు తునికి.కామేష్,ప్రచార కమిటీ అధ్యక్షులు దామెర్ల.శ్రీనివాస్,రైతు నాయకులు తంతరపల్లి వెంకటేశ్వర్లు,మడకం భూపతి,యూత్ కన్వీనర్ లంక శివ,కో.కన్వీనర్ వాగే కృష్ణ, ఎస్సీ సెల్ నాయకులు జంగిటి రాము, ఆటో యూనియన్ నాయకులు నిమ్మనగొట్టి రవి,లక్ష్మీనగరం పట్టణ అధ్యక్షులు ఆకుల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# వైఐఐఆర్ఎస్ కాంప్లెక్స్ భవన నిర్మాణానికి నిధులు విడుదల

## -హర్షం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే డా.తెల్లం

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్రంలో (20) అసెంబ్లీ నియోజకవర్గాలలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ (వైఐఐఆర్ఎస్) కాంప్లెక్స్ భవన నిర్మాణానికి పాఠశాల విద్యా శాఖ రూ.4వేల కోట్లతో పరిపాలనా అనుమతి ఉత్తర్వులలో భద్రాచలం పేరు ఎంపిక కాబడింది. మారుమూల గిరిజన భద్రాచలం నియోజకవర్గానికి గుర్తించి గిరిజన ప్రాంత ప్రజలు చదువుకొని ఉన్నత స్థాయి ఎదగాలని ముందస్తు ఆలోచనతో నిధులు మంజూరు చేయడం పట్ల భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికు నియోజకవర్గ ప్రజల తరుపున ధన్యవాదాలు తెలిపారు.

# పొగాకు రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి

**- మొదటి అదనపు జిల్లా జడ్జి సరిత**




**కొత్తగూడెం లీగల్, మే 31 – ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, హైదరాబాద్ వారి ఆదేశాను ప్రకారం ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం జిల్లా కోర్టు సమావేశ మందిరంలో న్యాయమూర్తులు, న్యాయవాదులు, న్యాయశాఖ ఉద్యోగులు, కోర్ట్ డ్యూటీ పోలీసు వారి చేత మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి ఎస్.సరిత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగ ఆమె మాట్లాడుతూ పొగాకు వాడడంతో రోగాల బారిన పడుతున్నారని, పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలని తెలిపారు. పొగాకు ఉత్పత్తుల వల్ల కలిగే దుష్ప్రభావాలపై ప్రజలలో విస్తృత అవగాహన కల్పించవలసిన ఆవశ్యకత ఉందని అన్నారు. యువత పొగాకు ఉత్పత్తులు వినియోగించకుండా చూడాలని ఈ విషయంలో తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు వారి అలవాట్లను గమనించాలని అన్నారు. పొగాకు, సిగరెట్, ఆల్కహాల్ వినియోగం వలన గుండె జబ్బులు, నోటి క్యాన్సర్, లంగ్ క్యాన్సర్ వస్తుందని మరియు మనిషి బలహీన పడిపోవడం, వ్యాధి నిరోధక శక్తి తగ్గిపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కె. కిరణ్ కుమార్, రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి రవికుమార్, సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎం. రాజమల్లు, పీ.పీ పీవీడీ లక్ష్మి, కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, న్యాయవాదులు, ఏ.వో జె. కిరణ్ కుమార్, న్యాయశాఖ ఉద్యోగులు, కోర్ట్ డ్యూటీ కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

# మంత్రులను, ఎంపీని కలిసిన తెలంగాణ ట్రైబల్ టీచర్స్ ఫెడరేషన్ బృందం





**కొత్తగూడెం, మే 31 – ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటనలో ఉన్న తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సియం మల్లు భట్టి విక్రమార్కను, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు ఎంపీ పోరిక బలరాం నాయక్‌ను, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్‌లను తెలంగాణ ట్రైబల్ టీచర్స్ ఫెడరేషన్(టిజిటిటిఎఫ్)బృందం రాష్ట్ర అధ్యక్షులు ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ ఆధ్వర్యంలో శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. సమస్యలు పరిష్కరించాలని కోరగా సానుకూలంగా స్పందించారు.

1) ఏజెన్సీ జిల్లాలలో ఎస్టీ జనాభా దామాషా ప్రకారం ఎస్టీ రిజర్వేషన్లు కల్పించాలి. తెలంగాణ రాష్టంలోని ఏజెన్సీ జిల్లాలు మరియు నది పరివాహక జిల్లాలలో 5070శాతం వరకు శీగి జనాభా ఉన్నప్పటికి ప్రస్తుతం అమలులో ఉన్న రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం ఎస్టీ లకు కేవలం 10శాతం రిజర్వేషన్ మాత్రమే లభిస్తుంది.వాస్తవానికి ఏజెన్సీ జిల్లాలలో జిల్లా యూనిట్ గా ఎస్టీ జనాభా తీసుకొని ఎస్టీ రిజర్వేషన్ అమలు చేస్తే 5070 శాతం రిజర్వేషన్ వచ్చే అవకాశం ఉంది. అలా అమలు చేయకపోవడం వలన ఎస్టీ అభ్యర్థులకు తీరని అన్యాయం జరుగుతుంది. ఏజెన్సీ జిల్లా

లలో 30శాతం ఉన్న ఎస్సీ/బీసీ/మైనారిటీ మరియు జనరల్ కేటగిరీ వారికి 90శాతం రిజర్వేషన్ ఇవ్వడం దారుణం.ఎస్టీ అభ్యర్థులకు తీరని అన్యాయం.

2) ఏజెన్సీ ప్రాంత గిరిజన హక్కులను ప్రజా ప్రభుత్వం కాపాడాలని విజ్ఞప్తి. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న మొత్తం 604 మండలాలలో కేవలం 44 మండలాలు ఏజెన్సీ మండలాలు. తెలంగాణలో 44ఏజెన్సీ మండలాలలో నివసిస్తున్న గిరిజనుల కోసం భారత రాజ్యాంగంలో బలమైన ప్రత్యేక చట్టాలు ఉన్నాయి. 10వభాగం,ఆర్టికల్244,244(ఏ), 5వ,6వ షెడ్యూల్ కి లోబడి 1/70 యాక్ట్,పెసా చట్టం వంటి బలమైన చట్టాలు ఉన్నాయి. ఈ చట్టాల ఆధారంగా ఏజెన్సీ ప్రాంతంలో భూమి మీద హక్కు,ఉద్యోగ అవకాశాలు గిరిజనులకే కల్పించబడ్డాయి.ఈ ప్రత్యేక ఏజెన్సీ చట్టాలకు లోబడి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2000 సంవత్సరంలో జిఓ నంబర్ 3 ని తీసుకొచ్చి ఏజెన్సీ ప్రాంతాల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగ ఉపాధ్యాయ పోస్టులను డైరెక్ట్ రిక్రూట్మెంట్ ద్వారా గిరిజనులతో భర్తీ చేయడానికి కొంత మంది నాన్ ఎస్టీ అభ్యర్థులు గౌరవ ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో చాలెంజ్ చేస్తే ఓడిపోయారు.కానీ ఎన్డీఏ ప్రభుత్వ హయాంలో హైకోర్టు తీర్పును ఛాలెంజ్ చేస్తూ సుప్రీంకోర్టులో కేసు వేశారు.లేని పోని వాదనలు చెప్పి గిరిజన చట్టాలను పరిగణనలోకి తీసుకోకుండా తీది రిజర్వేషన్ కు సంబంధిన ఇంద్రసహాని కేసుతో జిఓ3ని పోల్చడం,అప్పటి ఏపీ అసెంబ్లీలో చట్టబద్ధత చేస్తూ తీర్మానం లేదనే వంకతో జిఓ3 ను అమలు చెయ్యవద్దని 2020,ఏప్రిల్ 22న తీర్పు ఇచ్చింది.చట్టబద్ధత కల్పించకపోవడం ఏజెన్సీ గిరిజనులకు శాపంగా మారింది. జిఓ3 బదులు కొత్త జిఓ తీసుకొచ్చి తెలంగాణ అసెంబ్లీలో చట్టబద్ధత కల్పిస్తూ తీర్మానం చేసి ఏజెన్సీ ప్రాంత గిరిజనుల హక్కులను కాపాడాలి.

3) ఎస్సీ /ఎస్టీ /బీసీ /మైనారిటీ అభ్యర్థులకు తీరని నష్టం కలిగించే జిఓ 29 ను రద్దు చేసి టాప్ మార్కులతో మెరిట్ వచ్చి ఓపెన్ సెలెక్ట్ అయినా ఎస్సీ /ఎస్టీ/బిసి/మైనారిటీ అభ్యర్థులను ఓపెన్ లోనే తీసుకోవాలి. 29 జిఓ ప్రకారం మెరిట్ మార్కులతో ఓపెన్ లో సెలెక్ట్ అయిన ఎస్సీ /ఎస్టీ/బీసీ/బీసీ/మైనారిటీ అభ్యర్థులకు తీరని అన్యాయం జరుగుతుంది.మెరిట్ లో ఓపెన్ లో అర్హత సాధించిన ఎస్సీ/ఎస్టీ /బిసి/మైనారిటీ అభ్యర్థులను ఓపెన్ కేటగిరీలో ఎంపిక చేయకుండా కేటగిరీ రోస్టర్ లో కూర్చోబెట్టి తీరని అన్యాయం చేస్తున్నారు.టాప్ మెరిట్ మార్కు తో ఉన్న అభ్యర్థులను ఓపెన్ లో పంపి తక్కువ మెరిట్ మార్కులు సాధించిన అభ్యర్థులను కేటగిరీ రోస్టర్ లో కూర్చోబెడితేనే న్యాయం జరుగుతుంది.వివిధ డిపోర్టుమెంట్ లలో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న ఉగ్యోగ ఉపాధ్యాయుల సర్వీస్ ను రెగ్యులర్ చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిజిటిటిఎఫ్ ముఖ్య నాయకులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.వీరన్న ,రాష్ట్ర ఉపాధ్యక్షులు యన్.శోభన్ ,ఎల్.రవికుమార్ చౌహాన్,అజ్మీర వీరు,బి.లోకేష్,భద్రు,రామ్ సింగ్,రమేష్ బాబు,శంకర్,సుధాకర్,మధుకర్,గిరిబాబు,రమేష్ ఆంగోత్,రవి వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు.

# మన పిల్లలను మన ఊరి బడిలోనే చేర్పిద్దాం

**- నాణ్యమైన విద్యను పొందుదాం...!**

**- టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి రాజు**

**కొత్తగూడెం, మే 31 – ప్రభాతవార్త:**



తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను పొందాలని, ప్రభుత్వ బడులను కాపాడుకోవాలని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి రాజు పిలుపునిచ్చారు. శనివారం నాడు ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల నమోదు పెంపుదల కొరకు టీఎస్ యుటిఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ప్రచార జాతా కొత్తగూడెం జిల్లా కేంద్రం లో రైల్వే స్టేషన్, బస్టాండ్, పోస్ట్ ఆఫీస్ సెంటర్, విద్యానగర్ తదితర ప్రాంతాల్లో కరపత్రాలను పంపిణీ చేసి ఈ సందర్భంగా తల్లిదండ్రులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో సుశిక్షితులైన ఉపాధ్యాయులు ఉన్నారని, విశాలమైన తరగతి గదులు , ఆటస్థలం ఉన్నాయని తల్లిదండ్రులందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను ఉచితంగా పొందాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ బడులను కాపాడాల్సిన బాధ్యత తల్లిదండ్రుల పైన ఉన్నదని తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు,నోటు పుస్తకాలు, వర్క్ బుక్కులు, ఏకరూప దుస్తులు ఉచితంగా అందించబడుతున్నాయని, నాణ్యమైన మధ్యాహ్న భోజనం, వారానికి మూడు సార్లు కోడిగుడ్లు, రాగిజావ అందిస్తున్నారని తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలను ఆదరించి పిల్లలను చేర్పించి, ఫీజుల భారం లేని ఉచిత విద్య పొందాలని, విద్యార్థుల సమగ్ర వికాసానికి ప్రభుత్వ పాఠశాలలు దోహదపడుతాయని తెలియజేశారు. ఈ ప్రచార జాతాలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటేశ్వర్లు, జిల్లా కోశాధికారి ఎస్ వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు బి .లక్ష్మ తదితరులు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# ప్రారంభమైన ప్రభుత్వ పుస్తకాల పంపిణీ



**కొత్తగూడెం ఎడ్యుకేషన్, మే 31 – ప్రభాతవార్త:**

కొత్తగూడెం మండల ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులందరికీ ప్రభుత్వ పుస్తకాల పంపిణీని కొత్తగూడెం మండల విద్యాశాఖ అధికారి డాక్టర్ ప్రభుదయాల్ శనివారం ప్రారంభించారు. డైస్ ప్రకారమే పుస్తకాలను ఇవ్వాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. బడి బాట కల్లా అన్ని ప్రభుత్వ పాఠశాలలో పుస్తకాలు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు.

# బెస్ట్ అవైలబుల్ స్కూల్ (బీపీఎస్)దరఖాస్తుల ఆహ్వానం

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, మే 31 – ప్రభాతవార్త:**

2025-26 విద్యా సంవత్సరంలో బెస్ట్ అవైలబుల్ స్కూల్ (బీఏఎస్) పథ కానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధిశాఖాధికారి అనసూర్య ఒక ప్రకటనలో తెలిపారు. 5వ తరగతిలో రెసిడెన్షియల్(హాస్టల్)లో 69 సీట్లు, 1వ తరగతిలో నాన్ ఖినాన్ రెసిడెన్షియల్ (డే స్కాలర్స్)లో 66 సీట్లు ఉన్నాయని పేర్కొన్నారు. రుద్రం పూర్ సెయింట్ జోసఫ్ హైస్కూల్లో 22 సీట్లు, స్వర్ణభారతి హై స్కూల్లో 22, భద్రాచలం లిటిల్ ఫ్లవర్ హై స్కూల్లో 22, లిటిల్ ఫ్లవర్ స్కూల్లో 69 సీట్లు కేటాయించినట్లు తెలిపారు. జూన్ 16వ తేదీ లోగా తమ కార్యాలయంలో దరఖాస్తులు అందించాలని, 20న లాటరీ పద్ధతిలో ఎంపిక చేస్తామని వివరించారు.

# రామచంద్ర డిగ్రీ కాలేజీకి మొక్కలు అందజేత

**లక్ష్మీదేవిపల్లి, మే 31 – ప్రభాతవార్త:**




మండలంలోని రామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కాలేజీ సుందరీకరణలో భాగంగా పాల్వంచలో పరీక్షల నియంత్రణాధికారిగా పనిచేస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ వేముల కామేశ్వరరావు శనివారం పూలమొక్కలు, అందమైన మొక్కలను అందజేశారు., ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పి.పద్మ, సిబ్బంది ఈ మొక్కలను అందుకున్నారు. మొక్కలను అందజేసిన అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు అభినందనలు తెలిపారు.

# కిన్నెరసాని పాఠశాలలో శ్రమదానం చేసిన మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాంరెడ్డి

## - మొక్క నాటిన మీనాక్షి నటరాజన్

పాల్వంచ, మే 31 – ప్రభాతవార్త:





జిల్లాలోని పాల్వంచ మండలం కిన్నెరసాని వద్ద ఉన్న గిరిజన బాలుర గురుకుల పాఠశాల ఆవరణలో రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి శనివారం ఉదయం శ్రమదానం చేశారు. ఇతర ప్రజా ప్రతినిధులతో కలిసి స్వయంగా పాఠశాల ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కలను, గడ్డిని తొలగించి, చెత్తను ఎత్తివేసి శుభ్రం చేశారు. అనంతరం ఏఐసీసీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ ఈ ప్రాంగణంలో మొక్క నాటారు. ఈ కార్యక్రమంలో మహబూబా బాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచందర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కిన్నెరసాని లో ఆదివాసి శిక్షణా తరగతుల కార్యక్రమాల్లో పాల్గొన్న కొత్వాల

## - మంత్రి పొంగులేటి, మహేష్ కుమార్ గౌడ్‌లకు సన్మానం

పాల్వంచ టౌన్, మే 31 – ప్రభాతవార్త:



పాల్వంచ మండలం పరిధిలోని కిన్నెరసానిలో తెలంగాణ ఆదివాసి కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న "బునియాది కార్యకర్త సమ్మేళన్" కార్యక్రమాన్ని శనివారం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,రెవెన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్,పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, పార్లమెంట్ సభ్యులు రామ్ సహాయం రఘురాం రెడ్డి,పి బలరాం నాయక్ లతోపాటు రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొన్నారు ఈ సందర్భంగా కిన్నెరసాని గురుకుల పాఠశాలలో జరిపిన పారిశుద్ధ్య కార్యక్రమంలో, కిన్నెరసాని క్రీడా మైదానంలో జరిపిన వన మహోత్సవ కార్యక్రమంలో,ఆదివాసీల శిక్షణ కార్యక్రమాల్లో ప్రముఖులతో పాటు కొత్వాల పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాల్వంచ పర్యటనకు వచ్చిన రెవిన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాసరెడ్డి ని,తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లను శాలువా బొకేలతో కొత్వాల తో పాటు కాంగ్రెస్ నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ జడ్పిటిసి సభ్యులు ఎర్రంశెట్టి ముత్తయ్య, పెద్దమ్మ గుడి ఛైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు జాలే జానకి రెడ్డి,వైవెంకటేశ్వర్లు, కందుకూరి రాము, ఉండేటి శాంతి వర్ధన్, కాపర్తి వెంకటాచారి, డిష్ నాగేశ్వరరావు, చింత నాగరాజు, సందుపట్ల శ్రీనివాస్ రెడ్డి, శ్రీలత రెడ్డి, మాలోత్ కోటి నాయక్, అలెక్స్ తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎంను కలిసిన మీటర్ రీడింగ్ కార్మికులు

లక్ష్మీదేవిపల్లి, మే 31 – ప్రభాతవార్త:



విద్యుత్ శాఖలో రాష్ట్రవ్యాప్తంగా 2000 మంది కార్మికులము గత 25 సంవత్సరాలుగా మీటర్ రీడింగ్ లు తీయు పనిని క్రమం తప్పకుండా చేయుచున్నాము. అప్పటినుండి ఇప్పటివరకు ఎన్నో ఎన్నెన్నో కష్టాలను అనుభవిస్తూ భరిస్తూ చాలీచాలని జీతాలతో నరకయాతన అనుభవిస్తూ కుటుంబాలను పోషించుకోలేక చావే శరణ్యం అనుకునే పరిస్థితుల్లోకి వెళ్ళిపోతున్నామని, తమను ఆదుకోవాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్కను కోరారు. శనివారం పాల్వంచ మండలం కిన్నెరసాని లో ఆదివాసి ట్రైనింగ్ మీటింగ్లో తెలంగాణ రాష్ట్ర విద్యుత్తు శాఖ మంత్రి, ఉప ముఖ్యమంత్రివర్యులు బట్టి విక్రమార్కను కలిసి విన్నవించారు. ఉప ముఖ్యమంత్రి గారు స్పందించి మీ సమస్యను కచ్చితంగా పరిష్కారనని చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర విద్యుత్ మీటర్ రీడర్స్ యూనియన్ (హెచ్ 101) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, వ్యవస్థాపక అధ్యక్షులు గుమ్మడి వెంకటేశ్వర్లు,యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎడెల్లి వీరేశ్‌లు పాల్గొన్నారు.

# ఉపాధి పనుల్లో జిల్లాలోని మండలానికి గుర్తింపు ఉంది

## - సామాజిక తనిఖీల్లో సంతృప్తి వ్యక్తం చేసిన అడిషనల్ డిఆర్‌డివో రవి

అన్నపురెడ్డిపల్లి/చంద్రుగొండ ప్రభాతవార్త :



మండలంలోని 10 గ్రామ పంచాయతీలలో మహాత్మా గాంధీ ఉపాధి హామీ పనుల్లో గత ఏడాది ఏప్రిల్ 31 నుండి ఈ సంవత్సరం మార్చ్ 31 వరికి జరిగిన పనులు మొత్తం 501. పనులు గాను 6.24 కోట్లు మేర హెచ్చించి పనులను నిర్వహించారు. నాలుగో విడత సామాజిక తనిఖీలలో భాగంగా సంబంధిత అధికారులు గ్రామపంచాయతీలలో జరిగిన ఉపాధి హామీ పనిలో అవక తవకలు గుర్తించి శనివారం స్థానిక ఎంపీడీవో మహాలక్ష్మి ఆధ్వర్యంలో రైతు వేదికలో సామాజిక తనిఖీ సమావేశం నిర్వహించినారు . గ్రామ పంచాయితీల వారిగా గ్రామాల్లో జరిగిన ఉపాధి హామీ పనిలో పరిశీలించిన సంబంధిత అధికారులు చిన్న చిన్న తప్పులను అధికారుల ముందు వివరించినారు. క్షుణ్ణంగా పరిశీలించిన అడిషనల్ డి ఆర్ డి ఓ రవి మాట్లాడుతూ జరిగిన 501 పనిలో అధికారుల అవగాహన లోపం వల్ల జరిగిన చిన్న చిన్న లోపాలు తప్ప చెప్పుకోదగ్గ ఆవక తౌకలేమి జరగలేదు అన్నారు . మిగతా మండలాల తో పోలిస్తే అన్నపురెడ్డిపల్లి మండలం లో జరిగిన ఆడిట్ లో సంతృప్తిని నాకు కలిగించింది అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోనే ఆదర్శంగా ఉన్న నాలుగు మండలాలలో అన్నపురెడ్డిపల్లి మండలం ఒకటి అన్నారు . సిబ్బందికి 57 వేల రూపాయలు మేర పెనాల్టీ లు విధించగా 16 వేల రూపాయలు మాత్రమే రికవరీ చేయవలసిందిగా అధికారులను ఆదేశించినారు. అదేవిధంగా ఎంపీడీవో మహాలక్ష్మి మాట్లాడుతూ సమయ పాలన పాటించని కార్యదర్శిలపై కన్నెర్ర చేసినారు ఉదయం 10 గంటలకు రైతు వేదిక వద్దకు రావలసిన కార్యదర్శులు కొందరు రాకపోవడం దురదృష్టకరమన్నారు కార్యదర్శులు సమయ పాలన పాటించాలి అదే మన పనితనాన్ని గుర్తింపునిస్తుంది అన్నారు . జిల్లా నుండి వస్తున్న అధికారుల కోసం మనం ఎదురు చూడవలసి ఉండగా మనకోసం వారు ఎదురు చూడటం సరైన సంస్కృతి కాదు అన్నారు. ఈ రోజేనా ప్రతిరోజు కార్యాలయానికి ఇలానే వస్తారా అనే అనుమానం కలిగించకూడదు అంటూ అధికారుల ముందు కార్యదర్శిలను హెచ్చరిస్తూనే ఉద్యోగంలో సమయ పాలన మరియు క్రమశిక్షణ ఒక భాగమే అన్నారు. మరోసారి పునరావృత్తం కాకుండా కార్యదర్శిలు అందరూ సమయపాలన పాటించి మండలానికి మంచి పేరు తీసుకురావాలని కోరినారు. ఈ కార్యక్రమంలోని అబుడ్స్ మెన్ నాగ ప్రకాష్, విజిలెన్స్ అధికారి రమణ రావు, అడిషనల్ విజిలెన్స్ అధికారి అనూష, నాణ్యత విభాగం అధికారి అనిత, ఏపీవో ప్రమీల, కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.




# రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ బ్రోచర్ ఆవిష్కరణ

పాల్వంచ టౌన్, మే 31 – ప్రభాతవార్త:



పాల్వంచ కళాపరిషత్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరగనున్నాయి. ఉత్సవాల బ్రోచర్‌ను కళాపరిషత్ గౌరవ అధ్యక్షులు బిక్కసాని సుధాకర్‌రావు, అధ్యక్షుడు మంతపురి రాజుగౌడ్, ప్రధాన కార్యదర్శి వేముల కొండల్‌రావు తదితరులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెంగాణ బిడ్డలైన సినీ కవులు డాక్టర్ దాశరధి, సి.నారాయణరెడ్డి (సినారె) రాసిన పాటలను ప్రత్యేకంగా లపించిన ఘంటసాల, ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం పాడిన పాటలను కళాకారులచే ఆలపించడం జరుగుతుందని అన్నారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, కొత్తగూడెం కార్పోరేషన్ కమిషనర్ సుజాతలు పాల్గొంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాఖ్యాత నరసింహాకుమార్, మంజూర్‌ఖాన్, రషీద్, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్న నాటి నుండే పిల్లలకు నైతిక విలువలు నేర్పాలి

## - ముఫ్తీ యాకుబ్ సాబ్.

రుద్రంపూర్, మే 31 – ప్రభాతవార్త:



తల్లిదండ్రులు తమ పిల్లలకు ఇచ్చే అత్యుత్తమ ఆస్తి చక్కని చదువు సంస్కారాలే అని మోలానా ముఫ్తీ యాకుబ్ అన్నారు. రామవరం జామా మసీదు లో నెల రోజుల పాటు జరిగిన వేసవి శిక్షణా తరగతుల చివరి రోజు ఆయన ముఖ్య అతిథిగా హాజరైన మాట్లాడుతూ పిల్లలకు చిన్నప్పటి నుంచే మంచి మానవతా విలువలు, పెద్దల పట్ల గౌరవం కలిగి జీవించే లా శిక్షణ ఇవ్వాలి అని ఇస్లాం బోధిస్తుంది అని, ప్రాపంచిక విద్యతో పాటు ధార్మిక విద్య కూడా నేర్పాలి అని అన్నారు. మోడ్రన్ ఇఖ్రా స్కూల్ కరస్పాండెంట్ షేఖ్ అబ్దుల్ బాసిత్ మాట్లాడుతూ నిజమైన జ్ఞానం మనిషిని మంచి మనిషిగా సత్ సమాజ నిర్మాణానికి అవసరమైన ఉత్తమ భావి పౌరులుగా తీర్చిదిద్దుతుంది అని మసీదు కమిటీ వారు పిల్లల వేసవి సెలవులు సద్వినియోగం చేసుకునేలా ఈ శిక్షణ శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. మసీదు అధ్యక్షుడు అబ్దుల్ సత్తార్, శిక్షణ శిబిరం పరివేక్షకుడు మోలానా ఇస్మాయిల్ సాబ్ మాట్లాడుతూ , రామవరం ప్రజల సహాయసహకారాలతో ఈ నెల రోజుల శిక్షణ శిబిరం నిర్వహించామని, పిల్లలో క్రమశిక్షణ, సమాజం పట్ల అవగాహన కలిగి ఉండేలా శిక్షణ ఇవ్వడం లో సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా పిల్లలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పిల్లలు వారి తల్లిదండ్రులు , మోలానా రఫీ, అహ్మద్ సాబ్, జమాతే ఇస్లామి హింద్ రామవరం శాఖా అధ్యక్షుడు మాజీద్ రబ్బానీ, సీనీయర్ నాయకులు గౌస్ బాయ్, జానీ, రసూల్, హాజీ షోఖత్, ముజాహిద్, కరీం, అఫ్జల్, అస్లాం, జావీద్, నజీర్, ఫయాజ్ మాస్తాన్. తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలు పునఃప్రారంభమయ్యేలోపు అన్ని సౌకర్యాలు కల్పించాలి

**-టెలీ కాన్ఫరెన్స్‌లో గిరిజన సంక్షేమ ప్రత్యేక సెక్రటరీ శరత్**

**భద్రాచలం, ప్రభాతవార్త :**



గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న ఆశ్రమ పాఠశాలు,వసతి గృహాలు, గురుకుల పాఠశాలలు తిరిగి ప్రారంభమయ్యే నాటికి విద్యార్థిని, విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు సమకూరేలా చర్యలు చేపట్టాలని తెలంగాణ రాష్ట్రం గిరిజన సంక్షేమ ప్రత్యేక సెక్రటరీ శరత్ సంబంధిత ఐటిడిఏ ప్రాజెక్టు అధికారులు, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు, డిటిడిఒ లకు ఆదేశించారు. శనివారం నాడు హైదరాబాదు గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ కార్యాలయం నుండి గురుకులాల ప్రిన్సిపాల్ సెక్రటరీ సీతాలక్ష్మి, ట్రైబల్ వెల్ఫేర్ అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డితో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఐటీడీఏ ల వారీగా గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలల్లో కల్పించవలసిన మౌలిక వసతుల గురించి ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి సెలవులకు విద్యార్థినీ విద్యార్థులు ఇండ్లకు వెళ్లినందున ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలు, గురుకులం పాఠశాలలలోని తరగతి గదులలో ఫ్యాన్, ట్యూబ్ లైట్లు, మంచాలు, కిటికీలకు మెస్సులు అలాగే పాఠశాలల్లో డార్మెటరీ, డైనింగ్ హాల్, పాఠశాల ఆవరణ మరియు టాయిలెట్లు, కాంపౌండ్ వాల్, పెయింటింగ్ బాత్రూంలకు ఏమైనా మైనర్ రిపేర్లు ఉంటే దానికి సంబంధించిన ప్రతిపాదనలు సంబంధిత డీఈలు ఏఈలు ఐటీడీఏ పీవో పర్మిషన్ తీసుకొని ప్రతిపాదనలు సిద్ధం చేసి మంగళవారం వరకు తనకు పంపించాలని, పాఠశాలలు ప్రారంభించే నాటికి అనగా జూన్ 12 కంటే వారం రోజులు ముందే పాఠశాలలో ఏమైనా మరమ్మత్తులు ఉంటే వెంటనే పనులు ప్రారంభించాలని,ప్రతి ఆశ్రమ పాఠశాల, వసతి గృహాలు, గురుకులాలు సర్వ సుందరంగా తీర్చిదిద్దాలని, పిల్లలకు ఇంటిని మరిపించేలా ఏర్పాట్లు చేయాలని, విద్యార్థినిలు కింద పడుకోకుండా అందరికీ మంచాలు సమకూర్చాలని ,అదేవిధంగా టాయిలెట్లు, బాత్రూంలు, మైనర్ రిపేర్లు చేయించి శుభ్రంగా ఉండేలా చూడాలని,విద్యార్థులకు మంచినీరు అందించడానికి బోర్లు గాని, మంచినీటి పంపులు కానీ, రిపేర్లు ఉంటే త్వరితగతిన చేయించాలని, పాఠశాల ఆవరణ చుట్టు సైడ్ కాలువలు ఏమైనా ఉంటే రిపేర్లు చేయించాలని, మురికి నీరు ఆగకుండా బయటికి పోయే ఏర్పాట్లు చేయాలని ఆయన అన్నారు. ప్రస్తుతం వేసవిలో పాఠశాలలకు సెలవులు ఉన్నందున, పాఠశాలలు అపరిశుభ్రంగా ఉంచకుండా ప్రతిరోజు శుభ్రం చేయించాలని, పాఠశాలకు సంబంధించిన మైనర్ రిపేర్లు మాత్రం పనులు ప్రారంభించాలని పనులు ప్రారంభించే ముందు పనులు అయిన తర్వాత తప్పనిసరిగా ఫోటోలు తీయించాలని, పనులను సంబంధిత హెచ్‌ఎం, వార్డెన్ స్థానికంగా ఉండే నాసిరకం పనులు కాకుండా నాణ్యతగా ఉండేలా పనులు చేయించుకోవాలని అన్నారు. ఐటీడీఏ ప్రాజెక్టు అధికారులు తప్పనిసరిగా జరుగుతున్న పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. అనంతరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ మాట్లాడుతూ తమరి సూచనలు ప్రకారము ఐటిడిఏ పరిధిలోని గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలు, గృహాలలో, గురుకులాల్లో మైనర్ మరియు మేజర్ రిపేర్లకు సంబంధించిన ప్రతిపాదనలు ప్రత్యేక అధికారుల ద్వారా తెప్పించుకొని మంగళవారం నాటికి ప్రతిపాదనలు తయారు చేసి పంపిస్తామని గిరిజన సంక్షేమ శాఖ సెక్రటరీకి తెలిపారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ చంద్రశేఖర్, డి ఈ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# కవిరత్న సురేష్ బాబు తోటమళ్లను అభినందించిన ఎస్టీవో తెల్లం సుభద్ర

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**



ప్రపంచ సాహితీ సదస్సుకు ఎంపిక కావడమే కాకుండా కవిరత్న జాతీయ పురస్కార్ అవార్డు పొందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు ,ప్రముఖ కవి సురేష్ బాబు తోటమళ్లను భద్రాచలం సబ్ ట్రెజరీ అధికారిణి తెల్లం సుభద్ర శనివారం ట్రెజరీ కార్యాలయంలో అభినందించారు. ఈ సందర్భంగా ఎస్టీవో సుభద్ర మాట్లడుతూ .. తమ ట్రెజరీ పరిధిలోని తేగడ హైస్కూలులో ఫిజిక్స్ ఉపాధ్యాయుడిగా పని చేస్తూ కవిరత్న పురస్కార్ పొంది భద్రాద్రి ఖ్యాతి జాతీయ స్థాయిలో పెంపొందించారని కొనియాడారు. ఇప్పటికే ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ్ ,బెస్టు ఎంఎల్‌వో, బెస్టు ఎంహెచ్‌వో అవార్డ్సతో పాటు పలు రంగాలలో అవార్డ్స్ తీసుకోవడం, ఇటీవల విడుదలయిన పదో తరగతి ఫలితాలలో సైన్స్ సబ్జెక్టు నందు నూరు శాతం సాధించడం పట్ల ఆనందం వ్యక్తం చేసి భవిష్యత్ లో మరిన్ని అవార్డ్స్ పొందాలని ఆకాంక్షించారు. కార్యక్రమం నందు సీనియర్ అకౌంటెంట్స్ కె.క్రాంతి కుమార్ ,ఎం.ఉషారాణి,ఓఎస్ రంజాన్ లు పాల్గొన్నారు.

# మదర్ తెరిసా డిగ్రీ కళాశాలను పరిశీలించిన ఎన్ఏఏసీ

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**



పట్టణంలోని మదర్ తెరిసా డిగ్రీ కాలేజ్ భద్రాచలం నందు కాకతీయ విశ్వవిద్యాలయం వరంగల్ క్వాలిటీ కంట్రోల్ విభాగం (ఎన్ఏఏసీ) కమిటీ శనివారం పరిశీలించారు. 2005 సంవత్సరంలో స్థాపించిన మదర్ తెరిసా డిగ్రీ కాలేజ్ ఏజెన్సీలో గత 20 సంవత్సరాలుగా ఎంతో మంది విద్యార్థినీ విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దింది. ఉన్నత విద్యలో ప్రమాణాలు పెంపొందించి మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా మార్చుటకు ఎన్ఏఏసీ క్వాలిటీ కంట్రోల్ ప్రమాణాలకు అనుగుణంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అవకాశాన్ని వినియోగించుకొని విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్వాలిటీ కంట్రోల్ కమిటీ, కళాశాల ప్రిన్సిపల్ నాగేశ్వరరావు, డైరెక్టర్ వెంకటరమణ కరస్పాండెంట్ ప్రభాకర్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# రిటైర్డ్ ఉద్యోగుల గెటూగెదర్ విజయవంతం

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భద్రాచలం గెటూగెదర్ కార్యక్రమం శనివారం కూనవరం రోడ్డులోని ఆ సంఘ కార్యాలయంలో అధ్యక్షుడు జీ.భూషణరావు అధ్యక్షతన విజయవంతంగా జరిగింది. ఈ సందర్భంగా భూషణరావు మాట్లాడుతూ .. లైఫ్ సర్టిఫికేట్లు ఇవ్వని వారు ఇవ్వాలని, జూన్ నుంచి ఇన్కం టాక్స్ ఈ–ఫైలింగ్ చేసుకుంటుందని అన్నారు. ప్రభుత్వం ద్వారా ఇచ్చే డీఆర్‌లు, ఆర్పీసీలు, నగదు లేని హెల్త్‌కార్డు, రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలు త్వరగా ఇవ్వాలని కోరారు. కంటి శిభిరం జూన్ 16న నిర్వహించనున్నట్లు తెలియజేశారు. అదేవిధంగా భద్రాచలం వెల్‌నెస్ సెంటర్‌ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి శరత్,బాబు, సెక్రటరి జీ.వెంకన్న, ట్రెజరర్ ఎస్.హనుమంతరావు, వైస్ ప్రెసిడెంట్ సీ.హెచ్.నరసింహా, డీసీ, జీ.తులసిదాస్ డీఎస్, కే.మాణిక్యకుమారి, సిద్దులు, ఎస్పీ, డా.విజయరావు, మల్లికార్జునరావు పాల్గొన్నారు.

# రైతులకు నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

**- ఎస్ఐ రాజ్ కుమార్**

**పినపాక ప్రభాత వార్త మే 31:**



రైతులకు నకిలీ విత్తనాలు అమ్మకాలు జరిపితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తనిఖీలలో నకిలీ విత్తనాలు లభిస్తే పీడీ యాక్ట్ లో భాగంగా కేసు నమోదు చేస్తామని ఇ బయ్యారం ఎస్సై రాజ్ కుమార్ అన్నారు.రైతులకు నకిలీ విత్తనాల అమ్మితే కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించిన నేపథ్యంలో డిఎస్పి, సి ఐ ఆదేశాలతో మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లతో కలిసి మండల పరిధిలోని పలు ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్,సీడ్స్ దుకాణాలను శనివారం తనిఖీలు నిర్వహించారు. విత్తనాల నిల్వ రికార్డులను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. రైతుల అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకొని విత్తనాలు అధిక దిగుబడులు వస్తాయని పురుగు మందుల వాడకం తక్కువగా ఉంటుందని గ్రామాలలో ఏజెంట్లుగా పెట్టుకొని ఆ విత్తనాలను విక్రయిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. నకిలీ విత్తనాల విక్రయాలపై నిరంతరం నిఘా ఉంటుందని, తనిఖీలు చేసి క్రమంలో పట్టుపడితే చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు. నకిలీ విత్తనాలు అమ్మవద్దని ప్రభుత్వం నిషేధించిన పురుగుమందులను విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.




# చెడు వ్యసనాల పట్ల పిల్లలపై తల్లిదండ్రులు దృష్టి సారించాలి

**- పట్టణంలో ర్యాలీ న్యాయ చైతన్య సదస్సులో జడ్జి ప్రశాంతి**

**మధిర మే 31 ప్రభాతవార్త :**



సమాజంలో మత్తు పదార్థాలు డ్రగ్స్ ఇతర అలవాట్లకు యువత ను దూరం చేసేందుకు తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల శ్రద్ధ వహించాలని మధిర సీనియర్ సివిల్ జడ్జి ఎన్. ప్రశాంతి అన్నారు. శనివారం ప్రపంచ పొగాకు నిర్మూలన దినోత్సవం పురస్కరించుకొని మున్సిపల్ కమిషనర్ అరిగెల సంపత్ కుమార్ ఆధ్వర్యంలో న్యాయ చైతన్య సదస్సు అనంతరం పట్టణంలో అవగాహన ర్యాలీ, నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జడ్జి ఎన్.ప్రశాంతి మాట్లాడుతూ సమాజానికి హేతువుగా మారిన మత్తు పదార్థాల పట్ల యువత ఆసక్తి కనపర్చకుండా ప్రతి కుటుంబంలో తల్లిదండ్రులు వారి పిల్లల పట్ల ప్రత్యేక దృష్టి సారించి వ్యవహరించాల్సిన అవసరం గుర్తించాల్సిన అవసరం ఉందని అన్నారు.యువత పొగాకు నమలడం గానీ ,పొగ సేవించడం తాగటం గానీ, పొగాకు ఉత్పత్తులను నమలడం,ఎలక్ట్రానిక్ సిగరెట్లు తాగడం లాంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు . తల్లిదండ్రులు అత్యంత జాగ్రత్తతో వ్యవహరించినట్లయితే యువతలో జరుగుతున్నటువంటి ఈ యొక్క చెడు వ్యసనాలను ముందుగా గుర్తించి సరైన జాగ్రత్తలు వహించినట్లయితే యువతను ఈ రుగ్మత నుండి దూరంగా ఉంచవచ్చని అన్నారు . అలాగే యువత సామాజిక రుగ్మతలకు దూరంగా ఉండాలన్నారు, లక్ష్యంతో విద్యను అభ్యసించి ఉన్నత స్థాయిలోకి ఎదిగి భావితరాలకు స్ఫూర్తిగా నిలవాలని అన్నారు. నేరాలలో ఇరుక్కుని తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని కోరారు . అనంతరం సదస్సుకు హాజరైన వారితో న్యాయమూర్తి ప్రతిజ్ఞ చేయించారు .ఏ రకమైన పొగాకు ఉత్పత్తులను వాడనని ,వాడే వాళ్ళని ప్రోత్సహించనని,ఒకవేళ వాడిన వారు మారటానికి ఉన్న అవకాశాలు అన్నిటినీ పరిశీలించి వారికి సహాయం చేస్తానని సభకు వచ్చిన అందరితో ప్రతిజ్ఞ చేయించారు .సభ అనంతరం ప్రజలందరితో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రభుత్వ వైద్యులు కనకపుడి అనిల్ కుమార్ ,సీనియర్ న్యాయవాదులు సుంకుమోహన్ దాస్ ,వాసిరెడ్డి వెంకటేశ్వరరావు ,వాసంశెట్టి కోటేశ్వరరావు ,కె విజయ్ కుమార్ మున్సిపల్ సిబ్బంది పారా లీగల్ వాలంటీర్స్, పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 2 ఆవిర్భావ దినోత్సవానికి అందరూ ఆహ్వానితులే..

**- తహసిల్దార్ లూథర్ విల్సన్**

**తిరుమలాయపాలెం, మే 31(ప్రభాతవార్త) :**



జూన్ 02న జరిగే తెలంగాణ ఆవిర్భ దినోత్సవానికి అందరూ ఆహ్వానితులేనని తాసిల్దార్ లూథర్ విలన్స్ అన్నారు. శనివారం, జూన్ 02న జరిగే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవానికి సంబంధించి ఒక ప్రకటనను ఆయన విడుదల చేశారు. ఆ ప్రకటనలో, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం, జూన్ 02, 2025న ఉదయం 09 గంటలకు తహసిల్దార్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించబడునని, ఈ కార్యక్రమానికి ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, అధికారులు, ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతి ఒక్కరూ ఆహ్వానితులేనని వారు తెలియజేశారు.

# పాల్వంచలో తెలంగాణ ఆదివాసి కాంగ్రెస్ కార్యకర్తల సమ్మేళనం

- పాల్గొన్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క
- గిరిజన సంక్షేమానికి పెద్దపీఠ వేస్తాం : మంత్రి పొంగులేటి



పాల్వంచ టౌన్, మే 31 – ప్రభాతవార్త: గిరిజన అభివృద్ధి సంక్షేమానికి పెద్దపీట వేస్తామని రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు అన్నారు. శనివారం కిన్నెరసానిలోని ఎస్టీ గురుకులంలో నిర్వహించిన తెలంగాణ ఆదివాసీ కాంగ్రెస్ బునియాది కార్యకర్త సమ్మేళనంలో వారు పాల్గొని ప్రసంగించారు. పదేళ్లలో టిఆర్ఎస్ ప్రభుత్వం సబ్ ప్లాన్ నిధులు ఖర్చు చేయలేదని,ప్రజా ప్రభుత్వంలో సబ్ ప్లాన్ నిధులు తూచా తప్పకుండా ఖర్చు చేస్తున్నాం . సబ్ ప్లాన్ కింద గిరిజనులకు 17,169 కోట్లు కేటాయించాం, గతంలో ఖర్చు చేయని 1,296 కోట్ల నిధులు క్యారీ ఫార్వర్డ్ చేశాంఆత్మగౌరవం, సమ సమాజం కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలోనే సాధ్యం.. అందుకు అనుగుణంగా పథకాలు ప్రవేశపెట్టాం. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందిస్తున్నాం. ఏ ఇంటికి ఏ పథకాలు అందుతున్నాయి, ప్రభుత్వం ఎంత ఖర్చు చేస్తుందో పూర్తి వివరాలను త్వరలో ఇంటింటికి పంపిణీ చేస్తాం నాయకులుగా సంక్షేమ పథకాల పై ప్రచారం చేయండి, అర్హులతో దరఖాస్తులు చేయించండిగిరిజనుల అవసరాలు ఏంటో తెలుసుకొని ఆ వర్గాల నాయకులను ఒకచోట చేర్చి ఏఐసిసి ద్వారా అమలు చేసేందుకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసుకున్నాం ధరణి పేరుతో అసైన్డ్ భూములను హస్త గతం చేసుకుంటుంటే ఆందోళనలు చేశాం ధరణిని బంగాళాఖాతంలో వేస్తాం అని చెప్పి అధికారంలోకి వచ్చాం భూభారతి చట్టాన్ని తెచ్చాం రాజీవ్ యువ వికాసం స్వయం ఉపాధి పథకంలో గిరిజనుల కోసం ప్రత్యేకంగా వెయ్యి కోట్ల నిధులు. దేశ చరిత్రలోనే ఇది ఓ రికార్డు అడవి బిడ్డలు ఆత్మగౌరవంతో బతికేందుకు ఇందిరా సౌర గిరిజన వికాసం తీసుకువచ్చాం. 6.70 లక్షల ఎకరాలను



12,500 కోట్లు ఖర్చు చేసి సాగు లోకి తీసుకువస్తాం. గిరిజనుల హక్కులు ఆత్మగౌరవం కాపాడేందుకే నల్లమల్ల డిక్లరేష న్ తీసుకువచ్చామన్నారు. ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ ఈ ప్రాంగణంలో మొక్క నాటారు. అనంతరం మంత్రి పొంగులేటి మాట్లాడుతూ... దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్‌గాంధీ, సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ ఆదేశాల మేరకు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదంతో ముందుకెళ్తున్నామని అన్నారు. ప్రజలు చైతన్యవంతులని, ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు చేస్తుందని అన్నారు. మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రాంచందర్‌నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# జీఎం స్థాయి అధికారుల నూతన నివాస గృహ సముదాయం ప్రారంభం

- పాల్గొన్న సింగరేణి సీఎండీ బలరాం

కొత్తగూడెం, మే 31 – ప్రభాతవార్త:



కొత్తగూడెం కార్పొరేట్ బంగ్లోస్ లో జీఎం స్థాయి అధికారుల కోసం నూతనంగా నిర్మించిన 14 ఎంఏ టైప్ నివాస గృహ సముదాయంను శనివారం సింగరేణి ఛైర్మన్అండ్ మేనేజింగ్ డైరక్టర్ ఎన్. బలరామ్ పూజా కార్యక్రమం నిర్వహించి ప్రారంభించారు. ఈ ప్రారంబోత్స వ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా ఛైర్మన్ మేనేజింగ్ డైరక్టర్ ఎన్. బలరాంతో పాటు విశిష్ట అతిధులుగా డైరక్టర్(ఈ ఎం) డి.సత్యనారాయణ రావు, డైరక్టర్(ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ, డైరక్టర్(పి పి) కే.వెంకటేశ్వర్లు హాజరైనారు.ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ... కొత్తగూడెం కార్పొరేట్ బంగ్లోస్ నందు నూతనముగా జీఎం స్థాయి అధికారుల కోసం నూతనంగా నిర్మించిన 14 ఎంఏ టైప్ నివాస సముదాయాలను ప్రారంభించుకోవటం చాలా సంతోషం అని, ఇదే విధముగా కార్పొరేట్ పరిధిలోని రైటర్ బస్తి మరియు బర్మాక్యాంప్ నందు 57 ఎంఏ అపార్ట్మెంట్ టైప్, 96 ఎంసి టైప్, 42 ఎండి అపార్ట్మెంట్ టైప్ క్వార్టర్లు నిర్మాణ దశలో ఉన్నాయని, వాటిని కూడా త్వరలో ప్రారంభించుకుంటామని తెలిపారు. నివాస సముదా యాల ప్రారం బొత్స వ కార్యక్రమం లో భాగముగా సింగరేణి ఛైర్మన్ మేనేజింగ్ డైరక్టర్ ఎన్. బలరామ్ పర్యావరణ పరిరక్షణలో భాగముగా బంగ్లోస్ ప్రాంగణం లో మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో కార్పొరేట్ సిఎంఒఎఐ ప్రెసిడెంట్ ఎస్.వెంకటా చారి, కొర్పోరేట్ పరిధిలోని అన్ని శాఖల జనరల్ మేనేజర్లు, సివిల్ డిపార్ట్మెంట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ట్రైబల్ మ్యూజియంకు రూ.కోటి నజరానా ప్రకటించిన మోటా

భద్రాచలం, ప్రభాతవార్త : భద్రాచలం ఐటిడిఏ ప్రాంగణంలోని గిరిజన మ్యూజియంను అభివృద్ధికి మినిస్ట్రీ ఆఫ్ ట్రైబల్ వెల్ఫేర్ (మోట) న్యూఢిల్లీ వారు కోటి రూపాయలు నజరానా ప్రకటించిందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు.శనివారం తన ఛాంబర్ లో ట్రైబల్ మ్యూజియం ఏర్పాటు, అభివృద్ధి కొరకు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్న ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్‌కు ఐటీడీఏ యూనిట్ అధికారులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ .. అంతరించిపోతున్న ఆదివాసి గిరిజనుల సంస్క ృతి సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలు నేటితరం గిరిజన యువతి యువకులు తెలుసుకొని సాంప్రదాయాలను కొనసాగించుకునే విధంగా ఈ మ్యూజియంను పర్యాటకులకు కనువిందు కలిగేలా రూపొందించి గత నెల ఏడవ తారీఖు తెలంగాణ రాష్ట్ర గవర్నర్



జిష్ణు దేవ్ వర్మ,మంత్రితుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా ప్రారంభించడం జరిగిందని, ఆ రోజు నుండి ఈరోజు వరకు సందర్శకులు తండోపతండాలుగా వచ్చి గిరిజన మ్యూజియం సందర్శించి ఆదివాసి వంటకాలను చవిచూస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం మంత్రివర్యులు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి మరియు సీతక్క మ్యూజియంను సందర్శించి పాత తరం కళాఖండాలను చూసి అన్ని ఐటీడీఏలలో ట్రైబల్ మ్యూజియం ఏర్పాటుకు ఆదేశాలు జారీ చేస్తామని తెలియజేయడం జరిగిందని అన్నారు. శుక్రవారం నాడు హైదరాబాదులోని తాజ్ బంజారాలో మినిస్ట్రీ ఆఫ్ ట్రైబల్ వెల్ఫేర్ న్యూ ఢిల్లీ వారు ఏర్పాటుచేసిన కాన్ఫరెన్స్లో తనకు ఆహ్వానం పలికినందున ట్రైబల్ మ్యూజియంలో ఏర్పాట్లు చేసిన పాత తరం ఆదివాసి గిరిజనుల కళాఖండాల గురించి క్లుప్తంగా వివరించడం జరిగిందని అన్నారు. అనంతరం తెలంగాణ పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, ట్రైబల్ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ శరత్ ట్రైబల్ మ్యూజియంలో పొందుపరిచిన కళాఖండాలను కాన్ఫరెన్స్లో వివరించి మ్యూజియం ఏర్పాటుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్న ఐ టి డి ఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ను అభినందించి ఘనంగా సన్మానించారు. మ్యూజియం అభివృద్ధి కొరకు కోటి రూపాయల నజరానా ప్రకటించిన మినిస్టర్ ఆఫ్ ట్రైబల్ వెల్ఫేర్ న్యూఢిల్లీ ప్రతినిధులకు అభినందనలు తెలిపారు.

# అత్యంత వైభవోపేతంగా బాల పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం

-ఆలయ నిర్మాణ అభివృద్ధికి హర హర ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మారగాని శ్రీనివాసరావు సహకారం

- అధిక సంఖ్యలో పాల్గొన్న అమ్మ వారి అభిషేక,హోమ,పూజా కార్యక్రమాల్లో భక్తులు

అన్నపురెడ్డిపల్లి, మే 31( ప్రభాతవార్త ):



బాల పెద్దమ్మ తల్లి విగ్రహ,జీవధ్వజ ప్రతిష్ఠ కార్యక్రమం ను పండితుల వేద మంత్రాలతో అత్యంత వైభవోపేతంగా భక్తిశ్రద్ధలతో... పూజలతో తొట్టిపంపు గ్రామంలో ఆలయ కమిటీ సభ్యులు,గ్రామస్థులు ఘనంగా నిర్వహించారు.పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ మహోత్స వ కార్యక్రమం ను శుక్రవారం నాటి నుండి గ్రామంలో పచ్చని మామిడి ఆకుల గ్రామతోరణలు.పూలు దండల అలంకరణలతో మెదలుకొనీ...మహాగణపతిపూజ పుణ్యవచనము రక్షాబంధనం దీక్షాకంకణధారణ యంత్రప్రతిష్ఠ పూర్ణాహుతి మహాదాశ్వీరచనము.మొదలగు విశిష్ట పూజలతో నేటి వరకు నిర్వహించడం జరుగుతోందని.ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు.మహోన్నత దైవ కార్యం సందర్భంగా తొట్టిపంపు గ్రామంలోని కుటుంబాల బంధుగణంతో మూడు రోజులుగా సందడిగా భక్తి పర్వంతో



కన్నులవిందైన పండగ వాతావరణం నెలకొంది.ఆలయ నిర్మాణ అభివృద్ధికి హరహర ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు ధర్మకర్త మారగాని శ్రీనివాసరావు కృషి చేశారని.అన్నపురెడ్డిపల్లి మాజీ ఎంపీపీ సున్నం లలిత.భక్తులకు మంచినీటి సౌకర్యార్థం బోరు వేయించారని.పలువురు గ్రామస్థులు తెలిపారు.పెద్దమ్మతల్లి అనుగ్రహ ప్రాప్తికి అమ్మ వారి పూజా కార్యక్రమాల్లో పరిసర ప్రాంత భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.ప్రతిష్ఠ కార్యక్రమంలో పలువురు రాజకీయ నాయకులు,ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.



# ఆల్ఫా స్కానింగ్ సెంటర్ తనిఖీ చేసిన డిప్యూటీ డిఎంహెచ్ఓ

-తనిఖీలో వెలుగు చూసి నిజాలు

-స్కానింగ్ రేట్లు పట్టికలేదు

-స్కానింగ్ లకు రెన్యువల్ సర్టిఫికెట్ కాలే

-స్కానింగ్ కేంద్రంపై అనేక ఫిర్యాదులు

-ఆల్ఫా నిర్వాహకులకు, వైద్యురాలకు, నోటీసులు ఇచ్చిన అధికారి

"వార్తకు స్పందన "



సత్తుపల్లి మే 31 ప్రభాతవార్త : సత్తుపల్లి పట్టణంలోని చెర్రీస్ రెస్టారెంట్ ఎదురుగా ఉన్న ఆల్ఫా స్కానింగ్ సెంటర్ ఓ గర్భిణీ మహిళకు తప్పుడు రిపోర్టుఇవ్వడం వల్ల ఆ రిపోర్టులు ఆధారంగా వైద్యురాలు లలిత కుమారి ఇచ్చిన మందులు గర్భిణీ వాడటంతో ఆరోగ్యంలో తేడా రావటంతో బాధిత కుటుంబీకులు ఆల్ఫా స్కానింగ్ సెంటర్ నిర్వాహకులపై శుక్రవారంవాదోపవాద నలకు దిగటం విధితమే. దమ్మపేట గ్రామానికి చెందిన పందూరి అనూష ఆరు నెలల గర్భిణీ మహిళ ఈ స్కానింగ్ సెంటర్ కి వస్తే 9 నెలలు గర్భిణీ జ్యోతి అని రిపోర్ట్ ఇవ్వడంతో ఈ రిపోర్ట్ ని ఆధారంగావైద్యురాలు లలిత కుమారి మందులు ఇవ్వడం తో మందులు వాడిన గర్భిణి కడుపునొప్పులతో తీవ్ర అనారోగ్యానికి గురైన సంఘటన వెలుగు చూడటం జరిగింది. జరిగిన సంఘటన గురించి వార్త దినపత్రికలో తప్పుడు రిపోర్టులు ఇస్తున్న ఆల్ఫా స్కానింగ్ సెంటర్ అని శనివారం ప్రచురించటంతో స్పందించిన ఖమ్మం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని కళావతి భాయ్ ఆదేశాల మేరకు ఉప జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి టీ సీతారాం శనివారం ఆల్ఫా స్కానింగ్ కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ స్కానింగ్ కేంద్రంలోని అన్ని గదులను సీతారాం క్షుణ్ణంగా పరిశీలించి కేంద్రంలో స్కానింగ్ కి సంబంధించిన రేట్లు వివరాల పట్టిక లేకపోవడంతో ఎందుకు పెట్టలేదని నిర్వాహకులు డాక్టర్ రాకేష్ ను అధికారి సీతారాం ప్రశ్నించారు. అలాగే స్కానింగ్ తీయటానికి అనుమతుల రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ రెన్యువల్ కాకపోవడం పట్ల ఎందుకు జాప్యం జరిగిందని మందలించారు. అలాగే స్కానింగ్ కేంద్రంలో నిర్వాహకులు, సిబ్బంది కేంద్రానికి వచ్చిన వారితో సక్రమంగా ప్రవర్తించటంలేదని చాలా ఫిర్యాదులు మీపై వస్తున్నాయని ఈ పద్ధతే మీరు మార్చుకోవాలని నిర్వాహకులను డాక్టర్ సీతారాం మందలించారు. తప్పుడు రిపోర్ట్ ఇచ్చిన ఆల్ఫా స్కానింగ్ సెంటర్ నిర్వాహకునికి, తప్పుట్ రిపోర్ట్ ను సక్రమంగా చూడకుండా మందులు ఇచ్చిన వైద్యురాలికి రెండు రోజుల్లో తగిన వివరాలు ఇవ్వాలని డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ సీతారాం నోటీసులు అందించారు. జరిగిన సంఘటన విషయాలు గురించి క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం ఉన్నతాధికారుల దృష్టికి విచారణ నివేదిక పంపిస్తున్నామని డిప్యూటీ డిఎం హెచ్ఓ డాక్టర్ సీతారాం పత్రికల వారికి తెలిపారు.



# కల్తీ గాళ్ళ కపటో పాయం....!

**రైతులతోనే రైతును మోసం చేస్తున్న మోసగాళ్లు**
**ఇప్పటికే పెద్ద ఎత్తున కల్తీ విత్తనాల విక్రయాలు**

ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి
కల్తీ రాక్షసులు రైతుల జీవితాలను నాశనం చేసేందుకు కొందరు రైతులని ఏజెంట్లుగా ఎంచుకున్నారు.... ఇది కొత్తవి కాదు కొన్ని సంవత్సరాలుగా కల్తీ గాళ్ళ పన్నాగం ఫలిస్తునే ఉంది... ప్రధానంగా ఏజెన్సీ రైతులే లక్ష్యంగా వీరి వ్యాపారం సాగుతుంది... ఇప్పుడు అది విస్తరించి తాజాగా మైదాన ప్రాంతాలకు కూడా పాకింది.. డబ్బు కోసం కక్కుర్తి పడే కొంత మంది రైతులను ఆశపెట్టి వారి ద్వారానే సాటి రైతులను మోసం చేస్తూ వారి జీవితాలతో ఆడుకుంటున్నారు... విత్తన ఎరువుల షాపులపై దాడులతో పాటు రైతు అవతారంలో ఉండి విత్తనాలు విక్రయించే దుర్మార్గుల జాడ పూర్తిస్థాయిలో కనిపెట్టాల్సి ఉంది... కొంతమందిని పోలీసులు దాడులు చేసి అదుపులోకి తీసుకొని ఉండవచ్చు కొన్ని క్వింటాల విత్తనాలు సీజ్ చేసి కూడా ఉండవచ్చు... కానీ ఇప్పటికే పెద్ద ఎత్తున కల్తీ విత్తనాలు పేరుగాంచిన బ్రాండెడ్ కంపెనీల లేబుల్స్ తో విక్రయించినట్లు సమాచారం....

కల్తీ విత్తనాల తయారీ కేంద్రాలు మన జిల్లాలో కూడా గతంలో అక్కడక్కడ పట్టుబడ్డాయి. గత సంవత్సరం తిరుమల పాలెం మండలంలో కల్తీ పత్తి విత్తనాల పరిశ్రమను పోలీసులు ,వ్యవసాయ అధికారులు గుర్తించారు .ఏకంగా ఇక్కడ కల్తీ విత్తనాల తయారీ జరిగింది. ఇప్పుడు తాజాగా ఏనుకూరు మండలం లో కూడా అటువంటిదే బయటపడింది. రైతులే డబ్బుకు కక్కుర్తి పడిన కొంతమంది ఏజెంట్లుగా మారి డబ్బు సంపాదన లక్ష్యంగా సాటి రైతులను మోసం చేస్తున్నారు. ఇంతకంటే దుర్మార్గం ఇంకొకటి ఉండదని కొందరు వ్యాఖ్యానిస్తున్నారు. పోలీసు అధికారుల తనిఖీలు విత్తన షాపులపై జరుగుతాయి కాని ,సాటి రైతులే గుట్టు చప్పుడు కాకుండా తక్కువ ధరకు ఖరీదైన కంపెనీల విత్తనాలు సరఫరా చేస్తున్నట్లు, నమ్మించి , గొంతు కోస్తున్న విషయాన్ని అధికారులు కనిపెట్టడం ఒకెంత కష్టమని చెప్పవచ్చు. తక్కువ ధరకు బ్రాండెడ్ కంపెనీల విత్తనాలు ఇస్తున్నట్లు ఏ రైతైన నమ్మబలికే ప్రయత్నం చేస్తే, ఆ సమాచారాన్ని పోలీసులకు, లేదా వ్యవసాయ శాఖ అధికారులకు అందించాల్సిన అవసరం ఉంది. అవి నిజమైన కంపెనీ విత్తనాలు , లేక, కల్తీ విత్తనాలు పోలీసులు తేల్చేస్తారు. కానీ చాలామంది అమాయక రైతులు తక్కువ ధరకు వస్తున్నాయి కదా అనే ఉద్దేశంతో , ఆ విత్తనాలను కొనుగోలు చేసి తమ పొలాల్లో వేసుకోవడం ద్వారా పంట దిగుబడి ఘోరంగా పడిపోయి అప్పుల పాలవుతున్నారు. పోలీస్ వ్యవసాయ శాఖ అధికారుల సంయుక్తంగా ఏర్పాటు చేసిన టాస్క్ ఫోర్స్ బృందాలు విత్తన షాపులపై దాడులతో పాటు, రైతు ముసుగులో మోసం చేస్తున్న మోసగారులను పట్టుకోవడం పై అధిక దృష్టి సారించాలని కొందరు రైతులు సూచిస్తున్నారు. కల్తీ విత్తనాలపై కోట్లు గడిస్తున్న మోసగాళ్ల ఆట కట్టించడానికి పోలీస్ శాఖ ఈ సంవత్సరం ముందస్తు దాడులతో వకింత వేగంగానే అడుగులు వేస్తోంది. అయితే ప్రతి పల్లెలోనూ నిఘా ఏర్పాటు చేసి రైతు వేషంలో సాటి రైతులను మోసగిస్తున్న ద్రోహులను పట్టుకొని శిక్షించాల్సిన అవసరం ఉందని కొందరు పేర్కొంటున్నారు. గత మూడు నాలుగు రోజులుగా జిల్లాలో కల్తీ విత్తనాలపై వరుస దాడులతో టాస్క్ ఫోర్స్ పోలీసులు హల్చల్ చేస్తున్నారు. అయినప్పటికీ చాప కింద నీరులా మారుమూల గ్రామాల్లో కల్తీ విత్తనాల విక్రయాలు జరుగుతూనే ఉన్నాయి. కల్తీ విత్తనాల విషయంలో రైతులే అప్రమత్తమై ఎక్కడైనా అనుమానం కలిగితే పోలీసులకు సమాచారం ఇచ్చి ద్రోహులను పట్టించాలని కొందరు సూచిస్తున్నారు.

# పారదర్శకంగా భూ సమస్యల పరిష్కారానికి చర్యలు

**అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి**
**జూన్ 3 నుంచి 20 వరకు రెవెన్యూ సదస్సులు**
**రెవెన్యూ సదస్సుల పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**

ఖమ్మం, మే 31, ప్రభాత వార్త :



భూ భారతి చట్టం క్రింద ప్రజల నుంచి వచ్చే భూసమస్యల దరఖాస్తులను పారదర్శకంగా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. శనివారం అదనపు కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవెన్యూ సదస్సుల నిర్వహణ పై తహశీల్దార్లు, నాయబ్ తహశీల్దార్లతో సమీక్షించారు ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ.. నేలకొండపల్లి, బోనకల్ మండలాలను పైలట్ ప్రాజెక్టు క్రింద ఎంపిక చేసుకొని గ్రామాలలో భూ సమస్యలపై దరఖాస్తులను స్వీకరించామని, భూ భారతి చట్టం ప్రకారం వాటి పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జూన్ 3 నుంచి జూన్ 20 వరకు జిల్లాలోని మిగిలిన మండలాల వారిగా కూ డా రెవెనూ య సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు. ప్రతి మండలానికి తహసిల్దార్ అధ్యక్షతన ఒక బృందం, నాయబ్ తహసిల్దార్ అధ్యక్షతన మరో బృందం ఏర్పాటు చేసి రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని అన్నారు. ప్రతి మండలానికి రెండు బృందాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రతిరోజు రెవెన్యూ సదస్సుల నిర్వహణ సంబంధించి రిపోర్ట్ సమర్పించాలని అన్నారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి భూ సమస్య దరఖాస్తుకు సంబంధించి రసీదు అందించాలని అన్నారు. ప్రతి గ్రామంలో పూర్తి స్థాయిలో రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని అవసరమైన మేర హెల్ప్ డెస్క్, దరఖాస్తులు స్వీకరించేందుకు కౌంటర్లు ఏర్పాటు చేయాలని అన్నారు. ఆర్.ఎస్.ఆర్, పి.ఓ.టి, భూ సేకరణ కేసులు, సరిహద్దు వివాదాలు, పార్ట్ బీ కేసులు, అసైన్మెంట్ భూములకు సంబంధించిన వివాదాలు సత్వరమే పరిష్కరించేందుకు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయాలని తెలిపారు. జూన్ 1 నాటికి ప్రతి మండలంలో అవసరమైన మేర దరఖాస్తులను ప్రింట్ తీసి పెట్టుకోవాలని అన్నారు. రెవెన్యూ సదస్సుల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అన్నారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తును తిరస్కరించే పక్షంలో తప్పనిసరిగా కారణాలు స్పష్టంగా తెలియజేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. భూ సమస్యల పరిష్కారం సంబంధించి అధికారులు పూర్తి పారదర్శకంగా చట్టం ప్రకారం, నిబంధనల మేరకు పనిచేయాలని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఎస్డీసి ఎం. రాజేశ్వరి, రెవెన్యూ డివిజన్ అధికారులు జి. నర్సింహారావు, ఎల్. రాజేందర్ గౌడ్, సర్వే ల్యాండ్ రికార్డ్ సహాయ సంచాలకులు శ్రీనివాసులు, తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్ లు, తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణ బిందుప్రాశన" ఓ అద్భుతం

**వైద్యులు రామడుగు వీరభద్రాచారి**
**ఉచిత ఆయుర్వేద చుక్కల మందు పంపిణీ**

ఖమ్మం మే 31, ప్రభాత వార్త :
ప్రతి(27)రోజులకొక సారి వచ్చే పుష్యమీ నక్షత్రం రోజున 116సం" వయసు గల పిల్లలకు ఖమ్మం నగరం లోని రామభద్ర ఆయుర్వేద మూలికా యోగ పీఠం వారిచే, ఆయుర్వేద పారంపర్య వైద్యులు రామడుగు వీరభద్రాచార్య ఆధ్వర్యంలో ఆయుర్వేద ఇమ్యూనిటి "స్వర్ణ బిందుప్రాశన" ఆయుర్వేద చుక్కల మందు ఉచితంగా పంపిణీ చేశారు.

"బాలానాం స్వర్ణ ప్రాశన గుణాః"అని ఆర్యోక్తి..
పిల్లల తల్లిదండ్రులలో స్వర్ణబిందుప్రాశన పట్ల అవగాహన కల్పిస్తున్నారు. మందబుద్ధి పిల్లలకు వారి తల్లిదండ్రులు ఈ ఉచిత వితరణ ను పిల్లలకు తరచుగా వచ్చే జలుబు, దగ్గు, జ్వరము, వాంతులు, విరేచనాలు వంటి వ్యాధులు ఈ స్వర్ణబిందుప్రాశన వేశాక చాలావరకు నివారించబడి, పిల్లలు మానసికంగానూ శారీరకంగానూ ఎదుగుద లలు వృద్ధిచెందుతున్నట్లు పిల్లల తల్లిదండ్రులు తమ సంతఒషాన్నీ, వ్యక్తం చేయడం విశేషం. చిన్నపిల్లలకు దృఢమైన ఆరోగ్యాన్ని అందించేందుకు ఈ చుక్కల మందు ఎంతో దోహద పడటం పట్ల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆయుర్వేద పారంపర్య వైద్యులు రామడుగు వీరభద్రాచార్య ఆధ్వర్యంలో




చేస్తున్న పలు కార్యక్రమాలకు ఇప్పటికే ఇంటర్నేషనల్ స్థాయిలో ఆయనకు అవార్డులు రావ డం అభినందనీయం. ఖమ్మం నగరం లోని వీడివోస్ కాలేజీకి చెందిన వీరభద్ర చారి నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాలకు ప్రజల నుంచి విశేష మైన స్పం దన లభిస్తుంది.

# రేషన్ బియ్యం రికార్డులను సక్రమంగా నిర్వహించాలి

**ఎం.ఎల్.ఎస్. పాయింట్లును**
**తనిఖీలు చేసిన అదనపు కలెక్టర్**

ఖమ్మం, మే 31, ప్రభాత వార్త :
రేషన్ బియ్యం రికార్డులను సక్రమంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. శనివారం అదనపు కలెక్టర్, ఖమ్మం అర్బన్, ఖమ్మం రూరల్ మండలాల ఎం.ఎల్.ఎస్. పాయింట్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..ఎం.ఎల్.ఎస్. పాయింట్ల నుంచి రేషన్ షాపులకు, విద్యా సంస్థలకు, అంగన్వాడి కేంద్రాలకు, గురుకులాలకు సకాలంలో బియ్యం సరఫరా పూర్తి చేయాలని, రేషన్ బియ్యం రికార్డులను సక్రమంగా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీలత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# విధి నిర్వహణలో తోడ్పాటు అందించారు

**పోలీస్ కమిషనర్ సునీల్ దత్తు**

క్రైమ్ ఖమ్మం మే 31 ప్రభాతవార్త :



పోలీసు శాఖలో దీర్ఘకాలం పనిచేసే విధి నిర్వహణలో తోడ్పాటు అందించారని. జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్తు అన్నారు, శనివారం పోలీస్ కమిష నరేట్ కార్యాలయంలో ఉద్యోగ విరమణ పొందిన పోలీసు అధికారులకు వీడ్కోలు పలికారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ బాధ్యతాయుతంగా పోలీస్ శాఖ కు ఎనలేని సేవలు అందించారని కొనియాడారు, పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆనందంగా వారి భావి జీవితం గడపాలని ఆకాంక్షించారు, పోలీస్ తరఫున ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా చేయూత అందిస్తామని సూచించారు, అనంతరం ఉద్యోగ విరమణ పొందిన పోలీసు అధికారులు హోంగార్డు అధికారులను కమిషనర్ పూలమాలలు శాలవులతొ సన్మానించారు, ఉద్యోగ విరమణ పొందిన వారిలో ఏ రామకృష్ణారెడ్డి ఏఎస్ఐ మదిర రూరల్ ,డి. గోపాలరావు ఏఎస్ఐ ఎర్రుపాలెం, జె రమేష్ ఏఆర్ఎస్ఐ, కే వెంకటేశ్వర్లు హోంగార్డు లను అభినందించారు, ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ జి ప్రసాదరావు, సుశీల్ సింగ్, ఆర్,ఐలు, కామరాజు సురేష్ ,అసోసియేషన్ ఇన్చార్జి అధ్యక్షుడు వెంకటేశ్వర్లు హోంగార్డు ఉపాధ్యక్షులు ఈ వెంకటేశ్వర్లు ట్రెజరర్ నీరజ ,జాయింట్ సెక్రటరీ డి రామకృష్ణ ,సిహెచ్ నాగరాజు, డి రవిబాబు తదితరులు పాల్గొన్నారు.

# డెంగ్యూ నివారణపై ఖమ్మం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య సమీక్షా సమావేశం

ఖమ్మం కార్పొరేషన్ మే 31 ప్రభాత వార్త:



ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ శ్రీ అభిషేక్ అగస్త్య డెంగ్యూ వ్యాధిపై శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. హెల్త్ డిపార్ట్మెంట్ అధికారులతో నిర్వహించిన ఈ సమావేశంలో వర్షాకాలం ప్రారంభంకావడం నేపథ్యంలో ముందస్తు జాగ్రత్త చర్యలు, గత సంవత్సరాల అనుభవాలు మరియు ప్రస్తుత ఏడాదిలో అమలు చేయాల్సిన ప్రణాళికలపై చర్చించారుగత సంవత్సరం ఖమ్మం మున్సిపల్ పరిధిలో మొత్తం 69 డెంగ్యూ కేసులు నమోదయ్యాయి. ముందస్తు అవగాహన కార్యక్రమాలు, ప్రజలలో చైతన్యం కలిగించడం, హాట్స్పాట్గా గుర్తించిన ప్రాంతాలలో ప్రత్యేక చర్యలు తీసుకోవడం వంటి వివిధ చర్యల ఫలితంగా గత సంవత్సరం కేసుల సంఖ్య ఒక ముందు సంవత్సరంతో పోల్చితే గణనీయంగా తగ్గినట్లు అధికారులు తెలిపారు.గత సంవత్సరం కేసులు నమోదైన డివిజన్లను "హాట్స్పాట్లు"గా గుర్తించి ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి అన్నారుఆయా ప్రాంతాలలో సకాలంలో క్రిమిసంహారక పిచికారి, ఫాగింగ్, బ్లీచింగ్, ఆయిల్ బాల్స్ ఉపయోగించడం ఇలాంటివి నిర్వహించాలి.డి వాటరింగ్, యాంటీ లార్వా చర్యలు తీసుకోవాలి.ఇంటింటికీ వెళ్లి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలను డెంగ్యూ పై అప్రమత్తం చేయాలి.డ్రైనేజీలను శుభ్రపరచడం, నీరు నిల్వ లేకుండా చూడడం వంటి పర్యావరణ శుభ్రత చర్యలు చేపట్టాలి.డెంగ్యూ నివారణ కేవలం ఆరోగ్యశాఖ బాధ్యతే కాక, ప్రతి విభాగం సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉంది. ప్రజల్లో అవగాహన పెంచుతూ, ప్రతిచోటా పారిశుద్ధం కల్పించగలిగితే మాత్రమే డెంగ్యూ వ్యాప్తిని అడ్డుకోవచ్చు అన్నారుఅంతేకాకుండా, గత ఏడాది అనుభవాలను దృష్టిలో పెట్టుకుని తక్షణం కార్యాచరణ ప్రణాళిక రూపొందించి తనకు సమర్పించాలంటూ సంబంధిత అధికారులకు కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు.

# మణుగూరు ఏరియాలో 119 శాతం బొగ్గు ఉత్పత్తి నమోదు

**- ఏరియాలో 488 ఎంఎం వర్షపాతం**

**- 74హెక్టార్లలో మొక్కలు నాటేందుకు ఏర్పాట్లు**

**- రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలి**

**- మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్**



**మణుగూరు, ప్రభాతవార్త, మే 31 ః**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాకు మే మాసానికి నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 9 లక్షల88వేల టన్నులకు గాను 11లక్షల 74వేల 795 టన్నులు సాధించి 119 శాతం బొగ్గు ఉత్పత్తి నమోదుచేసినట్లు ఏరియా జీఎం దుర్గం రామచందర్ అన్నారు. ఆయన శనివారం స్థానిక జీఎం కార్యాలయంలోని కాన్ఫిరెన్స్ హాల్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సమిష్టి కృషితో సాధ్యమైనంత వరకు రక్షణతో కూడిన ఉత్పత్తి పైనే ప్రత్యేక దృష్టి పెడుతున్నామన్నారు. గడిచిన మాసంలో మణుగూరు ఏరియా 119 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించేందుకు కృషి చేసిన ప్రతిఒక్కరికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. అదేవిధంగా మేలో ఏరియా 11లక్షల 71వేల 212 టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగిందన్నారు. ఓవర్ బర్డెన్ డిపార్ట్‌మెంటల్‌గా 15 లక్షల కూయబిక్ మీటర్ల లక్ష్యానికి గాను 12లక్షల 21వేల క్యూబిక్‌మీటర్లు వెలికితీసి 81శాతం నమోదు చేశామన్నారు. మణుగూరు ఏరియాకు నిర్దేశించిన లక్ష్యాన్ని సాధించేందుకు సమిష్టిగా కృషిచేస్తున్నామని తెలిపారు. మణుగూరు ఓసీ విస్తరణ కోసం భూ సేకరణ ప్రక్రియ వేగవంతంగా జరుగుతుందన్నారు. ఏరియాలో మణుగూరు ఓసీ విస్తరణ వలన రాజుపేట, విఠల్‌రావునగర్, పీకే-1ఇంక్లైన్ ఏరియా, బాపనకుంట ప్రాంతాలకు ఎలాంటి ఎఫెక్టు ఉండదన్నారు. ముఖ్యంగా రాజుపేట గ్రామానికి 20 సంవత్సరాలవరకు ఇబ్బంది లేదన్నారు. ఏరియాలో వనమహోత్సవంలో భాగంగా 74హెక్టార్లలో లక్షా 81వేల మొక్కలు నాటేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ ఏడాది మే నెలలోనే 488శాతం వర్షపాతం నమోదైందన్నారు. ఈ నెల 2వ తేదీన రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు భద్రాద్రి స్టేడియంలో ఏర్పాట్లు చేస్తున్నట్లు, ఏరియాలోని సింగరేణీయులు, వారి కుటుంబాల సభ్యులతో పాటు పరిసరగ్రామాల ప్రజలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఏరియాలోని కాలనీల్లో 48సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు, ఈ కెమెరాల మానిటరింగ్‌ను మణుగూరు పోలీస్‌శాఖవారు పర్యవేక్షిస్తున్నారన్నారు. దొంగతనాలను అరికట్టేందుకు పోలీస్‌సిబ్బందితో సింగరేణి సెక్యూరిటీ సిబ్బంది కలిసి గస్తీ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ప్రత్యేకంగా మైన్స్‌లో కూడా 118కెమెరాలు ఏర్పాటుచేసినట్లు ఆయన తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో మణుగూరు ఓసీ పీవో శ్రీనివాసచారి, ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్, ఏజీఎం(ఐఈడీ) వెంకట్రావు, ఏరియా ఎస్టేట్ ఆఫీసర్ బాబుల్‌రాజ్, ఏరియా ఆస్పత్రి సూరింటెండెంట్ డాక్టర్ శేషగిరిరావు, సీనియర్ పీవో సింగు శ్రీనివాసరావు, సెక్యూరిటీ ఆఫీసర్ కె.శ్రీనివాస్, పర్యావరణ అధికారి శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

# సింగరేణి బ్లాస్టింగ్‌లతో ఇండ్లు దెబ్బతింటున్నాయి

**- మా గ్రామాల్లో ప్రజలు దుమ్మూధూళితో అనారోగ్యం పాలవుతున్నారు**

**- డిప్యూటీసీఎంను కలిసిన రాజుపేట, విఠల్‌రావునగర్ గ్రామాల ప్రజలు**



**మణుగూరు, ప్రభాతవార్త, మే31 ః**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఎంఎన్‌జీ ఓసీలో జరిగే బ్లాస్టింగ్‌ల వలన తమ గ్రామాల్లో ఇండ్లు పూర్తిగా దెబ్బ తింటున్నాయని, ఇప్పటికే బ్లాస్టింగ్ వలన వచ్చే దుమ్ముధూళితో అనేక మంది అనారోగ్యం పాలవుతున్నారని, మంచినీరు కూడా కాలుష్యమవుతుందని, ప్రతిరోజు ఏదోఒక సమస్యతో ప్రజలు ఆస్పత్రి పాలవుతున్నారని, తమ సమస్యలు పరిష్కరించి న్యాయం చేయాలని కోరుతూ మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని రాజుపేట, పీకే-1ఇంక్లైన్ ఏరియా, విఠల్‌రావునగర్ గ్రామాల ప్రజలు సీపీఐ రాష్ట్రకార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యాచారి ఆధ్వర్యంలో శనివారం కొత్తగూడెంలో రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్కను కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రతిరోజు సింగరేణి బ్లాస్టింగ్‌ల వలన అనేక సమస్యలు ఎదుర్కొంటున్నామని, మణుగూరుఓసీ విస్తరణ కోసం భూములు ఇచ్చే రైతుల ఇండ్లు కూడా ఉన్నాయని, తమ గ్రామాలకు దగ్గరగా బ్లాస్టింగ్ జరుగుతుందని, సింగరేణి ఎఫెక్ట్ వలన ఎంతో ఇబ్బంది పడుతున్నామని, తమ గ్రామాలను పరిశీలించి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని, అన్నిరకాలుగా ఆదుకోవాలని వారు డిప్యూటీ సీఎంను కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలను గాలికి వదిలేసిన యాజమాన్యం


**మణుగూరు, ప్రభాతవార్త, మే31 ః**



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా వీకేఓసీ - 2 లో కార్మికుల సమస్యలను యాజమాన్యం గాలికి వదిలేసిందని ఏరియా ఏఐటీయూసీ బ్రాంచి సెక్రెటరీ వై.రాంగోపాల్ మండిపడ్డారు. ఆయన శనివారం పీకేఓసీ-2 డంప్‌యార్డు వద్ద కార్మికులతో మాట్లాడారు. వర్షంవలన యార్డు మొత్తం బురదమయంగా మారినప్పటికీ యాజమాన్యం పట్టించుకోవడం లేదన్నారు. అనేకమంది కార్మికులు బురదలో జారి పడుతుండడంతో దెబ్బలు తగిలాయన్నారు. బేస్‌వర్క్‌షాప్‌లో కూడా ఇదే పరిస్థితి ఉందన్నారు. యాజమాన్యం వద్దకు పీకేఓసీ-2 కొత్త సైట్ ఆఫీస్ వద్దగల సమస్యలను తీసుకెళ్లినప్పటికీ స్పందించడంలేదని, అధికారులు నిమ్మకునీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారన్నారు. కార్మికుల సంక్షేమమే సంస్థ ధ్యేయమంటూ పేరుకు ప్రకటనలు చేస్తున్నారు తప్ప పరిష్కరించడంలో చిత్తశుద్ధి లేదన్నారు. ఈ ప్రమాదాలకు బాధ్యతవహించాల్సింది యాజమాన్యమేనన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పదవీవిరమణ సన్మానోత్సవం

**మణుగూరు, ప్రభాతవార్త, మే31 ః**



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఆస్పత్రి డీవైసీఎంవో డాక్టర్ సీహెచ్.మేరీకుమారి పదవీవిరమణ పొందుతున్న సందర్భంగా ఏరియా అధికారులు, ఆస్పత్రి సిబ్బంది ఆధ్వర్యంలో పదవీవిరమణ సన్మానోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ చేతులమీదుగా డీవైసీఎంవో డాక్టర్ సీహెచ్.మేరీకుమారిని ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పదవీవిరమణ పొందిన డాక్టర్ మేరీ కుమారి శేషజీవితం సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏరియా సేవాఅధ్యక్షురాలు దుర్గం సుమతి, ఏరియా ఇంజనీరు ఆర్.శ్రీనివాస్, ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్, సెక్యూరిటీ అధికారి కె.శ్రీనివాస్, డీవైసీఎంవో ఎం.జ్యోతీర్మయి, డాక్టర్ శేషగిరిరావు, డాక్టర్ సురేష్, డాక్టర్ రవికుమార్, డాక్టర్ వెంకటరమణయ్య, డాక్టర్ సులోచనారాణి, డాక్టర్ మణి, డాక్టర్ బీఎస్‌కే.సులోచనాబెనర్జీ, డాక్టర్ ఇన్నయ్య, సీఎంవోఏఐ జనరల్ సెక్రెటరీ మదన్‌నాయక్, ఏఐటీయూసీ బ్రాంచి సెక్రెటరీ వై.రాంగోపాల్, ఐఎన్‌టీయూసీ బ్రాంచి వైస్‌ప్రెసిడెంట్ తదితరులు పాల్గొన్నారు.




## పద్మశాలీ ప్రముఖులకు ఘనసన్మానం



**మణుగూరు, ప్రభాతవార్త, మే31 ః**

మణుగూరు మండల కేంద్రంలోని పద్మశాలీభవన్‌లో అహల్యాబాయ్ హోల్కర్ 300వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ పినపాక నియోజకవర్గ ఉత్సవకమిటీ కన్వీనర్ బోగే చందర్‌రావు ఆధ్వర్యంలో పద్మశాలీ ప్రముఖులను ఘనంగా సన్మానించినట్లు శనివారం తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంపన సీతారామరాజు, మండల అధ్యక్షులు పట్టా భిక్షపతి, పట్టణ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, మీసాల దుర్గారావు, కుంజా రామకృష్ణ, ఎంఎం.రాజు, వై.రాంచంద్రయ్య, పద్మశాలీసంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ సమ్మయ్య, కోటా శ్రీనివాస్, మహేశ్వరం రమేష్, కుర్రి నర్సింహారావు, మేరుగు రవీందర్, అనిల్‌కుమార్, సిరిపురం కోటేశ్వరరావు, వెంకన్న, కొర్వి బసవయ్య, బొమ్మ రామకోటయ్య, శంకరయ్య, కోటా రాంబాబు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పొగాకు వాడకాన్ని నిషేదిద్దాం

**- మణుగూరు కోర్టు మెజిస్ట్రేట్ కె.సూరిరెడ్డి**



**మణుగూరు, ప్రభాతవార్త, మే31 ః**

పతిఒక్కరం పొగాకు వాడకాన్ని నిషేదిద్ధామని మణుగూరు ప్రథమశ్రేణి జ్యూడీషియల్ కోర్టు మెజిస్ట్రేట్ కె.సూరిరెడ్డి అన్నారు. ఆయన శనివారం మణుగూరు పట్టణంలోని డీవీఫంక్షన్‌హాలు నందు న్యాయసేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన వరల్డ్ నో టొబాకో దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పొగాకు వాడకాన్ని వదిలేస్తే ప్రాణాలు కాపాడుకోవచ్చునన్నారు. సిగరెట్టు, బీడీ, చుట్ట, కైనీ అనేక విధాలుగా పలురూపాల్లో పొగాను వినియోగిస్తూ ఎందరో మృత్యువాత పడుతున్నారన్నారు. ముఖ్యంగా క్యాన్సర్ భారినపడి అనేకమంది మృతిచెందారన్నారు. యువత గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు బానిసలవుతున్నారని, వీటిని గమనిస్తే వెంటనే 100కు ఫోన్‌చేసి సమాచారం అందించాలన్నారు. అనంతరం పొగాకు వినియోగాన్ని నిషేదిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు బద్దం శ్రీనివాసరెడ్డి, కౌన్సిల్ అంకం సర్వేశ్వరరావు, న్యాయవాదులు కె.విజయారావు, పోశం భాస్కర్‌రావు, ప్రభు, కోర్టుకానిస్టేబుల్ బుచ్చిబాబు, శ్రీను, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా సహకార అధికారికి ఉద్యోగ విరమణ శుభాకాంక్షలతో...

**కొత్తగూడెం, మే 31 - ప్రభాతవార్త:**



జిల్లా సహకార అధికారిగా విధులు నిర్వహిస్తున్న సయ్యద్ ఖుర్షీద్ సేవలను కొనియడుతూ పలువురు అధికారులు ఘనంగా సన్మానించారు. ఖుర్షీద్ దంపతులకు శాలువ కప్పి సత్కరించారు. సహకార శాఖలో (స). సహకారంతో (హ) అహింసమార్గంలో (కా) కార్యాలయమును (ర) రాజమార్గంలో నడిపించిన వ్యక్తి సయ్యద్ ఖుర్షీద్ అంటూ పలువురు వ్యాఖ్యానించారు. మొదటి పోస్టింగ్ ఈఎస్ఆర్‌గా ఆదిలాబాద్ జిల్లా సహకార శాఖలో అడుగు పెట్టడం జరిగినది. అక్కడి నుండి వరంగల్, ఖమ్మం, కరీంనగర్ మరియు సిరిసిల్ల వెళ్ళడం జరిగినది. తమ సర్వీసులో గుర్తుండిపోయే అంశము సిరిసిల్లలో సీఈఎస్ఎస్‌లో 400 మంది ఉద్యోగస్తులకు ఎండీగా విధి నిర్వహణ సమయంలో అక్కడ 1980 నుండి పదోన్నతులు లేనందున వారి పిరియడ్ లోనే బ్రాంచ్ ఆఫీస్ లు ప్రారంభించి వారి చేతుల మీదుగా పదోన్నతులు ఇవ్వడం అనేది గర్వకారణం అలాగే 5 సంవత్సరాలకు పైగా వారి సర్వీసును అందించడం ప్రశంసానీయం అన్నారు.

# బ్రిడ్జి వస్తుంది అంటే ప్రాణాలు అరిచేతిలో పెట్టుకోవాల్సిందే...!

- జాతీయ రహదారి పెద్దది, బ్రిడ్జి చిన్నది..ప్రమాదాలకి కారణం ఇదేనా...!
- ఎన్నో ప్రమాదాలు, ఎన్నో ప్రాణాలను మింగేసిన రాక్షస బ్రిడ్జి...!
- మరో బ్రిడ్జి ఏర్పాటు చేయండి మహాప్రభు...!



**వైరా,మే31,ప్రభాతవార్త:**

వైరా మండల పరిధిలోని ప్రధాన రహదారిపై పినపాక బ్రిడ్జి ప్రమాదకర పరిస్థితుల్లో ఉంది. ఎక్కువగా ప్రమాదాలు ఆ బ్రిడ్జి వద్ద జరుగుతున్నాయి. ప్రాణాలు కోల్పోతున్నారు. పలు సందర్భాల్లో డ్రైవర్లు ప్రమాదాల నుంచి తృటితో తప్పించుకొని ప్రాణాలతో బయటపడుతున్నారు. అందుకు కారణం ఇరుకు వంతనలే అని విమర్శలు వస్తున్నాయి. రహదరాఇ విస్తరణకు అనుగుణంగా కల్వర్టులు వంతెనలు పట్టించుకోకపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. వీటి అభివృద్ధికి అధికారులు చర్యలు తీసుకోకపోవడం ఎన్నో ప్రమాదాలు ఎందరో ప్రాణాలు కోల్పోతున్నారు. నిత్యం వందలాది వాహనాలు బ్రిడ్జిపై నుంచి రాకపోకలు జరుగుతున్నాయి. జాతీయ రహదారి పెద్దగా ఉండి బ్రిడ్జి వదనదకు రాగానే బ్రిడ్జి చిన్నగా ఉండడంతో ప్రమాదాలు తరచుగా జరుగుతున్నాయి. రోడ్లు భవనాలశాఖ అధికారులకు తెలిసినా పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. ఈ బ్రిడ్జి నిర్మించి 31 సంవత్సరాలు అయితుంది.



1993-94 ప్రాంతంలో దీని నిర్మాణం చేపట్టారు. అప్పట్లో వాహనాల రాకపోకల సంఖ్య చాలా తక్కువగా ఉండేది. ఇప్పుడు రాకపోకలు అధికంగా పెరిగాయి. సరైన సూచిక బోర్డులు, రైలింగ్ లేకపోవడంతో ఏ క్షణం ఏ ప్రమాదం ముంచుకొస్తుందో తెలియక వాహనదారులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వాహనాలు నడుపుతున్నామని చెబుతున్నారు. ఇటీవల జరిగిన భారీ ప్రమాదం నుంచి ఒక కుటుంబం ప్రాణాలతో బయటపడింది.



గత ఆరు నెలల క్రితం అదే బ్రిడ్జి పైన రెండు కార్లు ఢీకొని ప్రాణాలతో బయటపడ్డారు. గత సంవత్సరం క్రితం రెండు నెలల్లో బ్రిడ్జి పైన వరుస ప్రమాదాలు జరగడంతో ఎందరో ప్రాణాలు కోల్పోయారు. బ్రిడ్జికి రెండు ప్రక్కల ఉన్న రెయిలింగ్స్ పాడపోయాయి. ఎవరైనా నాయకులు, పై స్థాయి అధికారులు అటుగా వెళుతున్నారు అంటే రంగులు వేసి ముస్తాబు చేస్తున్నారు. జాతీయ రహదారి కన్నా బ్రిడ్జి చిన్నగా ఉండటంతో ప్రాణాలు అరచేతిలో ప్రాణాలు గాలిలో కలవడం ఖాయమని స్థానికులు, వాహనదారులు వాపోతున్నారు. అధికారులు తక్షణమే జాతీయ రహదారికి సమానంగా మరొక బ్రిడ్జిని ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులని వాహనదారులు కోరుతున్నారు.

## ఉత్తమ ఎంపీడీఓ పదవీ విరమణ

**అశ్వాపురం, ప్రభాతవార్త, మే 30:**



ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రజా సంక్షేమ పథకాలు క్షేత్ర స్థాయిలో ప్రజలకు అందించడం లో ఎప్పుడు ముందుండే వ్యక్తి ఎంపీడీఓ వరప్రసాద్ అని భద్రాద్రి జిల్లా డిప్యూటీ సిఇఓ చంద్రశేఖర్ అన్నారు. శనివారం అశ్వాపురం ఎంపీడీఓ కార్యాలయం లో ఏర్పాటు చేసిన ఎంపీడీఓ వరప్రసాద్ పదవీ విరమణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథి గా వచ్చి మాట్లాడారు. అనంతరం అతిదులు గా వచ్చిన అధికారులు, రాజకీయ పక్షాలు, సిబ్బంది మాట్లాడుతూ ఎంపీడీఓ తో తమకు ఉన్న అనుబందాన్ని గుర్తు చేసుకున్నారు. కార్యలయ సిబ్బంది జ్ఞాపికను బహుకరించారు. పదవివిరమణ గ్రహీత వర ప్రసాద్ మాట్లాడుతూ విధి నిర్వహణ లో ఎన్నో, అటూ పొట్లను ఎదుర్కొన్నానని, ఏనాడూ పేద వారిని ఇబ్బంది పెట్టలేదన్నారు.ఈ అశ్వాపురం మండలం లో అధికారులు, సిబ్బంది,రాజకీయ పక్షాలు, మీడియా అందరు సంపూర్ణ సహకారం అందించారాని అందరికి పేరు పేరున ధన్యవాదములు తెలుపుతున్నానన్నారు. అశ్వాపురం మండలం లో ఉద్యోగ విరమణ పొందడం తనకెంతో ఆనందాన్ని ఇచ్చిందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమం లో అశ్వాపురం తహశీల్దార్ రాజరావు, జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఎంపీడీఓ లు, సూపరండెంట్ ఈశ్వరయ్య,ఎంపీవో ముత్యాల రావు,యూడిసి పద్మావతి,ఏపివో సీతారామయ్య, పంచాయతీ కార్యదర్శులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పొగాకు రహిత ప్రపంచమే లక్ష్యం

- ప్రభుత్వ వైద్యులు దుర్గాభవాని, మధు

**పినపాక ప్రభాతవార్త మే 31:**



పొగాకు వాడకంతో కలిగే దుష్ప్రభావాల గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తూ, ప్రతి యేట మే 31న ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని జరుపుకుంటామని మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు దుర్గాభవాని,మధు తెలిపారు.ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం కార్యక్రమంలో భాగంగా దుర్గాభవాని మాట్లాడుతూ భవిష్యత్తు తరాలను పొగాకు నుంచి రక్షించడానికి ఏమి చేయాలో అవగాహన పెంచడమే ఈ దినోత్సవ లక్ష్యమని అన్నారు.1987 నుంచి ప్రపంచ ఆరోగ్య సంస్థ పొగాకు రహిత ప్రపంచం కోసం ప్రజల్లో అవగాహన పెంచేందుకు కృషి ఎంతో చేస్తోందని అన్నారు.పొగాకు సేవించేవారి వల్ల వారితో కలిసి జీవించే వారి ప్రాణాలూ సైతం ప్రమాదంలో పడతాయన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండలని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఆశాలు పాల్గొన్నారు.

# ఇల్లెందు వార్త

**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

## పదవి విరమణ చేస్తున్న ఉద్యోగికి సన్మానం




**ఇల్లెందు అర్బన్, మే 31, ప్రభాతవార్త:**

జి.యం కార్యాలయం నందు విధులు నిర్వహిస్తూ శనివారం ఉద్యోగ విరమణ పొందుతున్న రావుల రాజమ్మ ను ఏరియా జనరల్ మేనేజర్ వి. కృష్ణయ్య ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ సింగరేణి సంస్థ నందు సంవత్సరాల పాటు అంకితభావంతో, అకుంఠిత దీక్షతో వృత్తినే దైవంగా భావించి, నీతి నిజాయితీలతో, వివిధ మైన్స్, డిపార్ట్మెంట్లో పనిచేసి సహోద్యోగుల, అధికారుల మనల్ని పొంది, ఈరోజు పదవి విరమణ చేస్తున్న సందర్భంగా విరి శేష జీవితం, ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో విరజిల్లాలని ఆకాంక్షిస్తున్నామని తెలిపారు. డిపార్ట్మెంట్ అధికారులకు మరియు ఉద్యోగులకు వారు ప్రత్యేక అభినందనలు తెలుపుతూ ఘనంగా సన్మానించారు . ఈ కార్యక్రమంలో ఎ.జి.యం.గిరిధర్ రావు, ఏరియా ఇంజనీర్ ఆర్.వి నరసింహ రాజు, డి.జి.యం.పర్సనల్ జి.వి.మోహన్ రావు, సర్వేఅధికారి రాంమూర్తి, ఫైనాన్స్ మేనేజర్ మధుబాబు, యూనియన్ ప్రతినిధులు జె.వెంకటేశ్వర్లు, లచ్చిరం ఇతర అధికారులుమ పాల్గొన్నారు.

## వ్యసనాల వల్ల యువత జీవితం అందకారం

**ఇల్లందు టౌన్, మే 31, ప్రభాతవార్త:**




చెడు వ్యసనాలకు అలవాటు పడితే యువత జీవితం అంధకారం అవుతుందని ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి అన్నారు. శనివారం పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇల్లందు కోర్టులో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పొగాకు వల్ల యువత, ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని తెలిపారు. పొగాకుకు ప్రతి ఒక్కరూ దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కె. ఉమామహేశ్వరరావు, న్యాయవాదులు కె. నారాయణ, పీవి. నరసయ్య, మూడు వినోద్, బి. రవి కుమార్ నాయక్, ఎస్. సత్యనారాయణ, కక్షిదారులు, పోలీస్, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## దిగుమతి సుంకం తగ్గింపుతో పామాయిల్ రైతులు ఆందోళన

**దమ్మపేట రూరల్, మే 31 ప్రభాతవార్త :**

క్రూడ్ పామ్ ఆయిల్ దిగుమతులపై సుంకాన్ని తగ్గించాలని కేంద్ర ప్రభుత్వ నిర్ణయం పామ్ ఆయిల్ రైతులను ఆందోళనకు గురి చేస్తుందని పామాయిల్ రైతు సంఘ అధ్యక్షుడు ఆలపాటి రామచంద్ర ప్రసాద్ అన్నారు. ఈ నిర్ణయం వలన ఆయిల్ పాము రైతులకు గేలలు ధర తగ్గడంతో పాటు దీర్ఘకాలికంగా ఆయిల్ ఫామ్ సాగును తీవ్రంగా ప్రభావితం చేస్తుందన్నారు. ప్రస్తుతం సాగు సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు తగిన ప్రోత్సాహం కల్పిస్తూ పంట సాగు పెంపు పై దృష్టి సారిస్తున్న దరుణంలో కేంద్ర నిర్ణయం రైతు నమ్మకాన్ని దెబ్బతీసే విధంగా ఉందని దిగుమతి సుంకం తగ్గింపు వలన కొత్త ఆయిల్ ఫామ్ ప్రారంభించాలనుకునే రైతులు వెనక్కి తగ్గే అవకాశం ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ ఫామ్ సాగును ప్రోత్సహించేందుకు పలు ప్రోత్సాహ కార్యక్రమాలతో పాటు మౌలిక సదుపాయాలు కల్పిస్తూ రైతులుకు అవగాహన కార్యక్రమం చేపడుతుందని కేంద్ర ప్రభుత్వ నిర్ణయం వల్ల పామాయిల్ సాగుకు రైతులు ముందుకు రాకపోవచ్చు అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పామ్ ఆయిల్ రైతుల ఆందోళన దృష్టిలో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని పునః సమీక్షించేలాగా చర్యలు చేపట్టాలని కోరారు.

## కల్తీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు..

**- విత్తన వ్యాపారులతో సమావేశంలో ఎస్సై నాగరాజు**

**కూసుమంచి, మే31 (ప్రభాతవార్త) :**



నిషేధిత కంపెనీల విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని కూసుమంచి ఎస్సై నాగరాజు అన్నారు. శనివారం కూసుమంచి రైతువేదికలో ఏవో రామడుగు వాణి అధ్యక్షతన విత్తన వ్యాపారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎస్సై హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాపారులు విత్తన చట్టానికి లోబడి వ్యాపారం చేయాలని, నిషేధిత విత్తనాలు, విక్రయిస్తే ఎంతటి వారైనా కఠిన చర్యలు తప్పవని అన్నారు. బిల్లులపై తప్పకుండా రైతు సంతకం తీసుకోవాలన్నారు. రైతులు కొనుగోలు చేసిన విత్తనాలకు సంబంధించి బిల్లులు, విత్తనాల కాళీ ప్యాకెట్లు పంట కాలం పూర్తయ్యే వరకు భద్రపరచుకోవాలన్నారు. గ్రామాలలో ఎక్కడైనా బీటీ 3, హెచ్ టీ పత్తి విత్తనాలు సరఫరా చేస్తున్నట్లుగాని, విక్రయిస్తున్నట్లుగానీ సమాచారం అందితే వెంటనే వ్యవసాయశాఖ, పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని సూచించారు. అనంతరం ఏవో వాణి మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు సరఫరా చేసి అధికారులకు వ్యాపారులు సహకరించాలని కోరారు.

## జీళ్ళచెరువు ఆలయానికి పోటెత్తిన భక్తులు

**కూసుమంచి, మే31 (ప్రభాతవార్త) :**

తెలంగాణ రాష్ట్రంలోనే చిన్న తిరుపతిగా పేరుగాంచిన ఖమ్మం జిల్లా, కూసుమంచి మండలం జీళ్ళచెరువులోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి శనివారం భక్తులు పోటెత్తారు. పాఠశాలలకు సెలవు ఉండటంతో పాటు వ్యవసాయ పనులు పూర్తిగా అయిపోయిన నేపథ్యంలో మూడు జిల్లాల నుంచి వేలాది మంది భక్తులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో దేవాలయంకు వచ్చారు. శ్రీ వెంకటేశ్వర స్వామివారిని దర్శనం చేసుకున్నారు. తమ మొక్కులు తీర్చుకున్నారు. భారీ సంఖ్యలో భక్తులు తరలిరావడంతో పాటు సుదూర ప్రాంతాల నుంచి భక్తులు ఆలయానికి రావడంతో దేవాలయం ప్రాంగణం మొత్తం భక్తజనంతో నిండిపోయింది. ఆలయ ఆవరణం కిటకిటలాడింది. ఎండాకాలం కావడంతో దేవదాయ శాఖ, పాలక మండలి ఆధ్వర్యంలో భక్తులకు సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేశారు. తాగునీటి సౌకర్యంతో పాటు ప్రసారాలను ఏర్పాటు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.



## తుమ్మలను కలిసిన వేంసూరు మండల నాయకులు

**దమ్మపేట, మే 31 ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును వేంసూరు మండల కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. శనివారం మండల పరిధిలోని గండుగులపల్లి మంత్రి నివాసంలో తుమ్మలను కలుసుకున్న వారు పలు అంశాలపై మాట్లాడారు. తుమ్మలను కలిసిన వారిలో వెల్ది జగన్మోహన్‌రావు, మామిళ్ళపల్లి వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ పంప్‌హౌస్‌ను తనిఖీ చేసిన ఎడిఇ

**దమ్మపేట, మే 31 ప్రభాతవార్త:**



అశ్వారావుపేట ఎలక్ట్రిసిటీ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ బి వెంకటరత్నం మండల పరిధిలోని గండుగులపల్లి లోని మిషన్ భగీరథ పంప్ హౌస్ ను శనివారం తనిఖీ చేసారు. అశ్వారావుపే ట దమ్మపేట మండలాల పరిధిలో గల ప్రజలకు అత్యవసర సర్వీసులు అయినటువంటి ఏరియా హాస్పిటల్ అశ్వారావుపేట, గండుగులపల్లి లో ఉన్న మిషన్ భగీరద పంప్ హౌస్, రెండు మండలాలలో ఉన్నటువంటి ఎనిమిది బూస్టర్ పంపహౌజ్ లను అశ్వారావుపేట ఎలక్ట్రిసిటీ సబ్ డివిజన్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ తనిఖీ చేసి పరిశీలించారు. అత్యవసర సర్వీసులకు, విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ ను నిరంతరాయంగా ఇస్తున్నట్లు ఆయన తెలిపారు.

## అశాస్త్రీయ సర్దుబాటు ఉత్తర్వులను సవరించాలి

**- టీఎస్ యుటిఎఫ్**

దమ్మపేట రూరల్, మే 31 ప్రభాతవార్త :ఉపాధ్యాయులను సర్దుబాటు చేయుటకు ప్రభుత్వం విడుదల చేసిన ఉత్తర్వులు అశాస్త్రయంగా ఉన్నాయని, వీటిని ఉపసంహరించి సవరణ ఉత్తర్వులు జారీ చేసి సర్దుబాటు ప్రక్రియ చేపట్టాలని టీఎస్ యుటిఎఫ్ దమ్మపేట అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రావెల్లి రమేష్ కుమార్, రాసప్రోలు ప్రసాద్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2025 26 విద్యాసంవత్సరానికి ఒకవైపు విద్యార్థుల సంఖ్య పెంచాలంటూ మరోవైపు ఉపాధ్యాయుల సర్దుబాటు కొరకు ఉత్తర్వులు ఇవ్వడం సమంజసం కాదన్నారు.ఈ విధానాన్ని టీఎస్ యుటిఎఫ్ ఖండిస్తుందన్నారు. టీచర్లు లేక పిల్లల్లో విద్యా ప్రమాణాలు పడిపోతాయని తెలిపారు.11 మంది విద్యార్థులకు ఇద్దరి టీచర్లు, 60 మందికి కూడా ఇద్దరు టీచర్లతోనే బోధన ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. వర్క్ బుక్స్ ఉన్న నేపథ్యంలో 15 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడు తప్పనిసరిగా ఉండాలని తెలియజేశారు. రేషనలైజేషన్ నిబంధనల జీవో 25ను సవరించాలని కోరారు. నమోదు ప్రక్రియను పెంచి విద్యా ప్రమాణాలు పెంచాలని ఒకవైపు శిక్షణను ఇస్తున్న ప్రభుత్వం ఇలాంటి అశాస్త్రీయ సర్దుబాటు ఉత్తర్వులు ఇచ్చి విద్య రంగాన్ని ఏం చేయదల్చు కున్నదన్నారు. సంఘాలతో చర్చించి ఆమోదయోగ్యమైన సర్దుబాటు ఉత్తర్వులు వెల్లడించాలని కోరారు. ఉపాధ్యాయ, విద్యార్థి నిష్పత్తిని గౌరవించాలని 50 మంది విద్యార్థులు ఉన్నచోట తరగతికి ఒక ఉపాధ్యాయుని కేటాయించాలని నర్సరీ , కేజీ తరగతులు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు.పాఠశాలల్లో విద్యార్థులకు ఎన్రోల్మెంట్ ప్రక్రియను గ్రామపంచాయతీలకు అప్పగించినట్లయితే విద్యార్థుల సంఖ్య పెరగడానికి అవకాశం ఉందని అలాగే ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించే విద్యార్థులకు బోనస్ గా మార్కులు జతచేయడం లేదా ప్రభుత్వం ఇచ్చే ఉచిత పథకాలను విద్యార్థుల కుటుంబాలకు అన్వాయించడం వలన ఎన్రోల్మెంట్ పెరిగేందుకు దోహదపడుతుందని సూచించారు.




## మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన తహశీల్దార్

**దమ్మపేట, మే 31 ప్రభాతవార్త:**



దమ్మపేట నూతన తహశీల్దార్ భగవాన్ రెడ్డి శనివారం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. మండల పరిధిలోని గండుగులపల్లి మంత్రి నివాసంలో తుమ్మలను కలుసుకున్న తహశీల్దార్ మొక్కను అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్సీ తాతా మధు జన్మదిన వేడుకలు

**దమ్మపేట, మే 31 ప్రభాతవార్త:**



మండల కేంద్రం అశ్వారావుపేటలో మాజీ ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి, ఎమ్మెల్సీ తాతా మధు జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరామమూర్తి కేక్ కట్ చేసి పలువురికి అందజేసి తాతా మధుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు సత్యవరపు సంపూర్ణ, తాళం సూరి సోమిని రమేష్, బుజ్జిబాబు, బాలి, కిరణ్, ప్రసాద్, కటి తదితరులు పాల్గొన్నారు.

## 33 కెవి నూతన విద్యుత్ లైన్‌ను ప్రారంభించిన

**- జిల్లా సూపరింట్‌డెంట్ ఇంజనీర్ మహేందర్**

**దమ్మపేట, మే 31 ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సూపరింట్ండెంట్ ఇంజనీర్ మహేందర్ శనివారం గంగారం 132 కేవీ సబ్ స్టేషన్ నుండి నాచారం 33 కేవీ సబ్ స్టేషన్ వరకు 33 కేవీ నూతన లైన్ ను ప్రారంభించారు. ఇప్పటి వరకు నాచారం 33కేవీ లైన్ పై నాచారం, నాగుపల్లి, గండుగులపల్లి సబ్ స్టేషన్‌లు ఉండేవి. ఈ నూతన లైన్ అందుబాటులోకి రావడం వలన నాచారం 33కేవీ లైన్ పై నాచారం సబ్ స్టేషన్, నూతన నాగుపల్లి 33కేవీ లైన్ పై నాగుపల్లి, గండుగులపల్లి సబ్ స్టేషన్ లు ఉంటాయని, అలాగే ఈ సబ్ స్టేషన్ లకు ప్రత్యామ్నాయ పవర్ సప్లై అందుబాటులో ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమం లో కన్స్ట్రక్షన్, ఆపరేషన్ డివిజనల్ ఇంజనీర్ నందయ్య, ఏడిఈ వెంకట రత్నం, కన్స్ట్రక్షన్ ఏడిఈ యాసిన్, కన్స్ట్రక్షన్ ఏఈ రాజేష్, ఏఈ రమేష్ బాబు విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్యకు చిరునామా ఓం అదిత్య గాయత్రి

**- మాజీ ఎంపీపీ మాలోత్ శకుంతల**

**- చీమలపాడులో ఆత్మీయ సమ్మేళనం**



**కారేపల్లి మే 31 ప్రభాతవార్త:**

నాణ్యమైన విద్యకు ఓం అదిత్య గాయత్రి స్కూల్ చిరునామాగా నిలుస్తుందని సింగరేణి తాజా మాజీ ఎంపీపీ మాలోత్ శకుంతల కిషోర్ అన్నారు. తిమ్మారావుపేట ఓం అదిత్య గాయత్రి స్కూల్ దశాబ్ధ ఉత్సవాల సందర్భంగా శనివారం చీమలపాడులో అత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గన్న మాజీ ఎంపీపీ మాట్లాడుతూ ఓంఆదిత్య గాయత్రిలో శిక్షణ పొందిన ఎందరో విద్యార్థులు నవోదయ, సైనిక్, ఏకలవ్య మోడల్ స్కూల్, వివిధ గురుకులాలలో సీట్లు సాధించారన్నారు. పదేండ్ల కాలంలో క్రమశిక్షణతో కూడిన ఉత్తమ విద్యను అందించిన స్కూల్ ప్రిన్సిపాల్ దాసరి రమేష్, ఉపాధ్యాయులను అభినందించారు. ఈసందర్బంగా ఓ అదిత్య గాయత్రి స్కూల్లో శిక్షణ పొంది ప్రతిష్టాత్మక విద్యా సంస్థలలో సీట్లు సాధించిన 30 మంది విద్యార్థులకు ప్రోత్సహక బహమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ దాసరి రమేష్, చీమలపాడు సర్పంచ్ మాలోత్ కిషోర్, ఉపాధ్యాయులు ప్రసాద్, హుస్సైన్‌బీ తదితరులు పాల్గొన్నారు.

# జల్లి నికితను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ

**కామేపల్లి, మే 31 ప్రభాతవార్త:**

కామేపల్లి లో జల్లి రాములు జ్యోతి దంపతుల కు మార్తె నికిత ను ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ శనివారం ఆశీర్వదిం చారు. నిఖిత నిశ్చితార్థ కార్యక్రమంలో పా ల్గొని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్య క్షులు అంతోటి అచ్చయ్య, మండల ప్రధాన కార్యదర్శి కాట్రాల రాంబాబు, మండల ఉపాధ్యక్షులు మల్లెంపాటి శ్రీనివాస్ రా వు, మండల పార్టీ ఉపాధ్యక్షులు సామ మోహన్ రెడ్డి, మూడ్ కృష్ణ ప్రసాద్ నాయక్, వడియాల కృష్ణారెడ్డి, అజ్మీరా రాజు నాయక్, రాయల వెంకన్న, చిపల్లపల్లి శ్రీని వాస్ రావు, కన్నమాల రాంబాబు, మంచా ల వెంకన్న, గండమాల రమేష్, ఆదూరి ప్రసాద్, దుద్దుకూరి రాంబాబు, పాలె మ ధు, దేవండ్ల కృష్ణయ్య తదితరులు పాల్గొ న్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన మేకల మల్లిబాబు యాదవ్ దంపతులు

**కామేపల్లి, మే 31 ప్రభాతవార్త:**



కామేపల్లి మండలం పండితా పురం గ్రామానికి చెందిన గొడు గు రమేష్ చంద్రకళ ల కుమా రుడు సాయికుమార్, సుచిత ల వివాహం స్థానిక కళ్యాణ మండపంలో వైభవంగా జరిగిం ది. ఈ సందర్భంగా మాజీ జెడ్పి టిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ అన్నపూ ర్ణ దంపతులు వివాహ కార్యక్ర మంలో పాల్గొని నూతన వధూ వరులను అక్షింతలు వేసి నిం డు నూరేళ్లు చల్లగా సుఖమ య దాంపత్యంతో కలిసిమెలిసి ఉండాలని మనస్ఫూర్తిగా ఆశీ ర్వదించారు. వివాహ కార్యక్ర మంలో కొంతమంది కాంగ్రెస్ పార్టీ అభిమానులు రాజీవ్ యువ వికాసం పథకం గురించి మాట్లాడగా దేశంలో ఎక్కడా లేనివిధంగా నిరుద్యోగులకు రాజీవ్ యువ వికాస పథకం ను కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకువచ్చి ఉపాధి కల్పించడం చాలా గొప్ప చారిత్రాత్మక నిర్ణయమని మల్లి బాబు యాదవ్ హర్షం ప్రకటించారు. మొదటి విడత లో 50 వేల రూపాయలు లక్ష రూపాయలు లోపు వరకు అవుతాయని, అంతకుమించి దరఖాస్తు చేసిన వారికి విడత ల వారీగా మంజూరు చేయ డం జరుగుతుందని, ఈ పథకం కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో లేన ప్పటికీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తుందని మల్లిబాబు యాదవ్ తెలిపారు. ఈ కార్యక్ర మంలో బానోత్ నరసింహ నా యక్, మేకల మల్లికార్జునరావు, శీలం పుల్లయ్య, పాటిబండ్ల ప్రసాద్, రాయల నాగ శంకర్, పందుల రామ్మూర్తి, గంట శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఈ వరద - నీటికి దారేది?

**- అస్తవ్యస్తంగా డ్రైనేజీల నిర్మాణం!**

**- వర్షాలు వస్తే ఇదే సమస్య**

**- శాశ్వత పరిష్కారం లేదా?**

**కారేపల్లి మే 31 ప్రభాతవార్త :**



ఇలా ఉన్నాయి సింగరేణి మండలం మాదారం గ్రామంలో ప్రధాన రహదారి మార్గము నందు రైస్ మిల్లు సమీపంలో భారీ వరద నీరు నిండుకోవడంతో రహదారిపైనే మూడు అడుగులకు పైగా వరద నీరు చేరుకుంది దీని ప్రభావంతో సమీపంలోని రెండు ఇళ్లలో వరద నీరు ప్రవేశించింది.





ఇది చెరువు కాదు మాదారం ప్రధాన రహదారి మార్గంలో భారీ వర్షానికి రహదారిపై నుంచి పోయిన వరద నీరు.

రహదారుల నిర్మాణం చేసినప్పుడు అస్తవ్యస్తంగా డ్రైనేజీలో నిర్మాణం చేపట్టడంతో స్వల్ప వర్షం వచ్చిన వరద నీటితో రహదారులు చెరువులను తలపిస్తున్నాయి. కొన్ని సంవత్సరాలుగా ఈ రహదారి మార్గంలో ఇదే పరిస్థితి నెలకొన్న గ్రామపంచాయతీ పట్టించుకోకపోవడం విస్మయం కలిగిస్తుంది. సింగరేణి మండలం మాదారం గ్రామంలో శుక్రవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి మాదారం గ్రామంలో ప్రధాన రహదారి ప్రక్కనే రెండు ఇళ్లలో భారీగా వరద నీరు ప్రవేశించింది. ఈ వరద నీరు ఎటు వెళ్లే మార్గం లేక రహదారిపైనే మూడు అడుగుల లోతు నీళ్లు నిలిచాయి. దీనికి సంబంధించిన వివరాలు సమాచారం తెలుసుకున్న పంచాయతీ సిబ్బంది తాత్కాలికంగా విద్యుత్ మోటార్ తో వరద నీరు తొలగించే ప్రక్రియ చేపట్టారు. అయితే గత కొన్ని సంవత్సరాలుగా ఈ మార్గంలో స్వల్ప వర్షం కురిసిన రహదారిపైనే నీరు ఉంటుంది. అయితే గతంలో రహదారి నిర్మాణం చేపట్టినప్పుడు డ్రైనేజీ ఏర్పాటు లోపభూయిష్టంగా ఉండటంతో మురికి నీరు సైతం దిగువ ప్రాంతాల్లో నిలవ ఉంటుంది. ఇదే రహదారి మార్గంలో రెండు ప్రాంతాల్లో వరద నీరు రహదారిపై ఉండటంతో స్థానిక ప్రజలు వర్షం వస్తే నానా ఇబ్బందులు పడటం పరిపాటయింది. గ్రామ పంచాయతీ తాత్కాలిక పనులు చేపట్టకుండా శాశ్వతంగా వరద నీరు దిగువ ప్రాంతానికి వెళ్లేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ విషయమై ఎంపీ ఓ రవీంద్ర ప్రసాద్ ను వివరణ అడగ్గా గ్రామపంచాయతీకి నిధులు మంజూరైన తర్వాత ఆ ప్రాంతంలో వరద నీరు చేరకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**- కొత్త లింగాల ఏఈ ఎన్.శ్రీనివాసులు**

**కామేపల్లి, మే 31 ప్రభాతవార్త:**



కామేపల్లి మండలం పొన్నెకల్లు టౌన్ ఫీడ ర్ లో విద్యుత్ లైన్ కు తగిలే చెట్ల కొమ్మలు తొలగించడం, ట్రాన్స్ ఫార్మర్ల మరమ్మ తు పనులు ఆదివారం నిర్వహిస్తున్నట్లు కొత్తలింగాల ఏఈ ఎన్.శ్రీనివాసులు శని వారం తెలిపారు. అట్టి పనుల వలన పొ న్నేకల్, బర్లగూడెం గ్రామాలలోని ఏరియా లలో ఉదయం 8 గంటల నుంచి 10 గం టల వరకు విద్యుత్ సరఫరాను నిలిపి వేస్తున్నట్లు తెలిపారు. ఈ విషయాన్ని వి ద్యుత్ వినియోగదారులు గమనించి విద్యుత్ శాఖకు సహకరించాలని ఆయన కోరారు.

# మర్రిగూడెంలో వైభవంగా ప్రతిష్ట వేడుకలు


**- సాంప్రదాయబద్ధంగా పూజలు**

**- మహా అన్నదానం**

**కామేపల్లి, మే 31 ప్రభాతవార్త:**



కామేపల్లి మండలం మర్రిగూడెం గ్రామంలో అభయ ఆంజనేయస్వామి, ముత్యాలమ్మ, నాభిశిల, విగ్రహాల ప్రతిష్ట వేడుకలు శనివారం వైభవంగా నిర్వహించారు. గ్రామంలోని మహిళలు, ఆడబిడ్డలు బంధువులతో వేడుకలు ఘనం గా జరిగాయి. భక్తులు అధిక సంఖ్యలో హా జరై వేడుకలను తిలకించారు. వేద పండి తుల మంత్రోచ్ఛారణ నడుమ ప్రతిష్ట వే డుకలు వైభవంగా నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అభయ ఆంజనేయస్వామి దేవాలయం నిర్మాణ దాతలను గ్రామస్తులు అభినందించారు. వేడుకలలో ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోతు హరిప్రియ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, దాతలు తదితరులు పాల్గొన్నారు.





# కొమ్మేపల్లి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కాలనీలో అన్ని సమస్యలే...

## - అస్తవ్యస్తంగా ఉన్న వీధుల్లో డ్రయిన్స్

## - ఎమ్మెల్యే దంపతులకు వివరించిన కాలనీవాసులు



**సత్తుపల్లి మే 31 ప్రభాతవార్త :**

సత్తుపల్లి జలగం వెంగళరావు ఓపెన్ కాస్ట్ గనికి కావలసిన భూములతో పాటు ఊరు వాడ ఇల్లను సైతం ఇచ్చి సర్వస్వం కోల్పోయిన కొమ్మ పెల్లి గ్రామ వాసులకు సింగరేణి ఆర్ అండ్ ప్యాకేజీ కింద సత్తుపల్లి మున్సిపాలిటీ లోని తామరచెరువు సమీపంలో ఇల్లు నిర్మించారు. పూర్వం నుండి కొమ్మేపల్లి గ్రామంలో ఏవైతే అనుభవిస్తూ జీవిస్తూ ఉన్నారో అలాగే పునరావాసం కేంద్రంలో కూడా అన్ని సమకూర్చాలని సింగరేణిలో ఉంది. ఆ విధంగానే సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో గత నాలుగు ఏళ్ల క్రితం గృహాలు నిర్మించడంతోపాటు వారికి అన్ని వీధులలో సిమెంట్ రహదారులు తోపాటు డ్రైన్స్ కూడా నిర్మించడం నిర్మించడం జరిగింది.వీటికి తోడు వీధిలో వేసిన రోడ్డుకి ఇరువైపులా వేసిన డ్రైన్సు శుభ్రం చేయక వాడుకున్న నీలు వర్షపునీలు సైతం నిలువ ఉండి దుర్వాసనతో వ్యద జల్లుతున్నాయని శుక్రవారం కొమ్మేపల్లి గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ లకు కాలనీవాసులు షేక్ షఫీ షేక్ సుభాని షేక్ యాసిన్ షేక్ ఇస్మాయిల్ షేక్ బాజీ తదితరులు వివరించడం జరిగింది. అలాగే కాలనీలో మూడు కులాలు ముస్లిం హిందువులు క్రిస్టియన్లకు గుడులు కట్టటానికి, కమ్యూనిటీ హాల్ లో నిర్మించడానికి స్థలాలు కేటాయించామని, అదేవిధంగా హిందువులకు ముస్లింలకు స్మశాన వాటికలో లేక ఇబ్బంది పడుతున్నామని తదితర సమస్యలను ఎమ్మెల్యే దంపతులకు కాలనీవాసులు వివరించడం జరిగింది. సత్తుపల్లి మున్సిపాలిటీలో సింగరేణి నిర్మించిన ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కాలనీలో దాదాపు 600 కుటుంబాలు లలో 400 ఓటర్స్ కలిగే జీవిస్తున్న వీరందరూ ఇప్పటికే కిష్టారం గ్రామపంచాయతీలోనే జీవిస్తున్నట్టు వారి ఆధార్ కార్డు రేషన్ కార్డులు కూడా ఉండటంతో చాలా ఇబ్బందులు పడుతున్నామని మమ్మల్ని సత్తుపల్లి మున్సిపాలిటీలో కలపాలని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందుకు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ లకు కాలనీవాసులు విన్నవించుకున్నారు. అదేవిధంగా 18 సంవత్సరాల వయసు నిండిన 40 మంది పిల్లలు ఉన్నారని వీరందరికీ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద సింగరేణి యాజమాన్యం సమకూర్చాలని కాలనీవాసులు ఎమ్మెల్యే దంపతులకు వివరించారు. ఎమ్మెల్యే పర్యటనకు వచ్చిన సింగరేణి జీఎం ఎం సాలెం రాజు జె.వి.ఆర్ కిష్టారం ప్రాజెక్టు అధికారులు ఎన్వీఆర్ ప్రహ్లాద్ ఎం వి నరసింహారావు లకు కొమ్మేపల్లి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కాలనీవాసులు సమస్యలను పరిష్కరించాలని వారికి ఎమ్మెల్యే దంపతులు సూచించారు.

# నాడు జలగంపై పోటీ చేసిన యోధుడు మోరంపూడి

## - సీపీఎం ఆధ్వర్యంలో వెంకయ్య 28వ వర్ధంతి



**వేంసూర్, మే 31, ప్రభాతవార్త:**

నాడు జలగం వెంగళరావు పై ఎన్నికలలో పోటీ చేసిన యోధుడు అమరజీవి మోరంపూడి వెంకయ్య అని సీపీఎం జిల్లా కమిటి సభ్యులు మోరంపూడి పాండురంగారావు అన్నారు.శనివారం మండల కేంద్రంలోని వెంకయ్య స్థూపం వద్ద మండల కార్యదర్శి అర్వపల్లి జగన్మోహన్ రావు అధ్యక్షతన జరిగిన వెంకయ్య 28 వ వర్ధంతి సభలో పాల్గొన్న పాండురంగారావు మాట్లాడుతూ నాడు నమ్మిన మార్క్సిస్టు సిద్ధాంతం కోసం ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ చీలిన సమయంలో సీపీఎం బలోపేతం కోసం కృషి చేసిన మహోన్నత వ్యక్తి వెంకయ్య అని,ఆయన మరణించే వరకు ఎర్రజెండా తోనే ఉన్నారని,అట్టి ఆదర్శాన్ని పుణికి పుచ్చుకొని పార్టీ శ్రేణులు పని చేయాలని కోరారు.నేడు దేశంలో పాలిస్తున్న మోడీ సర్కారు దేశాన్ని ముక్కలుగా విభజించి లబ్ధి పొందే కుట్ర చేస్తుందని,ర్నాష్ట్రంలో పాలిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి పనులు మాని ప్రతిపక్ష పార్టీ లను విమర్శిస్తూ కాలం గడుపుతున్నారని,అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయకుండా తమ పార్టీ కార్యకర్తలతో కమిటీలు వేసి అర్హులకు అందకుండా చేస్తున్నారని,ఇలాగే చేస్తే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు.పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలను చైతన్యం చేసి పోరాటాలు చేయాలని అప్పుడే వెంకయ్య కు ఇచ్చే ఘన నివాళి అవుతుందన్నారు.అనంతరం సీనియర్ నేత కొత్తా సత్యనారాయణ మాట్లాడుతూ మండలంలో వెంకయ్య ఎర్రజెండా ను నిలబెట్టి ప్రజలకు మనోధైర్యం కల్పించిన వ్యక్తి అన్నారు.ముందుగా సీనియర్ నేత అర్వపల్లి గోపాలరావు పార్టీ జెండా ఆవిష్కరించారు.అనంతరం మోరంపూడి చిత్రపటానికి పూలమాల,పుష్పాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో: సీపీఎం మండల కమిటి సభ్యులు మల్లూరు చంద్రశేఖర్,మోరంపూడి వెంకటేశ్వరరావు,డంకర శ్రీను,అర్వపల్లి వెంకటేశ్వరరావు,గడిపర్తి మోహన్ రావు,కావూరి సుదర్శన్,సీనియర్ నేత ఎండీమండల వెంకటేశ్వరరావు,కావూరి భగత్ సింగ్,బూరుగు శ్రీదేవి,వెంకయ్య కుమార్తె రాణీ రుద్రమ్మదేవి,పాస్టర్ సంధోలు రవి,చావా రమేష్,రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ,ఎస్టీ,బీసీ సంక్షేమ సంఘాలతో సీఎండీ సమీక్ష

**రుద్రంపూర్, మే 31 - ప్రభాతవార్త:**

ఎస్సీ,ఎస్టీ, బీసీ సంక్షేమ సంఘలతో సింగరేణి సీఎండీ బలరాం నాయక్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఇంట్రాక్టివ్ మీటింగ్‌ను నిర్వహించారు. ఏరియా బీసీ బ్రాంచ్ కమిటీ నాయకులు, లైసనింగ్ ఆఫీసర్ పాల్గొన్నారు. ఈ యెక్క ఇంటరాక్టివ్ వీడియో కాన్ఫరెన్స్ లో సంస్థ సి అండ్ ఎండీ మాట్లాడుతూ.... సింగరేణి మనుగడ కోసం మరియు స్థితి గతుల ల కోసం మాట్లాడారు. అలాగే సింగరేణి లో కార్మికులు అందరూ ఐక్యతతో పనిచేసి సింగరేణి నీ కాపాడుకోవాలి అని అన్నారుజ నాణ్యతమైన బొగ్గు ఉత్పత్తి తియ్యాలి అని అన్నారు. ఈ ఇంటరాక్టివ్ వీడియో కాన్ఫరెన్స్‌లో కొత్తగూడెం బీసీ, ఓబీసీ లైసనింగ్ ఆఫీసర్ శ్రీధర్ మాట్లాడుతూ... కొత్తగూడెం ఏరియా స్థిగతులు , ఏరియా యెక్క అవూర్యశకత ను వివరిస్తూ ఉద్యోగులు అందరూ ఎలా కష్టపడి మంచి క్వాలిటీ బొగ్గు ఉత్పత్తి కి తోడ్పడాలి అని వివరించారు. అలాగే లూబ్రికెంట్స్ డీజిల్ కన్సంప్షన్



తగ్గించి సంస్థ ఈవీ వైపు మొగ్గుచూపుతే కాస్ట్ కన్సంప్షన్ తగ్గించి సంస్థ యెక్క లాభానికి పాల్పడొచ్చా అని వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో బ్రాంచ్ కార్యదర్శి సకినాల సమ్మయ్య,సందబోయిన శ్రీనివాస్,కమల్, మెంగని అశోక్,సింగిరాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అశ్వాపురం ఎంపీడీఓగా ముత్యాలరావు

**అశ్వాపురం, ప్రభాతవార్త, మే 30:**

అశ్వాపురం మండల నూతన ఎంపీడీఓ గా ముత్యాలరావు శనివారం సాయంత్రం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎంపీడీఓ గా ఉన్న వరప్రసాద్ పదవి విరమణ పొందడం తో ఇంచార్జ్ ఎంపీడీఓ గా ముత్యాలరావు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ముత్యాలరావు



మాట్లాడుతూ ప్రజా పరిషత్ పాలన స జా వ్ర గా నడవడానికి అందరు న వా క రిం చా ల ని ఆయన కోరారు.




# ముగిసిన కరాటే ఉచిత శిక్షణ

## - శిక్షకులను అభినందించిన సిఐ కిరణ్



**సత్తుపల్లి మే 31 ప్రభాతవార్త :**

కరాటే నేషనల్ రేపరీ పిచ్చయ్య ఆధ్వర్యంలో గత 20 సంవత్సరాలుగా కరాటే లో ఉచితంగా వేసవి శిక్షణ శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని సత్తుపల్లి సర్కిల్ పోలీస్ ఇన్స్పెక్టర్ కిరణ్ అన్నారు. గత నెల రోజులుగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ఉచిత వేసవి కరాటే శిక్షణ జరిగింది. శనివారం శిక్షణ ముగింపు సందర్భంగా పోటీలు నిర్వహించి విజేతలకు కరాటే బెల్టులు, ప్రశంసా పత్రాలు, సీఐ కిరణ్ చేతుల మీదగా బహుమతులు అందజేశారు. సీఐ కిరణ్ మాట్లాడుతూ అనేక రంగాలు వ్యాపారాత్మకంగా మారిన నేపథ్యంలో కరాటే నేషనల్ రిఫరీ పిచ్చయ్య వేసవిలో ఉచిత శిక్షణ ఇవ్వడంతో పాటు ప్రోత్సాహక బహుమతులు అందజేయడం ప్రశంసనీయమని పేర్కొన్నారు. విద్యార్థులు సెల్ఫోన్ కు బానిస కాకుండా ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని అన్నారు. విశ్వశాంతి విద్యాలయం ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు మాట్లాడుతూ సమయపాలన, క్రమశిక్షణ, అంకితభావం గల పిచ్చయ్య ఈ ప్రాంతంలో వందల మందికి కరాటే లో శిక్షణ ఇవ్వడం అభినందనీయమన్నారు. ఇక్కడ శిక్షణ పొందిన విద్యార్థులు దేశ విదేశాలలో ప్రతిభ కనబరిచి సత్తుపల్లి కీర్తి ప్రతిష్టలు పెంచారని పేర్కొన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, పట్టణ ప్రముఖులు పిచ్చియను ఘనంగా సత్కరించారు.

# సింగరేణికి సేవలందించిన ప్రకాశం..

## - పదవి విరమణ సభలో పిఓ నరసింహారావు




**సత్తుపల్లి మే 31 ప్రభాతవార్త :**

సతుపల్లి మండలం కిష్టారంఓసి లో పిట్టర్ గా పనిచేస్తున్న బూరుగు ప్రకాశం శనివారం పదవి విరమణ చేశారు.పదవీ విరమణ అవుతున్న ఉద్యోగి బూరుగు ప్రకాశం కు ఓసి లో శనివారం ప్రాజెక్ట్ అధికారి ఎంఏ నరసింహారావు ఆధ్వర్యంలో సన్మాన సభ జరిగింది. పి.ఓ మాట్లాడుతూ 29 సం. 6 నెలల కంపెనీ ఉత్పత్తి , ఉత్పదకతలకు కృషి చేస్తూ ,ప్రమాద రహిత సేవలందించిన బూరుగు ప్రకాశంకి అబినందనలు అని రిటైర్డ్ అయిన తర్వాత ఆయన ఆయురారోగ్యాలతో జీవించాలని భగవంతుని మనస్ఫూర్తిగా కోరుతున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో పి. ఈ రమణ రావు , మేనేజర్ బుడగం రామకృష్ణ , రక్షణ అధికారిగోపి కిశోర్ , ఏఐటియుసి నాయకులు కిషోర్ , ఐ ఎన్ టి యు సి నాయకులు ఆఫరోజ్ ,సన్మాన గ్రహీత బూరుగు ప్రకాశం ,వెల్ఫేర్ ఆఫీసర్లువిజయ్ సందీప్, శ్రీనివాస్ ఇతర ఉద్యోగులు పాల్గొనారు.

## ఒక సాధారణమైన కుటుంబంలో జన్మించి గొప్ప నాయకుడిగా ఎదిగిన వ్యక్తి తాత మధు.!!

**- మండల అధ్యక్షుడు భాషా బోయిన వీరన్న**

**- మండల కేంద్రంలో తాత మధు జన్మదిన వేడుకలు**

**తిరుమలాయపాలెం, మే 31(ప్రభాతవార్త):**

ఒక సాధారణమైన కుటుంబంలో జన్మించి ఉన్నత స్థాయి చదువులు చదివి, ఒక గొప్ప నాయకుడిగా ఎదిగిన వ్యక్తి తాత మధు అని మండల అధ్యక్షుడు భాషా బోయిన వీరన్న అన్నారు. తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని మండల పార్టీ అధ్యక్షుడు వీరన్న ఆయన జన్మదిన వేడుకలను పార్టీ నాయకులు, కార్యకర్తల నడుమ ఘనంగా నిర్వహించారు. పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం వీరన్న మాట్లాడుతూ... ఒక సాధారణమైన కుటుంబంలో జన్మించి, ఉన్నత విద్యను అభ్యసించి, ఉన్నత స్థానానికి ఎదిగి, ఎంతోమంది నిరుపేద విద్యార్థులకు చేయూతనిస్తూ... అనతి కాలంలోనే ఎమ్మెల్సీగా, జిల్లా పార్టీ అధ్యక్షుడిగా, ప్రజలకు ఆత్మీయుడిగా చేరువయ్యారని తెలిపారు. రానున్న



సార్వత్రిక ఎన్నికల్లో తాతా మధుసూదన్ ఆధ్వర్యంలో జిల్లాలోని ఐదు నియోజకవర్గాలు ఘనవిజయం సాధించే విధంగా వారికి భగవంతుడు శక్తి ప్రసాదించాలని ప్రార్థించినట్లు వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ శాఖ అధ్యక్షుడి తో పాటు ఇతర గ్రామాల అధ్యక్షులు, మాజీ ఎంపీటీసీలు, జడ్పిటిసిలు, సర్పంచులు, పార్టీ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటిని నిర్మించే స్థలాన్ని చదును చేసి సిద్ధంగా ఉంచాలి.!

**- ఎం.పీ.ఓ, పి.సూర్యనారాయణ**

**తిరుమలాయపాలెం, మే 31(ప్రభాతవార్త) :**

ఇంటిని నిర్మించే స్థలాన్ని ముందుగా చదును చేసి సిద్ధంగా ఉంచాలని మండల ఎం.పి.ఓ సూర్యనారాయణ తెలిపారు. తిరుమలాయపాలెం మండలంలోని మండల ఎం.పీ.డీ.వో, ఎస్.కె సిలాల్ సాహెబ్ తో కలిసి వారు కాకరవాయి, రాజారం, హస్నాబాద్ గ్రామపంచాయతీలలోని ఉన్న రైతు వేదికలలో చుట్టుపక్కల గ్రామాల్లో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో శనివారం ఆయన సమావేశం అయ్యారు. లబ్ధిదారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీఓ సూర్యనారాయణ మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద మంజూరైన వారు వీలైనంత ఇంటిని నిర్మించే స్థలాన్ని ముందు చదును చేసి సిద్ధంగా ఉంచాలని, త్వరగా ఇంటి నిర్మాణం పనులు మొదలుపెట్టాలని సూచించారు. నిర్దేశిత కొలతల



ప్రకారం ఇంటి నిర్మాణం చేయాలని.. ఏమైనా సందేహాలు ఉంటే హౌసింగ్ ఏఈని సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ ఇంజనీర్ మిథున్, ఏ.పి.ఎం కే.వెంకటేశ్వర్లు సంబంధిత గ్రామపంచాయతీల పంచాయతీ కార్యదర్శులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న సహకార సంఘం కార్యదర్శి మందపాటి శ్రీనివాస్ రెడ్డి.!

**- నూతన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన ఏలూరి ఆనందరావు**

**తిరుమలాయపాలెం,మే 31(ప్రభాతవార్త):**

తిరుమలాయపాలెం సహకార సంఘం కార్యదర్శి మందపాటి శ్రీనివాస్ రెడ్డి బదిలీపై వెళ్లగా, నూతన కార్యదర్శిగా ఏలూరి ఆనందరావుకు బాధ్యతలు అప్పగించారు. శ్రీనివాస్ రెడ్డి బదిలీపై వెళ్తున్న సందర్భంగా, శనివారం సొసైటీ చైర్మన్ చావా వేణుగోపాలకృష్ణ తో కలిసి పలువురు ఆయనను ఘనంగా శాలువాతో సత్కరించారు. సొసైటీ కార్యదర్శిగా సుమారు ఐదు సంవత్సరాలపాటు మందపాటి శ్రీనివాస్ రెడ్డి పనిచేసి, కష్టాల్లో ఉన్న సహకార సంఘం సొసైటీని అభివృద్ధి పథంలో నడిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..నా పదవి బాధ్యతలు చేపట్టేటప్పటికీ కేవలం 45 లక్షల నికర లాభంతో ఉన్న సహకార సంఘాన్ని సుమారు కోటి యాభై ఆరు లక్షల నికర లాభం చూపించానని ఆయన తెలిపారు. ఖమ్మం జిల్లా వేంసూర్ మండలం మర్లపాడు సహకార సంఘం కార్యదర్శిగా ఆయన



బదిలీ కాగా.. అదే శాఖలో సీనియర్ కార్యదర్శిగా పనిచేస్తున్న ఏలూరి ఆనందరావుకు బాధ్యతలు అప్పగించారు. సత్కరించిన వారిలో మండల వ్యవసాయ శాఖ అధికారి సీతారామ్ రెడ్డి, వైస్ చైర్మన్ చామకూరి రాజు, డైరెక్టర్లు కమ్మ కోమటి నాగేశ్వరావు, ఎడ్లపల్లి నవీన్, డిసిసిబి బ్యాంక్ మేనేజర్ సౌజన్య, సూపర్ వైజర్ భరత్, బీరోలు సొసైటీ కార్యదర్శి సత్యనారాయణ, సీనియర్ కార్యదర్శి వెంకటేశ్వర్లు,సిబ్బంది దాసయ్య, బి.రమేష్, ఈ. సైదులు, ఆర్.బేబీ, జె.సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## నేర్చిన ప్రతి అంశాన్ని ఆచరణలో పెట్టాలి..

**- ముగిసిన మూడురోజుల శిక్షణ**

**- సద్వినియోగం చేసుకోవాలన్న ప్రొఫెసర్లు**

**కూసుమంచి, మే 31 (ప్రభాతవార్త) :**



మత్స్య పరిశోధన స్థానం, పాలేరు, పీవీ నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయము హైదరాబాదు వారి ఆధ్వర్యంలో, మత్స్య శాఖ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాదు వారి ఆర్థిక సహకారంతో తెలంగాణ మత్స్య కార మహిళలకు జరుగుతున్న "విలువ ఆధారిత మత్స్య ఉత్పత్తులు, చేప, రొయ్యల పచ్చడి తయారీ విధానము అను అంశంపై 3 రోజుల నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమం శనివారం 3వ రోజు విజయవంతంగా ముగిసింది. ఈరోజు కార్యక్రమంలో ఖమ్మం, నిజామాబాద్, జగిత్యాల, సూర్యాపేట, హైదరాబాద్, వికారాబాద్, ఖమ్మం జిల్లాల (6 జిల్లాలు) నుంచి 30 మంది మత్స్య కార మహిళలు హాజరైనారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రొఫెసర్ టి. నీరజ మాట్లాడుతూ..ఈ చేపల విలువ ఆధారిత ఉత్పత్తులకు ఆంధ్రప్రదేశ్ కంటే తెలంగాణ రాష్ట్రంలో ఎక్కువగా డిమాండ్ ఉందని కావున మన తెలంగాణ మత్స్యకార మహిళలందరూ ఇక్కడ నేర్చుకున్న ప్రతి ఒక్క అంశాన్ని ఆచరణలో పెట్టి ఈ రంగంలో వ్యాపార మహిళలుగా ముందుకు సాగాలని కోరారు. ఆదేవిధంగా చేపలు, రొయ్యల పచ్చళ్ళ తయారీలో ఉపయోగించే వివిధ రకాల ముడి పదార్థాలను గురించి వివరిస్తూ క్షేత్రస్థాయిలో మత్స్యకార మహిళల చేత నెల్లూరు చేపల పులుసు, చేపల ఫ్రై మొదలగు విలువ ఆధారిత ఉత్పత్తులను వారి స్వహస్తాలతో తయారు చేయించి చూపారు. డాక్టర్ ఎం. శ్యాంప్రసాద్, సీనియర్ సైంటిస్ట్ మాట్లాడుతూ..ఈ బ్యాచ్ తో కలిపి దాదాపుగా 4000 మంది మత్స్యకారులు, మత్స్యకార మహిళలకు మా మత్స్య పరిశోధన స్థానంలో వివిధ అంశాలపై నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఇక్కడ నేర్చుకున్న ప్రతి అంశాన్ని మీతో పాటు మీ బంధువులకు, మీ శ్రేయోభిలాషులకు, మీ చుట్టుపక్కల వారికి ఉత్పత్తుల గురించి తెలియపరచి వాళ్లను కూడా ఇలాంటి రంగంలో ముందుకు వచ్చేలా సహాయపడాలని కోరారు. శస్త్రవేత్త బీ. రవీందర్, మాట్లాడుతూ చేపల విత్తన ఉత్పత్తి కేంద్రం, సమీకృత కోళ్ళ చేపల పెంపకం, బయోఫ్లాక్ టెక్నాలజీ, వరి, చేపల పెంపకం, ఆక్వా ఫోనిక్స్, రంగు చేపల ఉత్పత్తి గురించి తెలంగాణ మత్స్యకార మహిళలకు క్షేత్రస్థాయిలో క్లుప్తంగా వివరించారు. చివరిగా ప్రశంస పత్రాలను తెలంగాణ మత్స్యకార మహిళలకు అందజేశారు. కార్యక్రమంలో సిగ నాగరాజు, టీ భార్గవి, కే. అరుణ్ (యంగ్ ప్రొఫెషనల్స్ ) మొదలగువారు పాల్గొన్నారు.




## ఇందిరమ్మ ఇళ్ళను వేగవంతంగా పూర్తి చేసుకోండి

**-ఏఎంసి చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడి**

**నేలకొండపల్లి, మే 31 ప్రభాతవార్త:**



ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలను లబ్దిదారులు వేగవంతంగా పూర్తి చేసుకోవాలని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడించారు. అర్హులైన పేదలు అందరికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ళను మంజూర్ చేసిందని ఆయన చెప్పారు. శనివారం కొత్తకొత్తూరు గ్రామం నందు ఇందిరమ్మ ఇళ్ళ లబ్దిదారులు ఏర్పాటు చేసుకున్న ఇళ్ళ నిర్మాణ పనులకు ఆయన శంఖుస్థాపన చేసారు. ఈ సందర్బంగా వెన్నపూసల సీతారాములు మాట్లాడుతూ దీర్ఘకాలంగా పేద ప్రజలు ఎదురుచూస్తున్న సొంత ఇంటి కల ఇందిరమ్మ ప్రభుత్వంలో నెరవేరిందని ఆయన చెప్పారు. వీలైనంత తొందరగా లబ్దిదారులు ఇందిరమ్మ ఇళ్ళను నిర్మించుకోవాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమ౦లో నేలకొండపల్లి ఏఎంసి మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, జిల్లా, మండల కాంగ్రేస్ నాయకులు కొడాలి గోవిందరావు, వల్లాల రాధాకృష్ణ, గ్రామ పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి సీనియర్ నేత జాలయ్య అనారోగ్యంతో మృతి

**నేలకొండపల్లి, మే 31 ప్రభాతవార్త:**



నేలకొండపల్లి గ్రామంకు చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ఈగ జాలయ్య (67) శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ మృతి సమాచారం తెల్సిన వెంటనే నేలకొండపల్లి మండల టిడిపి నాయకులు సూరపనేని రామకృష్ణ, నూక హనుమంతరావు, గోగినేని వెంకట సీతారామారావు, టి.వెంకటేశ్వరరావు, గుండు శ్రీనివాసరావులు మృతుడు ఈగ జాలయ్య భౌతికకాయంను సందర్శించి టిడిపి జండాను కప్పి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ఆర్యవైశ్య సంఘం ప్రముఖులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు.



# గిరిజన అభివృద్ధి సంక్షేమానికి పెద్దపీట






**పాల్వంచలో తెలంగాణ ఆదివాసి కాంగ్రెస్ కార్యకర్తల సమ్మేళనం**

**పాల్గొన్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి**

**పాల్వంచ టౌన్, మే 31 – ప్రభాతవార్త:**

గిరిజన అభివృద్ధి సంక్షేమానికి పెద్దపీట వేస్తామని రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు అన్నారు. శనివారం కిన్నెరసానిలోని ఎస్టీ గురుకులంలో నిర్వహించిన తెలంగాణ ఆదివాసీ కాంగ్రెస్ బునియాది కార్యకర్త సమ్మేళనంలో వారు పాల్గొని ప్రసంగించారు. పదేళ్లలో టిఆర్ఎస్ ప్రభుత్వం సబ్ ప్లాన్ నిధులు ఖర్చు చేయలేదని,ప్రజా ప్రభుత్వంలో సబ్ ప్లాన్ నిధులు తూచా తప్పకుండా ఖర్చు చేస్తున్నాం . సబ్ ప్లాన్ కింద గిరిజనులకు 17,169 కోట్లు కేటాయించాం, గతంలో ఖర్చు చేయని 1,296 కోట్ల నిధులు క్యారీ ఫార్వర్డ్ చేశాంఆత్మగౌరవం, సమ సమాజం కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలోనే సాధ్యం.. అందుకు అనుగుణంగా పథకాలు ప్రవేశపెట్టాం. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందిస్తున్నాం. ఏ ఇంటికి ఏ పథకాలు అందుతున్నాయి, ప్రభుత్వం ఎంత ఖర్చు చేస్తుందో పూర్తి వివరాలను త్వరలో ఇంటింటికి పంపిణీ చేస్తాం నాయకులుగా సంక్షేమ పథకాల పై ప్రచారం చేయండి, అర్హులతో దరఖాస్తులు చేయించండిగిరిజనుల అవసరాలు ఏంటో తెలుసుకొని ఆ వర్గాల నాయకులను ఒకచోట చేర్చి ఏఐసిసి ద్వారా అమలు చేసేందుకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసుకున్నాం ధరణి పేరుతో అసైన్డ్ భూములను హస్త గతం చేసుకుంటుంటే ఆందోళనలు చేశాం ధరణిని బంగాళాఖాతంలో వేస్తాం అని చెప్పి అధికారంలోకి వచ్చాం భూభారతి చట్టాన్ని తెచ్చాం రాజీవ్ యువ వికాసం స్వయం ఉపాధి పథకంలో గిరిజనుల కోసం ప్రత్యేకంగా వెయ్యి కోట్ల నిధులు. దేశ చరిత్రలోనే ఇది ఓ రికార్డు అడవి బిడ్డలు ఆత్మగౌరవంతో బతికేందుకు ఇందిరా సౌర గిరిజన వికాసం తీసుకువచ్చాం. 6.70 లక్షల ఎకరాలను 12,500 కోట్లు ఖర్చు చేసి సాగులోకి తీసుకువస్తాం.గిరిజనుల హక్కులు ఆత్మగౌరవం కాపాడేందుకే నల్లమల్ల డిక్లరేషన్ తీసుకువచ్చామన్నారు. ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ ఈ ప్రాంగణంలో మొక్క నాటారు. అనంతరం మంత్రి పొంగులేటి మాట్లాడుతూ... దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్‌గాంధీ, సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ ఆదేశాల మేరకు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదంతో ముందుకెళ్తున్నామని అన్నారు. ప్రజలు చైతన్యవంతులని, ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు చేస్తుందని అన్నారు. మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రాంచందర్‌నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## సమర్థవంతంగా చేసిన సేవకు గుర్తింపుగా నెహ్రూ అవార్డు

**ఇన్చార్జి డిజిఎం బి విఎన్ రాజు**

**కారేపల్లి మే 31 ప్రభాతవార్త**

గత 25 సంవత్సరాలుగా గుర్రం హనుమంతరావు మాదారం డోలమైట్ మైన్ నందు ఎలక్ట్రిషన్ ఫోర్ మెన్ గా సమర్థవంతంగా విధులు నిర్వహించి పదవి విరమణ పొందుతున్న అతను ఆయురారోగ్యాలతో ఉండాలని డోలమైట్ మైన్ ఇన్చార్జి డీజీఎం బివిఎన్ రాజు అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ అనుబంధ సంస్థ డోలమైట్ నందు శనివారం పదవి విరమణ చేస్తున్న గుర్రం హనుమంతరావు కు డోలమైట్ యాజమాన్యం రిటైర్మెంట్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా గుర్రం హనుమంతరావు శోభారాణి దంపతులను యాజమాన్యం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఇన్చార్జి డిజిఎం మాట్లాడుతూ డోలమార్ట్ మైన్ నందు 25 సంవత్సరాలుగా ఎలక్ట్రిషన్ ఫోర్ మెన్ గా విధులు నిర్వహిస్తూ మంచి గుర్తింపు సాధించగలిగారన్నారు.ప్లాంట్ కన్స్ట్రక్షన్ లో కాంట్రాక్టు కార్మికుడు గా చేరి పని లోని మెళుకువలు నేర్చుకున్నారన్నారు. తదుపరి ఎలక్ట్రికల్ సెక్షన్ లో హెల్పర్ గా చేరి విశిష్ట సేవలు అందించి పై అధికారుల తోటి కార్మికుల మన్ననలు కొందరు అన్నారు వీరి పని తనమునకు గుర్తింపు గా ది.ళిళీ లో ఆటో ఎలక్షి ్ర షియన్ గా శాశ్వత వుపాధి పొందినారు. 2017 సంవత్సరములో ఎలక్షి ్రకల్ సెక్షన్ కి తిరిగి వచ్చి ఎన్నో అత్యవసర సేవలు 24/7 సేవలు అందించి, 2020 సంవత్సరంలో అత్యంత ప్రతిష్టాత్మక రమైన జవహర్ లాల్ నెహ్రూ అవార్డు గ్రహీత గా యాజమాన్యం మన్ననలు పొందినట్లు తెలిపారు. విధి నిర్వహణలో సమయ పాలన, క్రమశిక్షణ, కఠినమైన బాధ్యతలు ఇష్ట పూర్తిగా స్వీకరించి పూర్తి చేయుట, అందరికీ అందుబాటులో ఉంటూ, ఒక సోదరుడిలా సత్సంబంధాలు కొనసాగించారన్నారు ఈనాడు ఉద్యోగ విరమణ చేస్తున్న హనుమంత రావు గారి శేష జీవితం సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ చిట్టి రాజు ఉద్యోగులు కుటుంబ సభ్యులు గుర్రం శోభారాణి ఉదయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌జిటి జరిమానాపై సర్కార్ అప్పీల్

**సీతమ్మసాగర్ అక్రమాలపై రూ.53కోట్ల పెనాలిటీ**

**దీన్ని రద్దుచేయించేందుకు న్యాయపోరాటం**

**స్వయంగా ప్రకటించిన ఇరిగేషన్ మంత్రి**

**సుప్రీంకి చేరనున్న పంచాయతీ**

**ఈవెసులుబాటు చట్టంలోనే ఉన్నది**

**మరి పర్యావరణ విధ్వంసం మాటేమిటి**

**దీన్నెవరు బాగు చేయాలి**





**ప్రభాతవార్త–అశ్వారావుపేట**

సీతమ్మసాగర్ బహుళార్థక సాధక ఇరిగేషన్ ప్రాజెక్ట్ విషయంలో నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ విధించిన జరిమానా రద్దు కోరుతూ తెలంగాణా ప్రభుత్వం సుప్రీంకోర్టులో అప్పీల్ చేయనున్నది. ఈ విషయాన్ని స్వయంగా నీటిపారుదల మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డే ఈమధ్య అధికారికంగా వెల్లడించారు. పర్యావరణ అనుమతులేవీ లేకుండానే 30.06.2021–23.03.2023 తేదీల మధ్యన ఏకంగా 632 రోజులపాటు ఆనాటి ప్రభుత్వం అడ్డగోలుగా ఇక్కడ సివిల్ పనులు చేపట్టిందని ఎన్‌జిటి అభిశంశించింది. దరిమిలా మొత్తం ప్రాజెక్ట్ ఎస్టిమేషన్ కాస్ట్ రూ.3487.09కోట్లలో 1.5శాతాన్ని పెనాలిటీగా చెల్లించాలని తెలంగాణా ప్రభుత్వాన్ని గత నెల్లో ఆదేశించింది. ఈలెక్కన చూస్తే మొత్తం రూ.53.41కోట్లు కట్టాలి. ఈ విషయాన్ని ప్రభాతవార్త ఇంతకుముందే వెల్లడించింది కూడా. ఐతే ఈ జరిమానాని ఆమోదించడానికి రేవంత్ ప్రభుత్వ సిద్ధంగా లేదు. సుప్రీంకి అప్పీల్ చేసేందుకు నీటిపారుదల విభాగం న్యాయనిపుణుల సలహాలు తీసుకుంటున్నది.

### అప్పీల్ గడువు 90 రోజులు

జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాలను సుప్రీంలో సవాల్ చేయడానికి లిమిటేషన్ పీరియడ్ ఆర్డర్ కాపీ సంబంధిత పార్టీలకు అధికారికంగా అందిన తేదీనుంచీ 90 రోజులు. ఏదేని ఆలస్యం అయితే అందుకు సహేతుక కారణముంటే గడువు ముగిసినా కోర్టు అప్పీల్‌ని స్వీకరించే అవకాశముంటుంది. సివిల్ కోర్టులిచ్చే ఆర్డర్‌లకు ఏపాటి లీగాలిటీ ఉంటుందో ఎన్‌జిటి ఆర్డర్‌కూడా అంతే. సెక్షన్–100ఆఫ్‌ది సివిల్ ప్రొసీజర్–1908 ద్వారా వ్యక్తులు లేదా ఏదేని వ్యవస్థలకూ ఈ హక్కు లభిస్తుంది. అప్పీల్ ఫైల్‌కి ముందుగా "రూల్–22 ఆఫ్‌ది ఎన్‌జిటి" కింద ఎన్‌జిటి ఆర్డర్‌పై విధిగా "రివ్యు" కోరాల్సి ఉంటుందని చట్టం చెబుతున్నది. చట్టపరిధిలో ఎవరికుండే హక్కుల్ని వారు వాడుకుంటారు. చివరికి ఏం జరుగుతుంది.,పెనాలిటీని అత్యున్నత న్యాయస్థానం రద్దు చేస్తుందా లేదా అనేది కాలం చెబుతుంది.

### పర్యావరణ విధ్వంసం మాటేంటి

కేంద్ర అటవీ పర్యావరణ అనుమతి లేకుండా (ఇసి) సీతమ్మసాగర్ బ్యారేజ్‌లో 632 రోజుల పాటు నిబంధనలను ఉల్లంఘించి, అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం సాగించిన పనుల కారణంగా "ఎకొలాజికల్ డ్యామేజ్" జరిగిందని, అందుకే రూ.53.41 కోట్ల పెనాలిటీ కట్టాలని, ఈ నిధిని పాడైపోయిన పర్యావరణ పరిస్థితులను చక్కదిద్దడానికి ఖర్చు చేయాలని కూడా ఎన్‌జిటి చాలా స్పష్టంగా చెప్పింది. పర్యావరణ మంత్రిత్వ శాఖ నుంచి ఈ జరిమానా అమలుకు ఇద్దరు సభ్యుల కమిటీ నియామకం కూడా జరిగింది. వీళ్ళు ఎన్‌జిటికి ఒక ఆసక్తికర విజ్ఞప్తి చేశారు. అదేమంటే " ఈసి అనుమతులు లేకుండా తెలంగాణా ప్రభుత్వం బ్యారేజ్ పనులు విచ్చలవిడిగా చేపట్టినందున ఈరోజు రూ.53.41 కోట్ల పెనాలిటీ వేశారు. ఒకవేళ దీన్ని చెల్లించేసినంతమాత్రాన ఈసి అనుమతులు లేకుండా ఆగిపోయిన బ్యారేజ్ పనులను పునరుద్ధరించవచ్చనే కోణంలో బహుశా రాష్ట్ర ప్రభుత్వం భావించే అవకాశం ఉన్నదని, అలాంటి అర్థాలు రాకుండా చూడాలని" కోరడం గమనార్హం. అంటే ఈ పెనాలిటీ కేవలం ధ్వంసమైన పర్యావరణ స్థితిగతులను తిరిగి దార్లోకి తెచ్చుకోవడానికి. ఈరోజు దానిపై అప్పీల్‌కి వెళుతున్నారు కదా.,అక్కడ ఈ సర్కార్ ఒకవేళ విజయం సాధించే పరిస్థితే ఉంటే మరి పర్యావరణం మాటేమిటో ? కోర్టులు–చట్టాలు–న్యాయాలు ఏమాత్రం తెలియని ఓ సమాన్యుడి ప్రశ్న ఇది.